# నిజం చెపుతాం


Nijam Cheputham

తెలుగు దినపత్రిక

సూర్యాపేట | మంగళవారం | 19-08-2025 | ఎడిటర్: కామళ్ల కాంతయ్య | సంపుటి: 4 | సంచిక:150 | పేజీలు: 4 | వెల: రూ.1/-


## అతడ్ని తక్కువ అంచనా వేయొద్దు

ఆసియా కప్ 2025 సమీపిస్తున్న తరుణంలో భారత జట్టు కూర్పుపై చర్చలు ఊపందుకున్నాయి. యశస్వి జైస్వాల్, అభిషేక్ శర్మ, సూర్యకుమార్ యాదవ్ వంటి విధ్వంసకర ఆటగాళ్లతో టీ20 జట్టు నిండిపోయిన వేళ, టెస్ట్ కెప్టెన్ శుభ్‌మన్ గిల్ స్థానంపై భిన్నాభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.




## ప్రమాదకర స్థాయి దాటిన
# యమునా నది

### ఢిల్లీకి వరద ముప్పు

- ఎగువన కురుస్తున్న వర్షాలకు భారీగా వచ్చి చేరుతున్న వరద
- 205.33 మీటర్ల వద్ద డేంజర్ మార్క్
- ఆదివారం సాయంత్రానికే 204.5 మీటర్లకు చేరిన వరద



న్యూఢిల్లీ,ఆగస్టు18,(నిజంచెపుతాం) దేశ రాజధాని ఢిల్లీకి వరద ముప్పు పొంచి ఉందని, యమునా నది ప్రవాహం డేంజర్ మార్క్ కు చేరువైందని అధికారులు హెచ్చరికలు జారీ చేశారు. ఓల్డ్ రైల్వే బ్రిడ్జి వద్ద ఆదివారం సాయంత్రం యమునా నది ప్రవాహ స్థాయిలు 204.5 మీటర్లకు చేరాయని తెలిపారు. నదీ ప్రవాహం 205.33 మీటర్లకు చేరుకుంటే ముప్పు పొంచి ఉన్నట్లేనని అధికారులు తెలిపారు. ఎగువన కురుస్తున్న వర్షాలకు తోడు హత్నికుండ్ డ్యామ్ నుంచి భారీగా నీటిని విడుదల చేస్తుండడంతో యమునా నదిలో నీటి ప్రవాహం పెరిగిందన్నారు.ప్రస్తుత పరిస్థితిని బట్టి మంగళవారం తెల్లవారుజామున 2 గంటల ప్రాంతంలో యమునా నది నీటి ప్రవాహం డేంజర్ మార్క్ ను దాటుతుందని అంచనా వేశారు.

## బీసీలకు 42 శాతం
# రిజర్వేషన్లు ఇస్తాం

### పాపన్న గౌడ్ విగ్రహానికి శంకుస్థాపన చేసిన ముఖ్యమంత్రి

- బహుజనుల సామ్రాజ్యాన్ని అందరికీ ఎలా అందించవచ్చో పాపన్నగౌడ్ నిరూపించారన్న సీఎం
- బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇస్తామని రాహుల్ గాంధీ హామీ ఇచ్చారన్న ముఖ్యమంత్రి
- సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ కోటను గత ప్రభుత్వాలు లీజుకు ఇచ్చాయి



హైదరాబాద్,ఆగస్టు18,(నిజం చెపుతాం) గత ప్రభుత్వాలు సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ కోటను మైనింగ్ లీజుకు ఇచ్చాయని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విమర్శించారు. తద్వారా జనగామ జిల్లాలోని ఖిలాషాపూర్ కోటను కాలగర్భంలో కలిపేందుకు ప్రయత్నించారని ఆరోపించారు. ట్యాంక్‌బండ్ వద్ద సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహానికి శంకుస్థాపన చేసిన అనంతరం ఆయన మాట్లాడుతూ, పాపన్న విగ్రహం తెలంగాణ సమాజానికి ఆదర్శంగా నిలవాలని ఆకాంక్షించారు.బహుజనుల సామ్రాజ్యాన్ని అందరికీ ఎలా అందించవచ్చో పాపన్నగౌడ్ నిరూపించారని అన్నారు. చరిత్ర కలిగిన కోటలను చారిత్రక కట్టడాలుగా తీర్చిదిద్దాలని నిర్ణయించామని రేవంత్ రెడ్డి తెలిపారు. గాంధీ కుటుంబం ఈ దేశానికి గొప్ప వరమని, శాంతితో యుద్ధాన్ని గెలవొచ్చని మహాత్మా గాంధీ నిరూపించారని ఆయన అన్నారు.ఇందిరా గాంధీ, రాజీవ్ గాంధీ దేశం కోసం ప్రాణాలు అర్పించారని ఆయన గుర్తు చేశారు. దేశాన్ని అభివృద్ధి పథంలో నడపాలనే ఉద్దేశంతో సోనియా గాంధీ పదవులు త్యాగం చేశారని ప్రశంసించారు. భారతదేశం మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరించేందుకు ఆ కుటుంబం గొప్ప నాయకత్వాన్ని అందించిందని వ్యాఖ్యానించారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇస్తామని గతంలో రాహుల్ గాంధీ హామీ ఇచ్చారని ముఖ్యమంత్రి గుర్తు చేశారు. గాంధీ కుటుంబం మాట ఇస్తే అది శిలాశాసనమేనని అన్నారు. దేశంలో ఏ రాష్ట్రం చేయని విధంగా తెలంగాణలో కులగణన సర్వే చేశామని, అందులో తప్పులుంటే చూపాలని దేశంలోని అన్ని రాజకీయ పార్టీలకు శాసనసభ వేదికగా సవాల్ విసిరామని ఆయన గుర్తు చేశారు. తప్పులు చూపితే క్షమాపణ కూడా చెబుతానని చెప్పానన్నారు.

## ఉపరాష్ట్రపతి అభ్యర్థి సీపీ రాధాకృష్ణన్‌ను కలిసిన
# ప్రధాని మోదీ

- ఎన్డీఏ ఉపరాష్ట్రపతి అభ్యర్థిగా మహారాష్ట్ర గవర్నర్ సీపీ రాధాకృష్ణన్ ఎంపిక
- ఢిల్లీలో ప్రధాని నరేంద్ర మోదీతో సమావేశమైన రాధాకృష్ణన్
- ఎన్డీఏ అభ్యర్థికి సంపూర్ణ మద్దతు ప్రకటించిన బిహార్ సీఎం నితీశ్ కుమార్
- మద్దతు కోరుతూ డీఎంకే అధినేత స్టాలిన్‌తో ఫోన్‌లో మాట్లాడిన రాజ్‌నాథ్ సింగ్
- తమ అభ్యర్థిని సోమవారం ప్రకటిస్తామని తెలిపిన ఇండియా కూటమి



ఉపరాష్ట్రపతి ఎన్నికల నేపథ్యంలో రాజకీయ పరిణామాలు వేగంగా మారుతున్నాయి. ఎన్డీఏ ఉపరాష్ట్రపతి అభ్యర్థిగా ప్రకటించిన మహారాష్ట్ర గవర్నర్ సీపీ రాధాకృష్ణన్, సోమవారం న్యూఢిల్లీలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీతో సమావేశమయ్యారు. ఈ భేటీ తర్వాత, ఎన్డీఏ అభ్యర్థిగా ఎంపికైన రాధాకృష్ణన్‌కు ప్రధాని శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సమావేశంపై ప్రధాని మోదీ 'ఎక్స్' వేదికగా స్పందిస్తూ, "సీపీ రాధాకృష్ణన్ గారిని కలిశాను. ఎన్డీఏ ఉపరాష్ట్రపతి అభ్యర్థిగా ఎంపికైనందుకు శుభాకాంక్షలు తెలిపాను. ప్రజాసేవలో ఆయనకున్న సుదీర్ఘ అనుభవం దేశానికి ఎంతో మేలు చేస్తుంది. ఆయన ఇదే అంకితభావంతో దేశానికి సేవ చేస్తారని ఆశిస్తున్నాను" అని పేర్కొన్నారు. ప్రధాని మోదీని కలవడం గౌరవంగా భావిస్తున్నానని రాధాకృష్ణన్ కూడా తన పోస్టులో తెలిపారు.

## ఓట్ చోరీ ఆరోపణలతో
# ముదిరిన వివాదం

- ఎలక్షన్ కమిషనర్ పై ఇండియా కూటమి కీలక నిర్ణయం
- సీఈసీ జ్ఞానేశ్ కుమార్ ను తొలగించాలంటూ పార్లమెంట్ లో కూటమి తీర్మానం!
- రాహుల్ గాంధీకి వారం రోజుల అల్టిమేటం జారీ చేసిన సీఈసీ




ఎలక్షన్ కమిషన్, ఇండియా కూటమి మధ్య వివాదం ముదురుతోంది. రాహుల్ గాంధీకి వారం రోజులు గడువుతో సీఈసీ జ్ఞానేశ్ కుమార్ అల్టిమేటం జారీ చేయడంపై ఇండియా కూటమి నేతలు భగ్గుమంటున్నారు. ఈ నేపథ్యంలో సీఈసీని తొలగించాలని పార్లమెంట్ లో తీర్మానం ప్రవేశపెట్టేందుకు కూటమి నేతలు సిద్ధమవుతున్నట్లు సమాచారం.

## దేశవ్యాప్తంగా ఎయిర్‌టెల్ సేవలు డౌన్

- దేశవ్యాప్తంగా పలు ప్రాంతాల్లో నిలిచిపోయిన ఎయిర్‌టెల్ సేవలు
- గంటల తరబడి పనిచేయని వాయిస్ కాల్స్, మొబైల్ డేటా, ఎస్ఎంఎస్
- సోషల్ మీడియాలో వెల్లువెత్తిన వినియోగదారుల ఫిర్యాదులు




ప్రముఖ టెలికాం సంస్థ ఎయిర్‌టెల్ వినియోగదారులకు సోమవారం నాడు తీవ్ర అసౌకర్యం కలిగింది. దేశవ్యాప్తంగా పలు ప్రాంతాల్లో నెట్‌వర్క్ సేవలకు తీవ్ర అంతరాయం కలగడంతో కస్టమర్లు గంటల తరబడి తీవ్ర ఇబ్బందులు పడ్డారు.వాయిస్ కాల్స్, మొబైల్ డేటా, ఎస్ఎంఎస్ సేవలు ఒక్కసారిగా నిలిచిపోవడంతో ఏం జరుగుతుందో తెలియక ఆందోళనకు గురయ్యారు.సోమవారం మధ్యాహ్నం నుంచి ఈ సమస్య మొదలైనట్లు తెలుస్తోంది.

## ప్రధాని మోదీతో శుభాంశు శుక్లా భేటీ

- ప్రధాని నరేంద్ర మోదీతో భేటీ అయిన వ్యోమగామి శుభాంశు శుక్లా
- అంతరిక్షంలోకి తీసుకెళ్లిన జాతీయ జెండాను ప్రధానికి బహూకరణ
- వ్యోమగామిని అభినందించిన ప్రధాని మోదీ



అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రం )లో భారత కీర్తి పతాకాన్ని ఎగురవేసిన భారత వ్యోమగామి, వాయుసేన టెస్ట్ పైలట్ గ్రూప్ కెప్టెన్ శుభాంశు శుక్లా సోమవారం ప్రధానమంత్రి నరేంద్ర మోదీతో భేటీ అయ్యారు. దేశ రాజధానిలోని ప్రధాని అధికారిక నివాసంలో జరిగిన ఈ సమావేశంలో, శుక్లా ఒక అపురూపమైన కానుకను మోదీకి అందజేశారు.

## కొత్త ప్రాజెక్టులకు
# మద్దతు ఇవ్వండి

### నిర్మలా సీతారామన్‌కు మంత్రి లోకేశ్ విజ్ఞప్తి

- కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌తో మంత్రి లోకేశ్ భేటీ
- మంత్రికి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన లోకేశ్
- ఏపీకి ఆర్థిక సాయంపై కేంద్రానికి కృతజ్ఞతలు
- రాష్ట్రంలో అభివృద్ధి పనుల పురోగతిపై వివరణ



ఆంధ్రప్రదేశ్ ఐటీ, ఎలక్ట్రానిక్స్, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ తన ఢిల్లీ పర్యటనలో భాగంగా కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్‌తో సోమవారం మర్యాదపూర్వకంగా సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మంత్రికి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం రాష్ట్రానికి సంబంధించిన పలు కీలక అంశాలపై చర్చించారు.రాష్ట్రంలో కొత్తగా ఏర్పడిన కూటమి ప్రభుత్వానికి కేంద్రం అందిస్తున్న ఆర్థిక సహకారానికి లోకేశ్ ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు.

## మధ్యతరగతి, సామాన్యులకు
# ఊరట కల్పించడమే లక్ష్యం


- దీపావళికి 'డబుల్ బొనాంజా' ప్రకటించిన ప్రధాని నరేంద్ర మోదీ
- భారీగా తగ్గనున్న కార్లు, ద్విచక్ర వాహనాల ధరలు
- 28 శాతం జీఎస్టీ శ్లాబును 18 శాతానికి తగ్గించేందుకు కేంద్రం ప్రతిపాదన
- సెప్టెంబర్‌లో భేటీ కానున్న జీఎస్టీ కౌన్సిల్, తుది నిర్ణయానికి అవకాశం



పండగ సీజన్‌కు ముందు సొంత వాహనం కొనాలనుకునే సామాన్యులు, మధ్యతరగతి ప్రజలకు కేంద్ర ప్రభుత్వం భారీ ఊరట కల్పించనుంది. కార్లు, ద్విచక్ర వాహనాలపై ప్రస్తుతం ఉన్న వస్తు, సేవల పన్ను (జీఎస్టీ)ను గణనీయంగా తగ్గించేందుకు రంగం సిద్ధం చేసింది. ఈ దీపావళికి సామాన్యులకు 'డబుల్ బొనాంజా' అందిస్తామని, వస్తువుల ధరలు తగ్గేలా జీఎస్టీలో సంస్కరణలు తీసుకొస్తామని స్వయంగా ప్రధాని నరేంద్ర మోదీ ప్రకటించడంతో ఈ వార్తకు మరింత ప్రాధాన్యత చేకూరింది.ప్రస్తుతం దేశంలో అమలవుతున్న నాలుగు అంచెల జీఎస్టీ విధానాన్ని రెండు శ్లాబులకు పరిమితం చేయాలని కేంద్ర ఆర్థిక మంత్రిత్వ శాఖ ప్రతిపాదించింది.5 శాతం, 18 శాతం శ్లాబులను మాత్రమే కొనసాగించాలని తన ప్రతిపాదనను జీఎస్టీ కౌన్సిల్‌కు పంపింది. రాష్ట్రాల ఆర్థిక మంత్రులతో కూడిన ఈ కౌన్సిల్ సెప్టెంబర్‌లో సమావేశమై ఈ ప్రతిపాదనపై తుది నిర్ణయం తీసుకోనుంది. ఈ మార్పులు అమలైతే ప్రస్తుతం 28 శాతం పన్ను పరిధిలో ఉన్న అనేక వస్తువులు, ముఖ్యంగా కార్లు, బైకులు 18 శాతం శ్లాబులోకి వస్తాయి.

## యుద్ధం
# ముగించాల్సిందే

- అమెరికా చేరుకున్న ఉక్రెయిన్ అధ్యక్షుడు వొలొదిమిర్ జెలెన్‌స్కీ
- అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, యూరప్ అగ్రనేతలతో కీలక సమావేశం
- రష్యాపై ఒత్తిడి పెంచి, శాశ్వత శాంతి సాధించడమే లక్ష్యమని వెల్లడి



ఉక్రెయిన్‌లో యుద్ధాన్ని ముగించే దిశగా జరుగుతున్న దౌత్యపరమైన ప్రయత్నాలు కీలక దశకు చేరుకున్నాయి. రష్యాపై ఉమ్మడిగా ఒత్తిడి పెంచి, శాశ్వత శాంతిని సాధించే లక్ష్యంతో ఉక్రెయిన్ అధ్యక్షుడు వొలొదిమిర్ జెలెన్‌స్కీ సోమవారం వాషింగ్టన్‌లో అడుగుపెట్టారు. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌తో పాటు పలు యూరోపియన్ అగ్రనేతలతో ఆయన జరపనున్న ఉన్నత స్థాయి సమావేశంపై ప్రపంచవ్యాప్తంగా తీవ్ర ఉత్కంఠ నెలకొంది. ఈ పర్యటన గురించి సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ 'ఎక్స్'లో జెలెన్‌స్కీ స్వయంగా వెల్లడించారు.

# బడుగుల ఆత్మగౌరవానికి ప్రతీక సర్వాయి పాపన్న గౌడ్ 375వ జయంతి




మునుగోడు ఆగష్టు 18 (నిజం న్యూస్): తెలంగాణలోని బడుగు, బలహీన వర్గాల ఆత్మగౌరవానికి, ధీరత్వానికి ప్రతీక సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ అని మునుగోడు మాజీ ఎంపీపీ పోలగోనీ సత్యం అన్నారు. సోమవారం మండల కేంద్రంలో మండల గౌడ సంఘం ఆధ్వర్యంలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 375వ జయంతి సందర్భంగా చౌరస్తాలో ఆయన చిత్ర పటానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా సత్యం మాట్లాడుతూ రాజకీయ, సామాజిక సమానత్వం కోసం పాపన్న చేసిన కృషి ఎనలేనిదన్నారు. పేద, బడుగు బలహీనవర్గాలపై జరిగిన అన్యాయాల పైన పోరాటం చేసిన మహనీయుడని కొనియాడారు. ప్రత్యేక సైన్యాన్ని ఏర్పాటు చేసుకొని గోల్కొండ కోటను జయించిన సర్దార్ సర్వాయి పాపన్న నేటి తరానికి ఆదర్శమని అన్నారు. ఆయన ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ జాజుల అంజయ్య గౌడ్, గురుజ నరసింహ గౌడ్, మాదగొని నరేందర్ గౌడ్, మారగోని అంజయ్య గౌడ్, బొడ్డు నాగరాజుగౌడ్, నకరికంటి యాదయ్య గౌడ్, గురిజ రామచంద్రం గౌడ్, గుంటోజు వెంకటాచారి, దేసిడి యాదయ్య గౌడ్, మాధగోని రాజేష్ గౌడ్, ఈదులకంటి కైలాస్ గౌడ్, అయితగోని విజయ్, పంతంగి స్వామి గౌడ్, పోలగోని ప్రకాష్ గౌడ్, జాజుల స్వామి గౌడ్, జాజుల సత్యనారాయణ గౌడ్, గజ్జెల బాలరాజు గౌడ్, ఐతగోని యాదయ్య గౌడ్, అనంత సాయి, నిమ్మల నాగార్జున.బోయపల్లి స్వామి.పాలకూరీ సుఖేందర్, నాతి నరసింహ, గణేష్, తదితరులు పాల్గొన్నారు...

# విజ్ఞానాన్ని ఇచ్చే పుస్తకాలే నిజమైన స్నేహితులు




### - చౌటుప్పల్ పురపాలిక కమిషనర్ గుత్తా వెంకట్ రామ్ రెడ్డి



చౌటుప్పల్,ఆగస్టు18 (నిజం చెపుతాం): వినోదాన్ని అందించే పుస్తకాలు నిజమైన స్నేహితులని చౌటుప్పల్ పురపాలిక కమిషనర్ గుత్తా వెంకట్రాంరెడ్డి అన్నారు. చౌటుప్పల్ లోని ఆర్టీసీ బస్ స్టేషన్ ఎదుట ఏర్పాటు చేసిన నవ చేతన సంచార పుస్తకాలయాన్ని ఆయన సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ..ఎంతోమంది మేధావులు,నిపుణులు తమ మేధస్సును మధనం చేసి రచించిన పుస్తకాలను చదవడం వల్ల విజ్ఞానం,విషయ పరిజ్ఞానం పెరుగుతుందని తెలిపారు.పుస్తక పఠనం మంచి అలవాటని,నిత్యం పుస్తకాలను కొంతసేపైనా చదవడం వల్ల మానసిక ఉల్లాసం కలుగుతుందన్నారు.ఒక మంచి మేధావితో,మిత్రునితో మాట్లాడిన అనుభవం లభిస్తుందని అన్నారు.పిల్లలను సెల్ ఫోన్ కు బానిసలు కాకుండా అడ్డుకట్ట వేసి మంచి పుస్తకాలను చదివే అలవాటు చేయాల్సిన బాధ్యత తల్లిదండ్రులపై ఉందన్నారు.పిల్లలకు వినోదాన్ని,విజ్ఞానాన్ని, యువతకు ఆత్మ విశ్వాసాన్ని,పెద్దలకు ఆధ్యాత్మికతను, ఆనందాన్ని,ఆరోగ్యాన్ని, మహిళలకు ఉపయోగపడే రకరకాల పుస్తకాలు ఒక చోట లభించే సంచార పుస్తకాలయాన్ని ప్రజల ముంగిట్లోకి తెచ్చినందుకు అభినందించారు.ఈ కార్యక్రమంలో సంచార పుస్తకాలయం ఇన్చార్జి తలారి లక్ష్మయ్య,సిబ్బంది ప్రభాకర్,యాదయ్య,సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు గాలయ్య,పురపాలిక కమిటీ కార్యదర్శి పగిళ్ల మోహన్ రెడ్డి,నాయకులు టంగుటూరి రాములు,బద్దుల సుధాకర్,బోయ మంకులు,వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ



చౌటుప్పల్,ఆగస్టు18 (నిజం చెపుతాం):చౌటుప్పల్ పట్టణ కేంద్రంలో ఉన్న లక్కారం క్యాంప్ ఆఫీస్ లో మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సహకారంతో మంజూరైన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను సోమవారం లబ్ది దారులకు వ్యవసాయ కమిటీ మార్కెట్ చైర్మన్ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య,పబ్బు రాజు గౌడ్,ఏఎంసి వైస్ చైర్మన్ ఆకులు ఇంద్రసేనారెడ్డి,మున్సిపాలిటీ అధ్యక్షులు సుర్వి నర్సింహ గౌడ్ గార్ల చేతుల మీదుగా లబ్ధిదారులకు అందజేశారు.తంగడపల్లి గ్రామానికి చెందినబొల్లమోని కుమార్ 31000/,దేశగొని స్వప్న 21500/- ,పీపుల్ పహాడ్ గ్రామానికి చెందిన నందగిరి ప్రశాంతి కి 60000/- ,ఎనగంటి తండా కు చెందిన కరంటోతు శ్రీను కు 40000/,ఎస్.లింగోటం గ్రామానికి చెందిన ఉప్పు రాములుకు 36000/-,అరెగూడెం గ్రామానికి చెందిన పిసాటి మనిష కు 14500/,రెడ్డి బావి గ్రామానికి చెందిన నందగిరి జ్యోతి కి 60000/-, 30000/-,6500/-, చౌటుప్పల్ మున్సిపాలిటీకి చెందిన బొమ్మగాని రమ్య కు 28000/-,అంతటి మధు చరణ్ కు 11000/- రూపాయల చెక్కులను అందజేశారు.ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ అధ్యక్షులు సుర్వి నరసింహ గౌడ్,ఎండి ఖయ్యూం,బొంగు జంగయ్య గౌడ్,బత్తుల విప్లవ్ కుమార్ గౌడ్,కొండూరి వెంకన్న,సందగళ్ళ సతీష్, పబ్బు శ్రీకాంత్,చెన్నగొని అంజయ్య,వీరమల్ల సత్తయ్య,చామకూర రాజయ్య,చామకూర యాదయ్య,చెవగోని వెంకటేష్,ఊదరి యాదయ్య,వివిధ గ్రామ శాఖ అధ్యక్షులు,నాయకులు, కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.

# వాసవి మెటర్నిటీ హాస్పిటల్ ప్రారంభించిన వెన్ రెడ్డి రాజు

చౌటుప్పల్,ఆగష్టు18నిజం చెపుతాం):చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రంలోని విద్యానగర్ లోఅధునాతనంగా నిర్మించిన సొంత భవనంలో నెలకొల్పినవాసవి మెటర్నిటీ హాస్పిటల్ ను సోమవారంతెలంగాణ రాష్ట్ర మున్సిపల్ ఛాంబర్స్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు చేతుల మీదుగా ప్రారంభించారు. తక్కువ కాలములో మెరుగైన సేవలు అందించి ఆదరణ పొందిన స్త్రీవైద్య నిపుణురాలు ఎస్.ఉమామహేశ్వరిదేవిని చైర్మన్ అభినందించారు. మరింత మెరుగైన సేవలను అందించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో హాస్పిటల్ ఎండీ వర్కాల బాలసుబ్రమణ్యం,ప్రముఖ స్త్రీవైద్యనిపుణురాలు డా:సురపల్లి ఉమామహేశ్వరీ,రామాలయ చైర్మన్ బొబ్బిల్ల మురళి,డాక్టర్లు వి.పాండురంగం,శ్రనివాస్ ప్రసాద్,వెంకటేశ్వర రావు,కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆవుల యేసు,చింతల సాయిలు,సిలివేరు శ్రీశైలం,ఎండీ ఎజాజ్,చింతల సుధాకర్ రెడ్డి,లైన్స్ క్లబ్ మాజీ చైర్మన్ శ్రీనివాస చారి,పట్టణ ప్రముఖులు వైద్యులు తదితరులు పాల్గొన్నారు.

# తొలి బహుజన యోధుడు"సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్




### - ఘనంగా సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి

చౌటుప్పల్,ఆగస్టు18(నిజం చెపుతాం): పూర్వపు వరంగల్ జిల్లా,ప్రస్తుతం జనగామ జిల్లా రఘునాథపల్లి మండలం ఖిలాషాపుర్ గ్రామంలో 1650ఆగస్టు18న ఒక సాధారణ గౌడ కుటుంబంలో జన్మించిన సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ తెలంగాణ పాలకులైన మొఘల్ లుల ఆదిపత్యాన్ని అంతం చేయాలని బేదారులు,జమీందారులు,జాగిర్దారులు,దొరలు,భూస్వాములు చేసిన దురాగతాలను గమనించి,గోల్కొండ కోటపై బడుగు బలహీన వారి జెండాలను ఎగరవేయాలని నిర్ణయించి ఆ దిశగా ప్రస్థానం ప్రారంభించారు.అయితే పాపన్నకు ఎలాంటి వారసత్వ నాయకత్వం కానీ,ధనం కాని,అధికారం కానీ లేవు.గేరెల్లా సైన్యాన్ని తయారు చేసి,ఆ సైన్యం ద్వారా మొఘలుల సైన్య పై దాడి చేసి తన సొంత ఊరు ఖిలాషాపూర్ రాజధానిగా చేసుకుని 1675లో సర్వాయిపేటలో తన రాజ్యాన్ని స్థాపించాడు.అతని తరువున పోరాడటానికి గెరిల్ల సైన్యాన్ని,పెద్ద సంఖ్యలో ప్రజలను సమీకరించాడు.సర్దార్ సర్వాయి పాపన్న చత్రపతి శివాజీకి సమకాలికుడు.శివాజీ ముస్లింల పాలన అంతానికి మహారాష్ట్రలో ఎలాగైతే పోరాడాడో పాపన్న కూడా తెలంగాణలో ముస్లింల పాలన అంతానికి పోరాడారు.1687-1724 వరకు అప్పటి మొగల్ చక్రవర్తి ఔరంగజేబు సైన్యానికి వ్యతిరేకంగా పోరాడాడు.పాపన్న ఒక్కో ప్రాంతాన్ని ఆక్రమించి విజయదుర్గాలను నిర్మించాడు.ఒక సామాన్య వ్యక్తి శత్రుదుర్భేద్యమైన కోటలను వశపరచుకోవడం అతని వ్యూహానికి నిదర్శనం.సర్వాయిపేట కోటతో మొదలుపెట్టి దాదాపు 20 కోటలను తన ఆదీనంలోనికి తెచ్చుకున్నాడు.అతని ఆలోచనలకు బాంబేలు ఎత్తిన భూస్వాములు, మొఘలాయి తొత్తులైన నిజాములు కుట్రలు పన్ని సైన్యాన్ని బలహీనపరిచారు. 1700-1705 మధ్యకాలంలో కిలాసాపురంలో మరొక దుర్గం నిర్మించాడు.ఒక్కో మెట్టు ఎక్కుతూ దాదాపు 12 వేల మంది సైకనికులను సమకూర్చుకొని,ఎన్నో కోటలను జయించి,చివరకు గోల్కొండ కోటను స్వాధీనపరచుకొని 7 నెలల పాటు అధికారం చెలాయించాడు.తెలంగాణలో మొగలాయిల విస్తరణను తొలిసారిగా అడ్డుకున్నది సర్వాయి పాపన్నే.అతని సామ్రాజ్యం తాటికొండ,కొలనుపాక,చేర్యాల నుండి కరీంనగర్ జిల్లాలోని హుస్నాబాద్, హుజూరాబాద్ వరకు విస్తరించింది.సర్దార్ సర్వాయి పాపన్న ముస్లిం మతానికి చెందిన ఒక స్త్రీని వివాహం చేసుకున్నాడు.ఆమె భువనగిరి కోట (ఫౌజ్దార్)మిలిటరీ గవర్నర్ సోదరి.భువనగిరి కోటను రాజధానిగా చేసుకుని అతను దాదాపు 30 సంవత్సరాలు పరిపాలించాడు.సర్దార్ సర్వాయి పాపన్న ఒక సాధారణ గౌడ కుటుంబం నుండి వచ్చిన వాడు కనుక అతనికి ప్రజల కష్టనష్టాలు అన్ని తెలుసు.అందుకే పాపన్న రాజ్యంలో పన్నులు లేవు.ఖజానా కొరకు అతను జమిందార్,సుబేదార్లపై తన గెరిల్లా సైన్యంతో దాడి చేయించేవాడు.పాపన్న అనేక ప్రజలామోదయోగ్యమైన పనులు చేశాడు.అతని రాజ్యంలో సామాజిక న్యాయం పాటించేవాడు.అతని రాజ్యంలో ఎన్నో చెక్ డ్యాం లు నిర్మించాడు.1710లో ఒక ద్రోహి ఇచ్చిన సమాచారంతో అతనిని బంధించి ఏప్రిల్ 2న ఉరి తీశారు. బలహీనర్గాలకు రాజ్యాధికారాన్ని అందించిన భారతదేశపు తొలి బహుజన చక్రవర్తి సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్.ఇలాంటి మహానుభావుని 375వ జయంతి సందర్భంగా చౌటుప్పల్ గౌడ సంఘం ఆధ్వర్యంలో చౌటుప్పల్ తంగడపల్లి రోడ్డులోని సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ చౌక్ దగ్గర ఘనంగా నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో చౌటుప్పల్ గౌడ సంఘం అధ్యక్షుడు చింతకింది అంజయ్య గౌడ్,ప్రధాన కార్యదర్శి తోర్పునూరి వెంకటేష్ గౌడ్,గౌడ సంఘం నాయకులు పబ్బు రాజు గౌడ్, మున్సిపాలిటీ మాజీ వైస్ చైర్మన్ బత్తుల శ్రీశైలం గౌడ్,పెద్ద గౌడ్ తోర్పునూరి మల్లేష్ గౌడ్,గిర్కటి నిరంజన్ గౌడ్,ఉడుగు శ్రీనివాస్ గౌడ్,చెవగొని వెంకటేష్ గౌడ్,ఉడుగు మల్లేష్ గౌడ్,బొంగు జంగయ్య గౌడ్,బత్తుల విప్లవ్ గౌడ్,మునుకుంట్ల సత్యనారాయణ గౌడ్,సందగల్ల సతీష్ గౌడ్,సుర్వి నరసింహ గౌడ్,బోడిగే బాలకృష్ణ గౌడ్,ఉష్కగుల రమేష్ గౌడ్,తోర్పునూరి బాబు గౌడ్,కాసుల వెంకటేష్ గౌడ్,ఉడుగు ఇస్తారి గౌడ్,వర్కాల ఇస్తారిగౌడ్,మునుకుంట్ల జంగయ్య గౌడ్ తోర్పునూరి శ్రీను గౌడ్,వర్కాల రవి గౌడ్, చెర్కు లింగస్వామి గౌడ్ మరియు యువజన సంఘం నాయకులు ఉష్కగుల నాగరాజు గౌడ్,తోర్పునూరి లింగస్వామి గౌడ్,చెవగొని మహేష్ గౌడ్,మామిడి శివకుమార్ గౌడ్,పబ్బు శ్రీకాంత్ గౌడ్,ఉడుగు నరసింహ గౌడ్,పల్సం కిరణ్ గౌడ్,సుర్వి బాలరాజు గౌడ్, వరగంటి భాను గౌడ్,కొయ్యడ మహేష్ గౌడ్,కొనూరి శ్రీకాంత్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 375వ జయంతి



సంస్థాన్ నారాయణపురం,కొత్తగూడెం,ఆగస్టు18,(నిజం చెపుతాం): యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండల పరిధిలోని కొత్తగూడెం గ్రామపంచాయతీ వద్ద సర్వాయి పాపన్న జయంతిని ఘనంగా జరుపుకున్నారు.ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ నాయకులు,మండల ఓబీసీ చైర్మన్ ఘణం అంజయ్య ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ నేపథ్యంలో ఆయన మాట్లాడుతూ పద్నాలుగవ శతాబ్దపు చరిత్ర కాలంలో పాలకులు,పీడకులను,ఎదిరించి పీడితులను కాపాడటానికి కారణజన్ముడిగా వ్యవహరించి జానపద సాహిత్యంలో సుప్రసిద్ధ ప్రధాన పాత్రగా ఉన్న పోరాట ధీరత్వానికి ఒక నమూనాగా..చరిత్ర నిర్మాణంలో తనదైన చెరగని పాత్రను నిర్వర్తించిన ఒక మహాయోధుడు తెలంగాణ గడ్డపై జన్మించాడు అతడే సర్దార్ సర్వాయి పాపన్న అని అన్నారు.పీడిత ప్రజలకు రక్షకుడిగా నిలిచిదళిత,బహుజనులు ఏకమై పోరాడితే రాజ్యాధికారం సాధించవచ్చని మొట్టమొదటిసారిగా నిరూపించాడు.అని ఆయన గురించి చెప్పుకొచ్చారు.ఈ కార్యక్రమంలో కొత్తగూడెం సెక్రెటరీ సంతోష, బిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు చెరుకుపల్లి బీరయ్య,అనంతల రాములు,రాచకొండ సునీత,బర్ల రాములమ్మ,గ్రామస్తులు,తదితరులు,పాల్గొన్నారు.

# ఘనంగా సర్వాయి పాపన్న గౌడ్ జయంతి వేడుకలు

### - బహుజన రాజ్యస్థాపకుడు సర్వాయి పాపన్న గౌడ్

### - గౌడ సంఘం అధ్యక్షులు నోముల లక్ష్మయ్య స్వామి




ఆత్మకూర్(ఎం) ఆగస్టు 18 (నిజం చెపుతాం) పల్లెర్ల గ్రామంలో గౌడ సంఘం ఆధ్వర్యంలో సర్వాయి పాపన్న గౌడ్ 375వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు గౌడ సంఘం అధ్యక్షులు నోముల లక్ష్మయ్య స్వామి పూలమాలలు వేశారు.ఈ సందర్బంగా అధ్యక్షులు లక్ష్మయ్య స్వామి మాట్లాడుతూ దాదాపు 350 ఏండ్ల క్రితమే కుల మత జాతివర్గ విభేదాలు లేని సమాజం కోసం కృషి చేసిన బహుజన పోరాట యోధుడు గొప్ప సామాజిక విప్లవకారుడు గోల్కొండ కోటపై జెండా ఎగురావేసిన చక్రవర్తి సర్వాయి పాపన్న అని అన్నారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు లోడి శ్రీహరి గౌడ్,మెంబర్లు నోముల కిష్టయ్య, గౌడ్ లోడి నాగరాజు గౌడ్, పెద్దగాని వెంకన్న గౌడ్, నోముల శేఖర్ గౌడ్, లోడి వెంకన్న గౌడ్, నోముల దేవయ్య గౌడ్, తండ మచ్చగిరి గౌడ సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు

# అనుపమ పరమేశ్వరన్ 'పరదా' చిత్రానికి సెన్సార్ పూర్తి

అనుపమ పరమేశ్వరన్ ప్రధాన పాత్రలో నటిస్తున్న మహిళా ప్రాధాన్య చిత్రం 'పరదా' విడుదలకు సిద్ధమైంది. ప్రవీణ్ కండ్రేగుల దర్శకత్వం వహించిన ఈ సినిమా సెన్సార్ కార్యక్రమాలను పూర్తి చేసుకుంది. సెంట్రల్ బోర్డ్ ఆఫ్ ఫిల్మ్ సర్టిఫికేషన్ (సీబీఎఫ్సీ) ఈ చిత్రానికి %ఖ/ూ% సర్టిఫికేట్ జారీ చేసింది. ఈ విషయాన్ని నిర్మాణ సంస్థ ఆనంద మీడియా సోషల్ మీడియా ద్వారా అధికారికంగా ప్రకటించింది.ఈ సినిమాను ప్రపంచవ్యాప్తంగా ఆగస్టు 22న థియేటర్లలో విడుదల చేయనున్నట్లు నిర్మాతలు వెల్లడించారు. "%ఖ/ూ% సర్టిఫికెట్ లభించింది. 'పరదా'తో హృదయాన్ని హత్తుకునే ప్రయాణానికి సిద్ధంగా ఉండండి" అని తమ ఇన్స్టాగ్రామ్ పోస్టులో పేర్కొన్నారు. ఈ సినిమా కాన్సెప్ట్ తన మనసుకు ఎంతో దగ్గరైందని, తన సర్వస్వాన్ని ధారపోసి నటించానని అనుపమ పరమేశ్వరన్ ఇటీవల తెలిపారు. ఇటీవల విడుదలైన ట్రైలర్ అందరినీ ఆకట్టుకుంటోంది.

# శంకరయ్య గౌడ్ భౌతిక కాయానికి నివాళులర్పించిన గొంగిడి మహేందర్ రెడ్డి



యాదగిరిగుట్ట,ఆగస్టు18(నిజంచెపుతాం)యాదగిరిగుట్ట మండలం చిన్న కందుకూరు గ్రామానికి చెందిన గీత కార్మికుడు నల్లమాస శంకరయ్య గౌడ్ సోమవారం ఉదయం ప్రమాదవశాత్తు తాటిచెట్టు పైనుండి మోకుజారి కిందపడి మృతి చెందగా విషయం తెలుసుకున్న ఉమ్మడి నల్లగొండ జిల్లా డీసీసీబీ మాజీ చైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డి శంకరయ్య గౌడ్ భౌతిక కాయానికి పూలమాల వేసి నివాళు లర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# గిరిజన గురుకుల పాఠశాలకు స్థలం కేటాయించాలి

### - కలెక్టర్ కు వినతి పత్రం అందజేసిన గిరిజన సంఘం నాయకులు



సంస్థాన్ నారాయణపురం,అగస్టు18,(నిజం చెపుతాం):సంస్థాన్ నారాయణపురంమండల కేంద్రంలోని గిరిజన గురుకుల పాఠశాలకు సొంత భవనం నిర్మించేందుకు మండల కేంద్రంలో 5,ఐదు ఎకరాల ప్రభుత్వ భూమిని కేటాయించాలని కోరుతూ గిరిజన సంఘం నాయకులు కారంటోత్ బిక్షపతి నాయక్,రాజు నాయక్,సోమవారం యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావుకు వినతిపత్రం అందజేశారు.ప్రస్తుతం అద్దె భవనంలో అసౌకర్యాల మధ్య నడుస్తున్న గిరిజన ఆశ్రమ పాఠశాలకు సొంత భవన నిర్మించుకునేందుకు స్థలం కేటాయించాలని వినపత్రంల పేర్కొన్నారు.స్థలం కేటాయించిన వెంటనే ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి,తో భవన నిర్మాణానికి నిధులు మంజూరు చేయిస్తామని బిక్షపతి నాయక్ అన్నారు.ఈ కార్యక్రమంలో గిరిజన నాయకులు,తదితరులు,పాల్గొన్నారు.

# విద్యార్థులకు స్కూల్ బ్యాగుల పంపిణీ...




తుర్కపల్లి, ఆగస్టు 18(నిజం చెపుతాం) : తుర్కపల్లి మండలం ములకలపల్లి గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో జనహిత సేవా ట్రస్ట్ హైదరాబాద్ వారి ఆధ్వర్యంలో యునైటెడ్ రూట్స్ సంస్థ ఉద్యోగులు నిషిత, మీనా లు విద్యార్థులకు స్కూల్ బ్యాగులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు శ్రీశైలం, కళాసికం బానులత లు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో చదువుకుంటున్న విద్యార్థులకు బ్యాగులను పంపిణీ చేయడం అభినందనీయమని అన్నారు. పాఠశాల తరఫున కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు అన్నారు. ఈ కార్యక్రమంలో జనహిత సేవ ట్రస్ట్ ప్రముఖులు నరసింహామూర్తి, కళాసికం సరిత, ప్రసన్న, విద్యార్థులు పాల్గొన్నారు.

# కొల్లూరు గ్రామంలో ఇళ్లు కట్టుకునేందుకు సిమెంట్ సహాయం చేసిన టీపీసీసీ ప్రధాన కార్యదర్శి ఉపేందర్ రెడ్డి



ఆలేరు ఆగస్టు 18 (నిజం చెపుతాం) ఆలేరు మండలం కొల్లూరు గ్రామంలో సోమవారం నాడు టీపీసీసీ ప్రధాన కార్యదర్శి జనగాం ఉపేందర్ రెడ్డి సహకారంతో సేవా కార్యక్రమం నిర్వహించబడింది.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసిన ఇందిరమ్మ ఇండ్ల పథకం క్రింద లబ్ధిదారులు త్వరగా ఇళ్లు కట్టుకోవాలని సూచిస్తూ,వారికి అవసరమైన సహాయం అందించేందుకు ముందుకు వచ్చారు.ఈ సందర్భంగా కొల్లూరు గ్రామంలో ఉన్న 17 ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు ఒక్కో ఇల్లు కొరకు 10 బస్తాల సిమెంట్ అందజేయడం జరిగింది.దీంతో లబ్ధిదారులు సంతోషం వ్యక్తం చేస్తూ,కాంగ్రెస్ పార్టీ నాయకత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.కార్యక్రమంలో కొల్లూరు గ్రామ కాంగ్రెస్ శాఖ అధ్యక్షులు జనగాం శ్రీపాల్ రెడ్డి,ఆలేరు వైస్ ఎంపీపీ గాజుల లావణ్య వెంకటేశ్ యాదవ్,కొల్లూరు మాజీ సర్పంచులు పిల్లలమర్రి శంకరయ్య,గాజుల నరసయ్య పాల్గొని ఈ సేవా కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.అలాగే కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దారా బాలస్వామి,గాజుల బాలరాజ్,ముద్దపాక గణేష్,బీస్ కిష్టయ్య,కాన్రాజ్ సురేష్,శివరాత్రి ఉప్పలయ్య,అన్నపురెడ్డి ఉదయ్,కోటగిరి బాబు,కాన్ రాజశేఖర్,బారపాటి బాలయ్యతో పాటు గ్రామంలోని కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పెద్ద ఎత్తున హాజరయ్యారు.ఈ కార్యక్రమం ద్వారా కాంగ్రెస్ పార్టీ ప్రజలతో ఉన్న అనుబంధాన్ని మరోసారి చాటిచెప్పిందని గ్రామస్థులు అభిప్రాయపడ్డారు.

# బహుజన రాజ్యాధికార సాధనలోనే పాపన్నకు నిజమైన నివాళి

### - కల్లు గీత కార్మిక సంఘం నాయకులు



ఆలేరు ఆగస్టు 18 (నిజం చెపుతాం)ఆలేరు మండల కమిటీ ఆధ్వర్యంలో సర్దార్ సర్వాయి పాపన్న 375వ జయంతి సందర్భంగా మండల కేంద్రంలోని ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా కల్లు గీత కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యుడు దూపటి వెంకటేష్,మాజీ రాష్ట్ర కమిటీ సభ్యుడు మోరిగాడి చంద్రశేఖర్ లు మాట్లాడుతూ సర్దార్ సర్వాయి పాపన్న జమీందారులు,జాగిర్దారుల అరాచకాలను తట్టుకోలేక కల్లు గీసే కత్తిని పక్కన పెట్టి ఖడ్గం ఎత్తి మొగలుల ఆధిపత్యాన్ని సవాల్ చేసి గోల్కొండ కోటను జయించిన మహోన్నతుడనీ,ఆయన విగ్రహానికి దండలు వేసి నమస్కరించడం మాత్రమే సరిపోదు.పాపన్న పోరాట స్ఫూర్తితో బహుజనులు ఐక్యంగా ఉద్యమించి తమ హక్కుల సాధనకు కృషి చేయాలని పిలుపునిచ్చారు.గౌడుల ఆరాధ్యుడు కాటమయ్య స్ఫూర్తితో వన సంరక్షణ చేపట్టాలని,పాపన్న స్ఫూర్తితో రాజకీయాల్లో రాణించాలని సూచించారు.కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ప్రణాళికలో ప్రకటించిన ప్రకారం పాపన్న విగ్రహాన్ని ట్యాంక్‌బండ్‌పై ప్రతిష్టించేందుకు నేడు జరిగిన భూమి పూజ అభినందనీయం అన్నారు.అలాగే స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని,జనగాం జిల్లాకు పాపన్న పేరు పెట్టాలని వారు డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో కల్లు గీత కార్మిక సంఘం నాయకులు దూడల చంద్రమౌళి,గణగాని మల్లేశం,గణగాని రాము,సుంకరి సృజన్‌కుమార్,జనగాం సిద్ధులు,కళ్ళెం జితేందర్ తదితరులు పాల్గొన్నారు.

# తక్షణ సహాయంతో మానవత్వం చాటుకున్న పోలీసులు




ఆలేరు ఆగస్టు 18 (నిజం చెపుతాం) యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలం బహదూర్ పేట గ్రామం వద్ద ఇక్కుర్తి గ్రామానికి చెందిన వంగాల మధుసూదన్ రెడ్డి ద్విచక్రవాహనంపై ప్రయాణిస్తుండగా అదుపు తప్పి కిందపడ్డారు.ఈ ప్రమాదాన్ని గమనించిన ఆలేరు పోలీసు సిబ్బంది వెంటనే స్పందించి ప్రథమ చికిత్స అందించి,108 అంబులెన్స్‌ను పిలిపించి,బాధితుడిని ఆలేరు ఏరియా ఆసుపత్రికి తరలించారు.ప్రమాద సమయంలో తక్షణ సాయం అందించినందుకు గాను ప్రజలతో పాటు బాధితుడు పోలీసులకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ సేవా కార్యక్రమంలో కానిస్టేబుళ్లు సైదులు,ప్రసాద్,నవీన్,అశోక్,నరేష్ తదితరులు,బహదూర్‌పేట గ్రామస్థులు ఉన్నారు.

# కాటమయ్య బస్తీలో సీసీ రోడ్లు, మురుగు కాలువలు లేక ప్రజల ఆవేదన



ఆలేరు ఆగస్టు 18 (నిజం చెపుతాం) ఆలేరు పట్టణంలోని కాటమయ్య బస్తీ,ద్వారకానగర్ కాలనీల్లో సీసీ రోడ్లు,మురుగు కాలువలు లేకపోవడంతో వర్షాకాలంలో రోడ్లు బురద గుంటలుగా మారి ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.ఇంటి బయట అడుగు పెట్టలేని స్థితి నెలకొన్నదని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.సోమవారం రోజున సిపిఎం పోరుబాట కార్యక్రమంలో భాగంగా సిపిఎం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో సమస్యలను పరిశీలించిన సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు ఎం.ఏ.ఇక్బాల్,పట్టణ నాయకులు మోరిగాడి రమేష్ లు మాట్లాడుతూ గతంలో స్థానిక ఎమ్మెల్యే ఈ ప్రాంతంలోని సమస్యలను పరిష్కరిస్తానని హామీ ఇచ్చినా,దాదాపు పది నెలలు గడిచినా సీసీ రోడ్లు,మురుగు కాలువల పనులు ప్రారంభం కాలేదు.వర్షాలు పడితే కాస్త మోరంను చల్లి అధికారులు బాధ్యత తప్పించుకుంటున్నారని విమర్శించారు.ఇక వీధి లైట్లు కూడా పనిచేయకపోవడం వల్ల అనేక కాలనీలు చీకటిలో మగ్గుతున్నాయని వారు ఆవేదన వ్యక్తం చేశారు.రైల్వే స్టేషన్ ఎదుట పాత వాటర్ ఫిల్టర్ ఏరియా,పాత ఎమ్మార్వో కార్యాలయం కాలనీ,కాటమయ్య బస్తీ శివాలయం వీధి తదితర ప్రదేశాల్లో లైట్లు వెలగడం లేదని,ప్రజలు పలుమార్లు విజ్ఞప్తి చేసినా అధికారులు స్పందించలేదని వారు తెలిపారు.ప్రజల సమస్యలను వెంటనే పరిష్కరించకపోతే మున్సిపల్ కార్యాలయం ముట్టడిస్తామని సిపిఎం నాయకులు హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో వడ్డేమాన్ బాలరాజు,ఎండి.మతి,యాసారపు ప్రసాద్,ఎండి.ఖలీల్,బర్ల సిద్దులు,లక్కాకుల శీను,బేతి రఘురాములు,అంగిరేకుల భాగ్య,రుద్రవీణ పప్పి,రచ్చ రాజేష్,రచ్చ వజ్రమ్మ,కటకం పుష్పమ్మ,మోరిగాడి అనిత,కుడుదుల భాగ్య తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా బహుజనుల నాయకుడు పాపన్న గౌడ్ 375 వ జయంతి



తుర్కపల్లి,ఆగష్టు 18 (నిజం న్యూస్): బహుజనుల నాయకుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ 375 వ జయంతి ని సోమవారం ఎంపీడీఓ కార్యాలయం లో నిర్వహించారు.ఈ సందర్భంగా ఎంపీడీఓ గితా రెడ్డి ఆయన చిత్ర పటానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు.అనంతరం మండల గౌడ సంఘం ఆధ్వర్యంలో మండల చౌరస్తా లోని తెలంగాణ తల్లి విగ్రహం వద్ద గౌడన్న లు అయన చిత్ర పటానికి పూల మాల వేసి నివాళ్లు అర్పించారు.ఈ సందర్భంగా కొక్కొండ లింగయ్య గౌడ్ మాట్లాడుతూ రాజకీయ, సామాజిక సమానత్వం కోసం పాపన్న చేసిన కృషి ఎనలేనిదన్నారు. పేద, బడుగు బలహీనవర్గాలపై జరిగిన అన్యాయాల పైన పోరాటం చేసిన మహనీయుడని కొనియాడారు. ప్రత్యేక సైన్యాన్ని ఏర్పాటు చేసుకొని గోల్కొండ కోటను జయించిన సర్దార్ సర్వాయి పాపన్న నేటి తరానికి ఆదర్శమని అన్నారు. ఆయన ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీవో వెంకటేశ్వర్లు,సిబ్బంది గౌడ సంఘం సభ్యులు కొండం నాగరాజు గౌడ్,కే.నర్సింహులు గౌడ్, పి నర్సింహులు గౌడ్, రాజు గౌడ్, పోచయ్య గౌడ్, భాను గౌడ్, కైలాసం గౌడ్,కర్రె ఉపేందర్ గౌడ్, నారా నాగరాజు గౌడ్, నారా బిక్షపతి గౌడ్ పెద్దోళ్ల చంద్రమౌళి తదితరులు పాల్గొన్నారు.

# ఎల్లగిరి లో ఘనంగా సర్దార్ సర్వాయి పాపన్న 375వ జయంతి



చౌటుప్పల్,ఆగష్టు18నిజం చెపుతాం):చౌటుప్పల్ మండలంఎల్లగిరి గ్రామ పరిధిలో శ్రీ కంఠమహేశ్వర గౌడ సంఘం ఆధ్వర్యంలో గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద శ్రీ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 375 వ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలతో ఘనంగా సత్కరించారు.ఈ సందర్భంగా శ్రీ కంఠమహేశ్వర గౌడ సంఘ అధ్యక్షులు మారగోని అశోక్ గౌడ్ మాట్లాడుతూ..బడుగు బలహీన వర్గాలపై జరుగుతున్న దౌర్జన్యానికి భూస్వాములు,పెత్తందార్లకు వ్యతిరేకంగా గోల్కొండ కూతుబ్ షాహీల తో పోరాడి గోల్కొండ కోటను స్వాధీనం చేసుకొని పరిపాలించిన వీరుడు సర్దార్ పాపన్న అన్నారు.మొఘల్ చక్రవర్తులపై దండెత్తిన మొదటి తెలంగాణ పోరుబిడ్డ,బడుగు బలహీన వర్గాల అభివృద్ధికి పాటుపడిన వ్యక్తిగా కీర్తించారు, రకరకాల భూమి పన్నులకు వ్యతిరేకంగా పోరాడి,భూస్వాముల వంచనతో ప్రాణం త్యాగం చేసిన ధీరుడు అని చరిత్ర లిఖించని మహనీయుడు కొనియాడారు.ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ సెక్రటరీ భవాని,మాజీ సర్పంచ్ ఇందిరా-సత్తిరెడ్డి,మారగోని అండాలు,మారగోని పద్మ,కొత్త శ్రీశైలం,పాండు రెడ్డి,సురకంటి నాగరాజు రెడ్డి,బాలగోని నరసింహ,శ్రీశైలం,కొత్త పర్వతాలు, మారగోని దేవేందర్, మల్లేశం,శ్రీను,రాజేష్, శంకరయ్య,పల్సం అంజయ్య,డోనూరి ప్రవీణ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# కమిషన్లు వసూలు చేసే వ్యక్తి మా రాజగోపాల్ రెడ్డి ని విమర్శించే స్థాయి లేదు ఖబర్దార్: కాంగ్రెస్ మండల పార్టీ నాయకులు



మునుగోడు ఆగష్టు 18 (నిజం న్యూస్): మునుగోడు కేంద్రంలోని క్యాంప్ ఆఫీస్ లో జరిగిన సమావేశంలో పార్టీ నాయకులు మాట్లాడుతూ అడ్డదిడ్డంగా మాట్లాడితే ప్రజలే నీకు బుద్ధి చెప్తారు రాజగోపాల్ రెడ్డి అంటేనే అభివృద్ధి, అభివృద్ధి అంటేనే రాజగోపాల్ రెడ్డి బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని మొత్తం మునుగోడు కు రప్పించిన ఘనత రాజగోపాల్ రెడ్డిదే నియోజకవర్గ అభివృద్ధికి మెడలు వంచి సుమారు 750 కోట్ల రూపాయలు మంజూరు చేయించిన మొనగాడు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి మాత్రమేమునుగోడు మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు మాట్లాడుతూ మునిపెన్నడు ఎరగని ఏ ప్రభుత్వం చేయని అభివృద్ధి మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి చేశారని అట్లాంటి వ్యక్తిపై మొన్న నారాయణపురంలో మాజీ శాసనసభ్యులు కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి విలేకరుల సమావేశంలో రాజగోపాల్ రెడ్డి పై అనుచిత వ్యాఖ్యలు చేసి మునుగోడు కాంగ్రెస్ పార్టీ నాయకులను అవమానపరిచే విధంగా మాట్లాడినందుకు ఈరోజు మండల కేంద్రంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశామని మునుగోడు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు భీమనపల్లి సైదులుతో పాటు కలిసి నాయకులతో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు...

# శ్రీ సర్దార్ సర్వాయి పాపన్న మహారాజ్ 375వ జయంతి వేడుకలు

యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో: 18(నిజం చెపుతాం) యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలోని స్థానిక భువనగిరి కోట మీద ఘనంగా సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 375వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. సర్వాయి పాపన్న గౌడ సంఘం జిల్లా అధ్యక్షులు పరిటాల రవికుమార్ గౌడ్ ఆధ్వర్యంలో పంజాల జై హింద్ గౌడ్,నవ సంఘర్షణ సమితి జాతీయ అధ్యక్షులు అధ్యక్షతన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి శాసనమండలి సభ్యులు తీన్మార్ మల్లన్న,మాజీ పిసిసి అధ్యక్షులు హనుమంత రావు,జిల్లా గ్రంథాలయ చైర్మన్ అవేస్ చిస్తీ,హాజరయ్యారు ముందుగా వారి విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ...సర్దార్ సర్వాయి పాపన్న ఆశాయల కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని వారిని స్ఫూర్తిగా తీసుకొని ముందుకు వెళ్లాలని అన్నారు.ఈ కార్యక్రమంలో పాశం యాదగిరి సీనియర్ జర్నలిస్టు జిల్లా అధ్యక్షులు కప్పల రవికుమార్ గౌడ్,ప్రధాన కార్యదర్శి పరకాల అంజయ్య గౌడ్,జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ పంజాల మల్లేష్ గౌడ్,జిల్లా సహాయ కార్యదర్శి ఎరుకల పర్సనల్ గౌడ్,రచయిత బూర్గు గోపికృష్ణ,బీసీ పొలిటికల్ జేఏసీ కోఆర్డినేషన్ కమిటీ చైర్మన్ సుదగాని హరి శంకర్ గౌడ్,మాజీ భువనగిరి మున్సిపల్ చైర్మన్ పోతంశెట్టి వెంకటేష్,ప్రమోద్ కుమార్,డెలిగేట్ మెంబర్ తంగళ్ళపల్లి రవి కుమార్, బర్రె జహంగీర్,బీసీ సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# గూడూరులో పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

గూడూరు ప్రతినిధి ఆగస్టు 18 నిజం చెబుతాం గూడూరులోని జడ్‌పిఎస్ఎస్ హైస్కూల్ పూర్వ విద్యార్థులు (2006-2007 బ్యాచ్) ఆత్మీయ సమ్మేళనాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మరణించిన గురువులు, సహ విద్యార్థులను స్మరించుకుంటూ వారి ఆత్మలకు శాంతి చేకూరాలని నివాళులు అర్పించారు జ్యోతి వెలిగించి కార్యక్రమాన్ని ప్రారంభించిన ప్రముఖ అతిథులలో జబర్దస్త్ కమేడియన్ రాజమౌళి, గురువులు కుమారస్వామి, సరస్వతి, వీరభద్రయ్య, సుధాకర్ రెడ్డి, లక్ష్మీనారాయణ, రాజేందర్ రెడ్డి, రామచంద్రయ్య, సర్వనూ సన్మానించడం జరిగింది ఇతరులు పాల్గొన్నారుసమ్మేళనంలో విద్యార్థులు తమ విజయాలు, వృత్తిపరమైన హోదాలు పంచుకున్నారు. పీహెచ్‌డీ, పోలీస్, ఉపాధ్యాయులు, బ్యాంక్ మేనేజర్లు, రియల్ ఎస్టేట్ రంగంలో రాణిస్తున్న పూర్వ విద్యార్థులు తమ అనుభవాలను పంచుకుని, యువతకు ప్రేరణనిచ్చారు. అలాగే, తల్లిదండ్రులను గౌరవించుకోవడం, కుటుంబ విలువలను కాపాడుకోవడం గురించి ప్రత్యేకంగా చర్చించబడింది. పూర్వ విద్యార్థుల మధ్య తీపి జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూ స్నేహబంధాలను మరింత బలపర్చుకున్న సందర్భంగా ఈ





సమ్మేళనం విశేషంగా నిలిచిందిఈ సందర్భంగా పూర్వ విద్యార్థుల సంఘం తరపున అధ్యక్షుడు, ఉపాధ్యక్షులు, కోశాధికారులను ఎన్నుకున్నారు.

# ఖని: బీసీ,ఉపాధ్యక్షుడిగా.. గర్వాందుల శ్రీకాంత్ గౌడ్

రామగుండం ఆగస్టు 18, (నిజం న్యూస్) తెలంగాణ బీసీ ప్రజా సంఘ%శీ% పెద్దపల్లి జిల్లా రామగుండం నియోజకవర్గ ఉపాధ్యక్షుడిగా.. గోదావరిఖని చెందిన గర్వాందుల శ్రీకాంత్ గౌడ్ ని నియమిస్తున్నట్లు తెలంగాణ బీసీ ప్రజా సంఘ%శీ% రాష్ట్ర అధ్యక్షుడు నాయిని భరత్ మరియు రామగుండం నియోజకవర్గ అధ్యక్షుడు పోలవేణి నరేష్ తెలిపారు.గోదావరిఖనిలో.. జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశం లో,పోలవేణి నరేష్ నియామక పత్రం అందజేశారు.ఈ సందర్భంగా శ్రీకాంత్ మాట్లాడుతూ...బడుగు బలహీన వర్గాల ప్రజలు బీసీ ల హక్కుల పోరాటం కోసం,నా వంతు కృషి చేస్తానని చెప్పారు.ఈ పదవి రావడానికి సహకరించి,బీసీ నాయకులు అందరికి కృతజ్ఞతలు తెలిపారు.



# 100 పడకల హాస్పిటల్ లో ప్లేట్లెట్స్ మిషన్ ని వెంటనే వినియోగంలోకి తీసుకురావాలి.

**- ఎమ్మార్పిఎస్ టిఎస్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షులు ఎలుకటి రాజయ్య మాదిగ.**

జయశంకర్ భూపాలపల్లి (నిజం చెపుతాం) ఆగస్టు 18: జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని 100 పడకల హాస్పిటల్ లో ప్లేట్లెట్స్ మిషన్ వెంటనే వినియోగంలో తేవాలని ఎమ్మార్పిఎస్-టిఎస్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షులు ఎలుకటి రాజయ్య మాదిగ డిమాండ్ చేశారు. గత ప్రభుత్వ హయాంలో రెండు సంవత్సరాల క్రితం 100 పడకల హాస్పిటల్ కు ప్లేట్లెట్స్ మిషన్ అలాట్మెంట్ చేయడం జరిగిందని, రెండు సంవత్సరాల గడుస్తున్నా కూడా ఆ మిషన్ ను పేద ప్రజానీకానికి అందుబాటులోకి తీసుకు రాకపోవడం దుర్మార్గమైన చర్య అని రాజయ్య మాదిగ ఆవేదన వ్యక్తం చేశారు. ఎమర్జెన్సీ పరిస్థితుల్లో ప్లేట్ లెట్స్ ఎక్కించాలంటే ఒక ప్యాకెట్ కు 15వేల రూపాయల చొప్పున, కనీసం రెండు ప్యాకెట్లు ఎక్కించాలంటే 30 వేల రూపాయల ఖర్చు అవుతుందని, ఇది పేద ప్రజలకు ఎంతో ఖర్చు తో కూడుకున్న వ్యవహారం అని తెలియజేశారు. చుట్టూ రెండు రాష్ట్రాలను కలిపే సరిహద్దు ప్రాంతమైన ఈ హాస్పిటల్కు అనేక ప్రాంతాల నుండి వచ్చే పేద ప్రజానీకం హనుమకొండ, వరంగల్ తదితర ప్రాంతాలకు తిరిగి ఆ డబ్బులను ఖర్చు చేసే సామర్థ్యం లేని ప్రజల గూర్చి హాస్పటల్ సూపరింటెంట్ ఎందుకు ఆలోచించడం లేదు అని ఆయన సూటిగా ప్రశ్నించారు. కేంద్రం



నుండి అన్ని అనుమతులు ఉన్నా కూడా కేవలం రాజకీయ ఒత్తిళ్లకు తలొగ్గి హాస్పిటల్స్ సూపరింటెంట్ పేద ప్రజల ఆరోగ్యాన్ని పనంగా పెట్టడం సరికాదని ఆయన తెలిపారు. కలెక్టర్, స్థానిక ఎమ్మెల్యే ఇప్పటికైనా స్పందించి వెంటనే ఆ మిషన్ ని వినియోగంలోకి తేవాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో పెద్ద ఎత్తున పేద ప్రజల పక్షాన ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమం లో ఎమ్మార్పిఎస్ టిఎస్ భూపాలపల్లి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ రేణుకుంట్ల మహేష్ మాదిగ, భూపాలపల్లి నియోజకవర్గ ఇంచార్జి శీలపాక హరీష్ మాదిగ, మలహార్ మండల అధ్యక్షులు మంత్రి రాజబాబు మాదిగ, మండల నాయకులు కళ్ళేకూరి గణేష్ మాదిగ లు

# భూపాలపల్లి లో ఘనంగా నేతాజీ సుభాష్ చంద్రబోస్ వర్ధంతి.

జయశంకర్ భూపాలపల్లి (నిజం చెపుతాం) ఆగస్టు 18: నేతాజీ సుభాష్ చంద్రబోస్ వర్ధంతి సందర్భంగా సోమవారం భూపాలపల్లి జయశంకర్ జిల్లా కేంద్రంలో సుభాష్ కాలనీ లో నేతాజీ సుభాష్ చంద్రబోస్ వర్ధంతి వేడుకలు నిర్వహించడం జరిగింది. మన దేశానికి సుభాష్ చంద్ర బోస్ చేసిన సేవలను స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి దొంగల రాజేందర్ నేతాజీ సుభాష్ చంద్రబోస్ విగ్రహానికి పూలమాల వేసి వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో తాండ్ర హరీష్, గుంపుల రాజేష్, బరిగెల రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.



# ఎమ్మెల్యే కి వినతిపత్రం ఇచ్చిన గ్రామ ప్రజలు

జడ్చర్ల ఆగస్టు 18, (నిజం చెపుతాం గత వారం రోజులుగా కురుస్తున్న వర్షాలకు పోలేపల్లి కిష్టారం మధ్యలో ఉన్న పోలేపల్లి రంగనయకుల చెరువు అలుగు పారడంతో పోలేపల్లి కిష్టారం మధ్యలో చుట్టూ ముట్టు ఉన్న గ్రామాలు రాకపోకలు స్థబించి ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు విద్యార్థులు చదువుకోవాలంటే పోలేపల్లి గ్రామానికి వచ్చి చదువుకోవాల్సిన పరిస్థితి ఉంది, జడ్చర్ల ప్రవేట్ పాఠశాలలో విద్యార్థులకు కూడా బస్సులు రాకపోకలు లేక ఇబ్బంది ఎదుర్కొంటున్నారు పోలేపల్లి కంపెనీలో కార్మికులు రోజువారి కూలీలుగా పనిచేసుకొని నవాబు పేట్ మండలంలోని గ్రామాలు లోనీ ప్రజలు కూడా పోలేపల్లి కిష్టారం మధ్యలో ప్రయాణం కొనసాగిస్తున్నారు కాబట్టి



కిష్టారం పోలేపల్లి మధ్యలో ఉన్న వాగును మినీ బ్రిడ్జిని ఏర్పాటు చేయాలని, అంతేకాకుండా కిష్టారం - అంబటాపూర్ బిటి రోడ్డు శగ్నన్ అయి ఉన్నందున త్వరగా రోడ్డు ప్రారంభం చేయగలరని గ్రామస్తుల కోరుతున్నాము. పై విషయాలను తక్షణమే చర్యలు తీసుకోవాలని బ్రిడ్జ పనులు ప్రారంభించాలని కిష్టారం పోలేపల్లి ఖానాపూర్, రాయి కుంట , నవాబు పేట్ మండలం వచ్చే పలు గ్రామాల ప్రజలకు ప్రతి సంవత్సరం ఇదే పరిస్థితి ఉన్నందువలన ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్ రెడ్డి మా విజ్ఞప్తిని మన్నించి నాపై దయవుంచి బ్రిడ్జ్ మంజూరు చేయాలని కోరుతున్నాము. అని గ్రామల ప్రజలు తెలియజేశారు

# సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ కు ఘన నివాళి..జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

రామగుండం ఆగస్టు 18,( నిజం న్యూస్) సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ కు జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ఘన నివాళులు అర్పించారు. సోమవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో.. అధికారికంగా నిర్వహించిన సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి కార్యక్రమంలో..జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష,అదనపు కలెక్టర్ డి.వేణు తో కలిసి, పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి,సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జీవిత చరిత్ర, ముఖ్య అంశాలను అధికారులు వివరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ,సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ ఆశయ సాధనకు పాటుపడాలని జిల్లా కలెక్టర్ కోరారు.వీరోచిత పోరాటానికి, సమానత్వానికి ప్రతీకగా పాపన్న గౌడ్ నిలిచారని అన్నారు.గోల్కొండ కోట నుంచి ఈ ప్రాంతాన్ని ఆయన పాలించారని,ప్రతి వర్గాన్ని తన పాలనలో కలుపుకొని వెళ్లారని అన్నారు.ఔరంగ జేబ్ ప్రపంచంలో మంచి కీర్తి సంపాదిస్తున్న సమయంలో ఒక సామాన్య వ్యక్తి నుంచి గోల్కొండ కోటను స్వాధీనం చేసుకుని పరిపాలన చేసే స్థాయికి పాపన్న గౌడ్ ఎదిగారని అన్నారు.ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రతి సంవత్సరం పాపన్న గౌడ్



పోరాటాలను గుర్తు చేసుకుంటూ ఆయన జయంతి వేడుకలను అధికారికంగా జరుపుకుంటున్నామని అన్నారు.ఈ కార్యక్రమంలో..జిల్లా బీసి అభివృద్ధి అధికారి రంగా రెడ్డి,జిల్లా గౌడ సంఘం అధ్యక్షులు ఎం.అంజయ్య గౌడ్,మాజీ ఎం పి పి గోపగాని సారయ్య గౌడ్,గౌడ సంఘాల నాయకులు బాలసాని వెంకటేశం గౌడ్,జాగిరి అంజి గౌడ్,పడాల సతీష్ గౌడ్,మూల మల్లేశం గౌడ్,బొబ్బిలి రాజమౌళి గౌడ్,కొండ సుజాత గౌడ్,బీసీ నాయకులు తాడూ రి శ్రీమాన్,నరేంద్ర,ప్రజా ప్రతినిధులు,తదితరులు పాల్గొన్నారు.ా

# అర్జీల పరిష్కారం సత్వరమే పూర్తి చేయాలి

**- జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

రామగుండం ఆగస్టు 18, (నిజం న్యూస్)అర్జీల పరిష్కారం సత్వరమే చేయాలని, ప్రజావాణి దరఖాస్తులకు అత్యంత ప్రాధాన్యతనిచ్చి అర్జీలను పెండింగ్ లో ఉంచకుండా పరిష్కరించాలని,జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సంబంధిత అధికారులను ఆదేశించారు.సోమవారం ప్రజావాణి కార్యక్రమం సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ లో అదనపు కలెక్టర్ డి.వేణు తో కలిసి,ప్రజల నుండి దరఖాస్తులను స్వీకరించారు.ఓదెల మండలం జీలకుంట గ్రామానికి చెందిన స్వరూప భారీ వర్షాలకు తన ఇండ్లు కూలిపోయిందని, తనకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా పీడీ హౌసింగ్ కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారుపెద్దపల్లి మండలం రాఘవ పూర్ గ్రామానికి చెందిన సామాజిక కార్యకర్త బొబ్బిలి సత్యనారాయణ పెద్ద బొంకూరు గ్రామంలో సర్వే నెంబర్ 534 లో 6 ఎకరాల భూమి ఎల్.ఆర్.ఎస్ అనుమతులు తీసుకోకుండా విచ్చలవిడిగా ఓపెన్ ప్లాట్లు అమ్మకాలు కొనుగోలు జరుగుతున్నాయని, దీనిపై చర్యలు తీసుకోవాలని కోరుతూ..దరఖాస్తు చేసుకోగా జిల్లా పంచాయతీ అధికారికి రాస్తూ,అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు.ముత్తారం మండలం పోతారం గ్రామానికి చెందిన గోనెల



రవి, ఎన్.లక్ష్మీ,ఓదెలు, రాజమల్లు గ్రామ శివారులోని ప్రభుత్వ భూమి 59వ సర్వే నెంబర్ లో భూమి గత 40 సంవత్సరాలుగా పూర్వీకుల నుండి, సాగు చేసుకుంటున్నారని,ఆ భూమి ప్రస్తుతం తన కబ్జాలో ఉందని,తనకు ఎటువంటి పట్టా లేదని మోకా పై సర్వే చేయించి పట్టాలు ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా తహసిల్దార్ కు రాస్తూ, అవసరమైన చర్యలు తీసుకోవాలని అన్నారు.ప్రజావాణి కార్యక్రమంలో.. సంబంధిత జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# సర్దార్ సర్వాయి పాపన్న ఆశయాలను ఆదర్శంగా తీసుకోవాలి

**- సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్, 375వ జయంతి వేడుకలు**

మహబూబాబాద్, టౌన్ రిపోర్టర్, ఆగస్టు, 18 (నిజం న్యూస్)అధికారికంగా సోమవారం జిల్లా కలెక్టరేట్ ప్రధాన సమావేశ మందిరంలో జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జరిగాయి ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా లిఅదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) లెనిన్ వత్సల్ టోప్పో , అదనపు కలెక్టర్ రెవెన్యు కె.అనిల్ కుమార్ తో హాజరై సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు అనంతరం మాట్లాడుతూ..సర్దార్ సర్వాయి పాపన్న గొప్ప పోరాట యోధుడని సామాన్య కుటుంబంలో పుట్టి, అతి గొప్ప స్థాయికి ఎదిగిన మహోన్నత వ్యక్తి అని ఆయన ఆశయాలను ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు కేవలం ఒక వ్యక్తి మాత్రమే కాదు శక్తి అని నిరూపించారని అన్నారు నిజాం పాలన పై తిరుగుబాటు చేసి వారి ఆగడాల కు అడ్డుకట్ట వేసేందుకు యుద్ధం చేసి గుణపాఠం చెప్పారన్నారు ఆయన మన ప్రాంతంలో పుట్టడం మన అదృష్టం అన్నారు. ఆయన పోరాటం భావి తరాలకు స్ఫూర్తి గా నిలుస్తుందన్నారు,అందుకే సర్వాయి పాపన్న జయంతి, వర్ధంతి లను



ప్రభుత్వమే నిర్వహిస్తున్నదన్నారు,గౌడ కులస్తులు వృత్తిని ప్రేమిస్తూ...పిల్లలను బాగా చదివించుకోవాలని, మీరు ఉన్నత స్థానాలకు చేరుకోవాలని సమాజంలో అన్ని వర్గాల ప్రజలు బాగుపడితేనే రాష్ట్రం దేశం బాగుపడుతుందని గౌడలకు అభినందనలు! శుభాకాంక్షలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో బి.సి.సంక్షేమ అధికారి నరసింహాస్వామి, స్థానిక ప్రజాప్రతినిధులు గౌడ సంఘాల ప్రతినిధులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు చెందిన శ్రీనివాస్ కు బెస్ట్ ఎంప్లాయ్ అవార్డు

ములుగు జిల్లా ప్రతినిధి ఆగస్టు 18( నిజం న్యూస్) స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏటూరునాగారం లో ఆఫీస్ సబార్డినేట్ గా 13 సంవత్సరాలుగా సేవలందిస్తున్న కోట శ్రీనివాస్ ను ఉత్తమ సేవలందించిన ఉద్యోగిగా గుర్తిస్తూ తెలంగాణ ప్రభుత్వం స్వాతంత్ర దినోత్సవాలను పురస్కరించుకొని ములుగులో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో మంత్రి ధనసరి సీతక్క చేతుల మీదుగా ప్రశంసా పత్రము అందుకోవడం జరిగింది. తేదీ 18-08-2025 న కళాశాల ప్రిన్సిపల్ రేణుక మరియు కళాశాల అధ్యాపక %a% అధ్యాపకేతర బృందము కలిసి బెస్ట్ ఎంప్లాయ్ అవార్డు పొందినందుకు శ్రీనివాసును సన్మానించి ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ సంధానకర్త సిహెచ్ వెంకటయ్య, ఐక్యూఏసీ కోఆర్డినేటర్.



జ్యోతి, కనీస్ ఫాతిమా, రమేష్, జీవవేణి, విజయలక్ష్మి, సురేష్, లక్ష్మి తదితరులైన శేఖర్, శ్రీకాంత్ మరియు భాస్కర్, అధ్యాపకేతర బృందము పాల్గొన్నారు.

Printed, Published and Owned by KAMELLA KANTHAIAH Printed at CHAITHANYA PUBLICATIONS, H.No. 1-132,Sai Baba Theatre Road, Huzurnagar, Dist:Suryapet-508204, Telangana., and Published at H.No. 2-166,Yepala Singaram (V), Huzurnagar (M), Suryapet-508204,Telangana. Editor: KAMELLA KANTHAIAH. RNI. No:TELTEL/2022/83478. Cell:9848581888. Email Id: varshaspurthi@gmail.com.

## కేంద్ర హెూంమంత్రి.. అమిత్ షాను కలిసిన ఎంపీ డీకే.అరుణ



మహబూబ్ నగర్ ఆగస్టు 18, (నిజం చెపుతాం) ఢిల్లీలో మహబూబ్ నగర్ ఎంపీ డీకే అరుణమ్మ బిజీ బిజీ– పార్లమెంట్ వర్షాకాల సమావేశాల్లో పాల్గొంటూనే కేంద్ర మంత్రులతో భేటీ సోమవారం పార్లమెంటులో కేంద్ర హెూం శాఖమంత్రి అమిత్ షాను మర్యాద పూర్వకంగా కలిసిన మహబూబ్ నగర్ ఎంపీ డీకే.అరుణరాష్ట్రంలో తాజా రాజకీయాలు, పలు ఇతర అంశాలపై చర్చ

## వ్యాపార సముదాయాన్ని ప్రారంభించిన జడ్చర్ల మాజీ ఎమ్మెల్యే ఎర్ర శేఖర్



జడ్చర్ల ఆగస్టు 18, (నిజం చెపుతాం) జడ్చర్ల మండలం మరికల్ గ్రామానికి చెందిన జోగు శ్రీకాంత్ గౌడ్ జోగు హరీష్‌లి కలిసి జడ్చర్ల కేంద్రంలోని గౌడ ఫంక్షన్ హాల్ రూటు బంగారు మైసమ్మ గుడి దగ్గర నూతనంగా ఏర్పాటు చేసిన చాయ్ చిచ్చాలి ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిథిగా హాజరై శుభాకాంక్షలు తెలియజేసి పూజ కార్యక్రమం లో పాల్గొని వారికి శుభాకాంక్షలు తెలియజేసిన జడ్చర్ల మాజీ ఎమ్మెల్యే ఎర్ర శేఖర్ఈ సందర్భంగా సముదాయ నిర్వహకులు సభ్యులతో కలిసి జడ్చర్ల మాజీ ఎమ్మెల్యే ఎర్ర శేఖర్‌లిని శాలువా తో సత్కరించారు బిజెపి నాయకులు పట్టణ అధ్యక్షుడు ఎడ్ల అమర్నాథ్ గౌడ్ రాష్ట్ర అధికార ప్రతినిధి జిల్లా మహిళా మధ్య అధ్యక్షురాలు సాహితి రెడ్డి స్థానిక వార్డు కౌన్సిలర్ ఉమా శంకర్ గౌడ్ చైతన్య రమేష్ ఉదయ్ గౌడ్ శీను కృష్ణారెడ్డి మహేష్ తదితరులు పాల్గొన్నారు

## బోదకాలు నివారణకు మందులు పంపిణీ

బయ్యారం:ఆగస్టు.18. (నిజం చెపుతాం)జాతీయ బోదకాలు నివారణ కార్యక్రమంలో భాగంగా సోమవారం మండల కేంద్రంలో బోదకాలు నివారణ మాత్రలు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం.భూలి బోదకాలు నివారణ మాత్రల ఉపయోగాల గురించి ప్రజలకు వివరించారు.ఇంటి పరిసరాల్లో నీటి నిలువ లేకుండా చూసుకోవాలని కోరారు.దోమలు వృద్ధి చెందకుండా చూసుకోవాలని కోరారు.దోమతెరలు వాడాలన్నారు.ముందు జాగ్రత్తగా డీఇసీ,హైవర్ మెక్టిన్,ఆల్బెండజోల్ మాత్రలను మింగటం వల్ల ఈ వ్యాధి రాదన్నారు.ఈ మాత్రల పంపిణీ కార్యక్రమం ఆగస్టు 25వ తేదీ వరకు ఉంటుందని, వైద్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు ఇంటింటికీ తిరిగి ఈ మాత్రలను ఇస్తున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆశవర్కర్ కళావతి తదితరులు పాల్గొన్నారు.



## పాత పెన్షన్ సాధనకై పిఆర్ టియు ఆధ్వర్యంలో చలో హైదరాబాద్

బయ్యారం:ఆగస్టు.18.(నిజం చెపుతాం)పిఆర్ టియు టిఎస్ రాష్ట్ర శాఖ పిలుపు మేరకు పిఆర్ టియు బయ్యారం మండల అధ్యక్షులు మోహన్ నాయక్ ఆధ్వర్యంలో కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీం సిపిఎస్ నూతన పెన్షన్ విధానాన్ని అంతం చేసే గోడ పత్రిక ఆవిష్కరణ కార్యక్రమాన్ని సోమవారం బయ్యారం బాలికల ఉన్నత పాఠశాలలో ఆవిష్కరించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి బయ్యారం మండల అధ్యక్షులు మోహన్ నాయక్ మాట్లాడుతూ సెప్టెంబర్ 1 న హైదరాబాద్ లో ఇందిరా పార్క్ దగ్గర జరిగే సిపిఎస్ అంతం కొరకు మహా ధర్నాకు ఉద్యోగ,ఉపాధ్యాయులు అధిక సంఖ్యలో పాల్గొనాలని,పాత పెన్షన్ విధానం ఓపిఎస్ సాధనే మన లక్ష్యంగా అందరూ కదిలి రావాలని ఈ సందర్భంగా మండల అధ్యక్షులు మోహన్ నాయక్ పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో నీలం




శ్రీనివాస్,గాయత్రి,సుధాకర్,సునీత,టిఎస్ సిపిఎస్ ఈయు అధ్యక్షులు రవీందర్,ప్రధాన కార్యదర్శి దస్తగిరి,ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఘనంగా సర్దార్ సర్వాయి పాపన్న మహారాజ్ జయంతి ఉత్సవాలు

**- సిపిఎం మండల కార్యదర్శి గుండ గాని గుండ గాని మధుసూదన్**



డోర్నకల్ నియోజకవర్గ ఇన్చార్జి మరిపెడ ఆగస్టు 18 నిజం న్యూస్ మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలం గుండెపూడి గ్రామంలో సర్దార్ సర్వాయి పాపన్న మహారాజ్ 375 జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించడం జరిగిందని ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి విలేకరుల సమావేశంలో సిపిఎం మండల కార్యదర్శి గుండాగాని మధుసూదన్ మాట్లాడుతూ, సర్వాయి పాపన్న గౌడ్ ఒక నిరుపేద కుటుంబంలో పుట్టి, బలుగు బలహీన వర్గాల బహుజనుల హక్కుల కోసం పోరాటం ఆయన తెలియజేశారు, ఉమ్మడి వరంగల్ జిల్లాలో ఉన్న రఘునాథపాలెం గ్రామం నుండి మొదలుకొని, తెలంగాణ ఆంధ్రప్రదేశ్ మహారాష్ట్ర కర్ణాటక రాష్ట్రాల వరకు తన సామ్రాజ్యాన్ని విస్తరిస్తూ, పాపన్న గౌడ్ మహారాజు దాదాపు 20 కోటలనూ నిర్మించాలని తెలియజేశారు, 12 మందితో మొదలుపెట్టిన తన సైన్యం ఒక గెరిల్లా సైన్యం లాగా 12,000 మందితో విస్తరింప చేశాడని తెలియజేశారు, సర్వాయి పాపన్న లాంటి రాజుల్ని మనం ఈరోజుల్లో ఎంతో స్ఫూర్తిగా తీసుకోవాలని ఆయన గుర్తు చేశారు, ఈ సమాజంలో ఎంతోమంది పుడుతూ ఉంటారు చనిపోతూ ఉంటారు కానీ పాపన్నలాంటి మహానుభావుల్ని ప్రతి సంవత్సరం మనం ఘనంగా జయంతి వర్ధంతిలను నిర్వహించి పాపనస్ఫూర్తితో నూతన బహుజన సమాజాన్ని నిర్మించాలని చెప్పేసి వారు తెలియజేశారు,ఈ కార్యక్రమంలో కేజీ కేసు మండల నాయకులు రేఖ శ్రీనివాస్ గారు, గౌడ పెద్దలు సుధాకర్ గారు, గ్రామ పెద్ద గౌడ్ బోడపట్ల రవి గారు, కందాల రమేష్, రేఖ వెంకన్న బయ్య పిచ్చయ్య భయ్యా పాపారావు రేఖ నరేష్ సోమ గాని శ్రీనివాస్ గుండ గాని యాదగిరి బోడపట్ల అశోక్, తదితరులు పాల్గొన్నారు

## సర్దార్ సర్వాయి పాపన్న మహారాజు 375 జయంతి ఉత్సవాలు



తొర్రూరు టౌన్ ఆగస్టు 18 (నిజం చెప్పుతాం) తొర్రూరు పట్టణ కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గోపా జిల్లా అధ్యక్షుడు కుర్ర శ్రీనివాస్ గౌడ్, తొర్రూరు గోపా డివిజన్ అధ్యక్షుడు తాళ్లపల్లి రమేష్ గౌడ్ జీఎస్పీఎస్ అధ్యక్షులు దీకొండ శ్రీనివాస్ గౌడ్ కె ఎస్ పి ఎస్ గౌరవ అధ్యక్షులు చామకూరి ఐలయ్య గౌడ్ అధ్యక్షులు నాగపురి అశోక్ గౌడ్ ప్రధాన కార్యదర్శి కుంభం మహేష్ కుమార్ గౌడ్ ఎస్ఎస్పిజి అధ్యక్షులు చీకటి అశోక్ గౌడ్ కంట మహేశ్వర సంఘంలో గౌరవాధ్యక్షులు చీకటి రమేష్ గౌడ్ అధ్యక్షులు నిమ్మల శేఖర్ ప్రధాన కార్యదర్శి ఓం ప్రకాష్ గౌడ్ గౌడ యువజన సంఘం అధ్యక్షులు బొమ్మెర వినోద్ గౌడ్ కార్యదర్శి ప్రవీణ్ గౌడ్, టౌన్ యువజన అధ్యక్షుడు బొమ్మ గాని మనోజ్ గౌడ్, తొర్రూరు పట్టణంలోని నాలుగు సంఘాల గౌరవ సభ్యులు సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొని జయంతి ఉత్సవాలను విజయవంతం చేసిన గౌడ సోదరులందరికీ పేరుపేరునా ధన్యవాదములు.

## సేవకు దక్కిన గౌరవం.. డీపీఆర్వోకు (టి డబల్యు జే)నూతన కార్యవర్గం అభినందనలు



మహబూబాబాద్,టౌన్ రిపోర్టర్, ఆగస్టు, 18 (నిజం న్యూస్) మహబూబాబాద్ జిల్లా సమాచార మరియు పౌరసంబంధాల అధికారి (డీపీఆర్వో) శ్రీ రాజేంద్రప్రసాద్ గారు ప్రతిష్టాత్మక అవార్డును అందుకోవడం పట్ల ట్రైబల్ వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ (టి డబల్యు జే) మహబూబాబాద్ జిల్లా నూతన కార్యవర్గం హర్షం వ్యక్తం చేసిందిసోమవారం, టి డబల్యు జే నూతన జిల్లా అధ్యక్షుడు బానోత్ లక్ష్మణ్ నాయక్ గారి ఆధ్వర్యంలో, నూతన కార్యవర్గ సభ్యులు డీపీఆర్వో గారిని వారి కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా డీపీఆర్వో గారిని శాలువాతో సత్కరించి, పుష్పగుచ్ఛం అందించి హృదయపూర్వక అభినందనలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు మాట్లాడుతూ, “మీ సేవలకు ఈ అవార్డు సరైన గుర్తింపు. మీరు మీడియా మిత్రులకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ, మాకు అందిస్తున్న సహకారం అభినందనీయం” అని కొనియాడారు. అనంతరం డీపీఆర్వో( టి డబల్యు జే ఏ )నూతన కార్యవర్గానికి కృతజ్ఞతలు తెలిపి, తన విధి నిర్వహణలో జర్నలిస్టుల పాత్ర కీలకమని అన్నారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు తాటి సుదర్శన్, జిల్లా గౌరవ అధ్యక్షులు వెంకటేష్ వాసం, జిల్లా కార్యనిర్వాహక అధ్యక్షుడు గుగులోత్ మహేందర్ నాయక్, జిల్లా ఉపాధ్యక్షుడు గూగుల్ శ్రీనివాస నాయక్, జిల్లా కోశాధికారి బాలునాయక్,జిల్లా సోషల్ మీడియా కోఆర్డినేటర్ తేజావత్ శ్రీనివాస్ నాయక్, మహబూబాబాద్ డివిజన్ అధ్యక్షులు భూక్య మోహన్ నాయక్, శాంతి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## తొర్రూరులో ఘనంగా జరిగిన ఝాన్సి రాజేందర్ రెడ్డి జన్మదిన వేడుకలు

**- హాజరైన ఎమ్మెల్యే యశస్విని రెడ్డి , టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ ఝాన్సి రాజేందర్ రెడ్డి ..**



తొర్రూరు టౌన్ ఆగస్టు 18(నిజం చెప్పుతాం)టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ శ్రీమతి ఝాన్సి రాజేందర్ రెడ్డి జన్మదినం పురస్కరించుకొని తొర్రూరు పట్టణ కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో పట్టణ కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో ఘనంగా వేడుకలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాలకుర్తి శాసన సభ్యురాలు యశస్విని రెడ్డి , టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ ఝాన్సి రాజేందర్ రెడ్డి పాల్గొన్నారు. అనంతరం కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలతో కలిసి కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలను ఘనంగా ప్రారంభించారు.పార్టీ కార్యాలయం శుభాకాంక్షల బ్యానర్లు, పూలదండలతో కళకళలాడింది. పట్టణ కాంగ్రెస్ శ్రేణులు పెద్ద సంఖ్యలో హాజరై, పూలమాలలు వేసి, ఝాన్సి రెడ్డి కి శుభాకాంక్షలు తెలియజేస్తూ వేడుకలకు మరింత ఉత్సాహాన్ని తెచ్చారు..ఈ సందర్భంగా లిమఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ.. ఝాన్సి రాజేందర్ రెడ్డి ప్రజల కోసం ఎల్లప్పుడూ అహర్నిశలు కృషి చేస్తున్నారు. పార్టీ బలోపేతం, ప్రజా సమస్యల పరిష్కారం, అభివృద్ధి కార్యక్రమాల్లో ఆమె చూపుతున్న పట్టుదల అందరికీ ఆదర్శం. ఇలాంటి నాయకురాలు కాంగ్రెస్ పార్టీకి ఉండటం గర్వకారణం అని పేర్కొన్నారు..అలాగే టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ ఝాన్సి రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ. ప్రజలు, కార్యకర్తలు చూపిస్తున్న ప్రేమాభిమానాలు నన్ను మరింత కర్తవ్యబద్ధురాలిని చేస్తున్నాయి. ఈ ఆశీస్సులు, శ్రద్ధే నాకు బలమై, ప్రజాసేవలో మరింత కృషి చేయడానికి ప్రేరణనిస్తాయి” అని తెలిపారు.కార్యక్రమం అనంతరం పార్టీ నాయకులు, కార్యకర్తలు ఒకరినొకరు శుభాకాంక్షలు తెలుపుకొని, అన్నదానం కార్యక్రమం కూడా నిర్వహించారు.ఈ వేడుకల్లో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు, మండల నాయకులు, మహిళా నాయకులు, యువజన నాయకులు, పెద్ద సంఖ్యలో కార్యకర్తలు పాల్గొని జన్మదినోత్సవాన్ని విజయవంతం చేశారు..

## నర్సంపేటలో ఘనంగా రెయిన్బో మ్యూజిక్ స్టూడియో ప్రారంభం





18 ఆగస్టు 2025 (నిజం చెపుతాం ):నర్సంపేట పట్టణంలోని పాఖల్ రోడ్, ఎస్‌బిఐ బ్యాంకు ఎదురుగా ఉన్న శ్రీరామ నిలయం వద్ద రెయిన్బో మ్యూజిక్ స్టూడియోను ఘనంగా ప్రారంభించారు.ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ప్రముఖ మ్యూజిక్ డైరెక్టర్ నరేష్ నానీ మరియు సుమన్ కలిసి స్టూడియోను ఆవిష్కరించారుఈ సందర్భంగా వారు మాట్లాడుతూ %–%“గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న ప్రతిభావంతులైన కళాకారులు ఈ స్టూడియోను సద్వినియోగం చేసుకోవాలి. తమ ప్రతిభను మరింత ముందుకు తీసుకెళ్లేందుకు రెయిన్బో స్టూడియో ఒక గొప్ప వేదికగా నిలుస్తుంది” అని అన్నారు.ప్రారంభోత్సవంలో పలువురు యువ కళాకారులు సంగీతాభిమానులు పాల్గొని వేడుకను విజయవంతం చేశారు.

## వ్యవసాయ కార్మికులకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కై దశలవారి పోరాటం.



తొర్రూరు ఆగస్టు 18(నిజం చెప్పుతాం) తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా వ్యవసాయ కూలీలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసాను వెంటనే అందించకుంటే పోరాటం ఉధృతం చేస్తామని అఖిలభారత ప్రగతిశీల వ్యవసాయ కార్మిక సంఘం మహబూబాబాద్( ఏఐపికే ఎమ్మెస్ )జిల్లా కార్యదర్శముంజంపల్లి వీరన్న అన్నారు. మండలంలోని మటెడ్, పోలేపల్లి, పట్టేపురం గ్రామంలో గ్రామపంచాయతీ వద్ద వ్యవసాయ కార్మికులతో పంచాయతీ కార్యదర్శి లకు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలలో వ్యవసాయ కూలీలకు సరైన ఉపాధి దొరకక అనేక అవస్థలు పడుతున్నారని ఆవేదనంగా వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయ కార్మికులను గుర్తించి యుద్ధ ప్రాతిపదికన వారికి ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం సహాయం చేయాలని వారు డిమాండ్ చేశారు.అఖిల భారత వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా ఆగస్టు 1 నుండి గ్రామ,మండల,డివిజన్,జిల్లా రాష్ట్ర స్థాయి ఆందోళన కార్యక్రమాలను పిలుపు లో భాగంగా నేడు ఈ కార్యక్రమం నిర్వహించారు.రాష్ట్ర ప్రభుత్వం 420 హామీలు ఇచ్చి వాటి అమలుకు నిధులు లేవని రాష్ట్ర ముఖ్యమంత్రి బహిరంగంగా చెప్పటం స్థాయిని దిగజార్చుకోవటమేనని వారు ఆరోపించారు. గ్రామీణ ప్రాంతాలలో ఉపాధి కరవై పట్టణాలకు వలస పోతున్న వ్యవసాయ కూలీలకు సమగ్ర వేతన చట్టాన్ని రూపొందించి ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం స్పందించకపోతే వ్యవసాయ కూలీలతో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాన్ని తీవ్రతను చేస్తామని వారు హెచ్చరించారు. ఇక ఈ కార్యక్రమంలో సంఘం గజ్జి యాకయ్య, వెంకన్న సత్తయ్య రాములు వెంకటమ్మ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు..

# తొర్రూరు మం వెలికట్ట హైస్కులు లో 2024-2025 సం10 క్లాస్ లో ఉత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థిని

**- ఇన్చార్జి హెచ్ఎం జేవి రామ్**

తొర్రూరు ఆగస్టు 18(నిజం చెప్పుతాం) తొర్రూర్ మండలం వెలికట్టే సర్ధార్ సర్వాయి పాపన్న 375 వ జన్మదిన సందర్భంగా సోమవారం ఇంచార్జ్ హెచ్ఎం, జె వి రామ్ ఉపాధ్యాయుల తో కల్సి సామాజిక కార్యకర్త ఆనపురపు వెంకన్నగౌడ్ గ్రామానికి చెందిన భూపతి అనిత తండ్రి కోటేష్ 10 %ష్ట్ర% క్లాస్ పరీక్షలో 515 మార్కులు సాధించినందున 2116 రూ ప్రథమ. వనమాల సింధు తండ్రి శ్రీనివాస్ కు 497 మార్కులు సాధించిన ద్వితీయ బహుమతి 1116 రూ లు అందచేయడం జరిగినది ఇలాంటి ఆర్థిక ప్రొచ్చహోక బహుమతులు గత 20 సం నుండి అందచేయడం జరుగుతున్నది మం వెలికట్ట హైస్కులును ఇంటిగ్రెటెడ్ స్కులుగా ప్రభుత్వం మారుస్తే



ఎంతో బాగుంటది స్టైన్ పెరిగి అభివృద్ధి చెందుతుంది అని ఆశిశిస్తున్నాము ఉపాధ్యాయు లు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# తెలంగాణ గిరిజన సంక్షేమ గురుకుల బాలుర పాఠశాల - జూనియర్ కళాశాల నందు పోలీస్ అవగాహన సదస్సు

**- సోషల్ మీడియాకు దూరంగా ఉంటూ విద్యార్థి దశ నుండి ఉన్నత లక్ష్యాలను ఏర్పాటు చేసుకోవాలి.**
**- ఏ సమస్య ఉన్నా నిర్భయంగా ఫిర్యాదు చేయండి.**

డోర్నకల్ నియోజకవర్గ ఇన్చార్జి మరిపెడ ఆగస్టు 18 నిజం న్యూస్ మహబూబాబాద్ జిల్లా ఎస్పీ శ్రీ సుధీర్ రాంనాథ్ కేకన్ ఆదేశానుసారంగా మహిళల, విద్యార్థినిల భద్రతకు సంబంధించి ఏ సమస్య ఉన్న నిర్భయంగా షీ టీం ను లేదా పోలీసులను సంప్రదించాలని షీ టీం ఎస్సై సునంద మరియు మరిపెడ బంగ్లా పోలీస్ స్టేషన్ సెకండ్ ఎస్ఐ కోటేశ్వరరావు గారు సంయుక్తంగా పోలీస్ కళాబృందంతో కలిసి అవగాహన కార్యక్రమం నిర్వహించినారు. మహబూబాబాద్ జిల్లా మరిపెడ బంగ్లా లోని తెలంగాణ గిరిజన సంక్షేమం గురుకుల బాలుర పాఠశాల అండ్ కళాశాల నందు జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమంలో షీ టీమ్ ఎస్ఐ సునందగారు మాట్లాడుతూవిద్యార్థులకు మహిళా రక్షణ షీ టీమ్స్ , ఈవ్ టీజింగ్, సైబర్ క్రైమ్స్, భరోసా, హ్యూమన్ ట్రాఫికింగ్ మూఢనమ్మకాలు మరియు బాల్య వివాహాలు మైనర్ డ్రైవింగ్ ఇతర అంశాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ విద్యార్థులు సోషల్ మీడియాకు దూరంగా ఉంటూ, ఉన్నత లక్ష్యాలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. మహిళలు చిన్నపిల్లల రక్షణ విషయంలో పోలీస్ శాఖ పటిష్టమైన చర్యలు చేపట్టడం జరిగిందని,ఆకతాయిల వేధింపుల నుండి మహిళల రక్షణకు పోలీస్ శాఖ అధిక ప్రాధాన్యత ఇస్తుందన్నారు. జిల్లావ్యాప్తంగా షీ టీమ్స్ ఆధ్వర్యంలో విద్యార్థినీ విద్యార్థులకు, మహిళలకు అవగాహన కల్పిస్తూ నిరంతరం వారికి అందుబాటులో ఉంటాయని సూచించారు. మహిళలను, యువతులను వేధింపులకు గురి చేస్తే కఠిన చర్యలు తప్పవని మైనర్ బాలికలపై ఎవరైనా అఘాయిత్యాలకు పాల్పడితే ఫోక్సో యాక్ట్ కింద కేసులు నమోదు చేయడం జరుగుతుందని హెచ్చరించారు.మహిళలు యువతులు ఎలాంటి సమస్య ఉన్న నిర్భయంగా షీ టీమ్స్ లేదా పోలీసు వారిని సంప్రదించాలని కోరారు. వేధింపులపై నేరుగా సంప్రదించలేనివారు షి టీం నెంబర్ 871 2656 935 కు లేదా డయల్ 100 కు సమాచారం అందించాలని సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామన్నారు. విద్యార్థినీ విద్యార్థులు సోషల్ మీడియాకు దూరంగా ఉండాలని, ప్రస్తుతం మహిళలపై వేధింపులు అగైత్యాలు, ఆర్థిక నేరాలు సోషల్ మీడియా వేదికగా ఎక్కువగా జరుగుతున్నాయి అన్నారు.విద్యార్థులు విద్యార్థి దశ నుండే ఉన్నత లక్ష్యాలు ఏర్పాటు చేసుకుని క్రమశిక్షణ పట్టుదల ఓపికతో కష్టపడితే గొప్ప విజయాలు సాధ్యమవుతాయని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మరిపెడ బంగ్లా పోలీస్ స్టేషన్ ఏఎస్ఐ మహేందర్ , మరియు హెడ్ కానిస్టేబుల్ ఉమామహేశ్వరరావు గారు మరియు పోలీస్ స్టాఫ్ జి శ్రీనివాస్, రాజశేఖర్,మహబూబాబాద్ పోలీస్ కళాజాత బృందం సభ్యులు సతీష్ కుమార్, తరుపతి,వృద్ధిరాజ్, షీ టీం సిబ్బంది అరుణ పార్వతి రమేష్ సౌభాగ్య,భరోసా లీగల్ అడ్వైజర్ సాహిత్య ,హ్యాండ్ టు యు మెన్ రాప్పింగ్ యూనిట్ ఉమెన్ కానిస్టేబుల్ సుప్రజ, తెలంగాణ గిరిజన సంక్షేమ గురుకుల బాలుర పాఠశాల మరియు కళాశాల ప్రిన్సిపల్ మాలోత్ సోమాజి గారు అధ్యాపక బృందం మరియు 500 మంది విద్యార్థులు పాల్గొన్నారు.



# ఇల్లు కూలిపోయేటట్లు ఉంది మాకు రక్షణ కల్పించండి

**- ఇందిరమ్మ ఇల్లు ఇచ్చి ఆదుకోవాలి**
**దివ్యాంగురాలు రజిత**

గూడూరు ప్రతినిధి ఆగస్టు 18 నిజం చెబుతాం గూడూరు మండలం రంగంపేట గ్రామపంచాయతీ పరిధిలోని రాష్ట్రంలో కురుస్తున్న వర్షాలకు ఇంట్లో నీరు చేరి గోడ కూలి నిరాశ్రయులైన కుటుంబం మమ్ములను ఆదుకోవాలి అంటూ అధికారులను వేడుకుంటున్న దివ్యాంగురాలు రజిత ఇల్లు కూలిపోయేటట్లు ఉన్నది మాకు రక్షణ కల్పించండి ఇందిరమ్మ ఇండ్లు ఇచ్చి ఆదుకోవాలి ఇంట్లో నీరు చేరి అవస్థలు పడుతున్న వంగ బలమ్మ వెంగంపేట గ్రామంలో ఇంట్లో గోడ కూలి నిరాశ్రయులైన కుటుంబం వెంటనే ప్రభుత్వం ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేసి ఆదుకోవాలని వేగంపేట ప్రజలు కోరుతున్నారు





# సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ముందస్తు పకడ్బందీ చర్యలు తీసుకోవాలి


**- ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రిని ఆకస్మికంగా తనిఖీ చేసిన :: జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్,**



మహబూబాబాద్,టౌన్ రిపోర్టర్, ఆగస్టు, 18(నిజం న్యూస్)సోమవారం జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్, పట్టణంలోని ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రిని ఆకస్మికంగా తనిఖీ చేశారు,ఈ సందర్భంగా ఆయన చికిత్స పొందుతున్న పేషెంట్లతో స్వయంగా మాట్లాడి అందుతున్న వైద్య సేవల గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు,ప్రస్తుతం సీజనల్ వ్యాధులు, డెంగ్యూ, మలేరియా, టైఫాయిడ్, చికెన్ గున్యా, విష జ్వరాలు, తదితర సీజనల్ వ్యాధులు వచ్చే అవకాశం ఉన్నందున అందుకు తగిన విధంగా వైద్య సేవలు అందించాలని, ప్రధాన ఆస్పత్రిలోని పరిసరాలను నిత్యం పరిశుభ్రంగా ఉంచుకోవాలని, పేషెంట్లకు డైట్ మెనూ ప్రకారం రుచికరమైన ఆహారాన్ని అందించాలని సూచించారు, విభాగాల వారీగా షెడ్యూల్ ప్రకారం వైద్య సేవలు అందించాలని సూచించారు, ఆస్పత్రిలో అత్యవసర సేవలతో పాటు కావలసిన మందులు సిద్ధంగా ఉంచుకోవాలని, డిజిసిఈ సేవలు ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు,జిల్లా వ్యాప్తంగా అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, కమ్యూనిటీ హెల్త్ సెంటర్స్, సబ్ సెంటర్స్ వారిగా వైద్య సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని క్షేత్రస్థాయిలో విష జ్వరాలు ప్రబలకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని పంచాయతీరాజ్, మున్సిపల్, అన్ని విభాగాల సిబ్బంది సమన్వయంతో పనిచేయాలని సూచించారు,అవసరం ఉన్నచోట వైద్య శిబిరాలు నిర్వహించాలన్నారు,ఈ తనిఖీల్లో కలెక్టర్ వెంట ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీనివాస్, రెసిడెంట్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ జగదీష్, ఉన్నారు.

# యూరియా సరఫరా పై కలెక్టర్లు ప్రత్యేక దృష్టి సారించాలి





రామగుండం ఆగస్టు 18, (నిజం న్యూస్) రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్,చేనేత జౌళి శాఖ మంత్రి వర్యులు తుమ్మల నాగేశ్వర రావు. రైతుల సంక్షేమానికి ప్రజా ప్రభుత్వం లక్షా 13 వేల కోట్ల వ్యయంవానాకాలం పంట సాగుకు అవసరమైన యూరియా రైతులకు చేరేలా,కలెక్టర్లు ప్రత్యేక దృష్టి సారించి చర్యలు తీసుకోవాలని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్,చేనేత జౌళి శాఖ మంత్రి వర్యులు తుమ్మల నాగేశ్వర రావు అన్నారు.సోమవారం మంత్రి తుమ్మల నాగేశ్వర రావు హైదరాబాద్ సచివాలయం నుంచి ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి కే.రామ కృష్ణ రావు తో కలిసి యూరియా,ఎరువుల లభ్యత పై అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా, సమీక్షించారు.ఈ వీడియో కాన్ఫరెన్స్ లో సమీకృత జిల్లా కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ,మే చివరి వారంలో వర్షాలు ప్రారంభం కావడం,జూలై,ఆగస్టు నెలలో మంచి వర్షాలు కురువడం వల్ల రాష్ట్రంలో వరి,పత్తి, మిర్చి,పప్పు దినుసులు వంటి అనేక రకాల పంటలు రైతులు ఒకేసారి సాగు చేయడం,మన రాష్ట్రానికి కేటాయించిన యూరియా స్టాక్ సరఫరాలో కేంద్ర ప్రభుత్వ వైఫల్యం వంటి వివిధ కారణాల వల్ల కొంత యూరియా సమస్య ఉందని అన్నారు. చైనా,జర్మనీ,ఇరాన్, యుమాన్ వంటి పలు దేశాల నుంచి రావాల్సిన యూరియా సరఫరా కావడం లేదని అన్నారు.ఏప్రిల్ నెల నుంచి కేటాయింపుల మేరకు రాష్ట్రానికి యూరియా సరఫరా కాలేదని,మొత్తం మూడు లక్షల మెట్రిక్ టన్నుల తక్కువ సరఫరా జరిగిందని మంత్రి తెలిపారు. మన దగ్గర గతంలో ఉన్న 2 లక్షల మెట్రిక్ టన్నుల స్టాక్ తో రైతులకు ఇప్పటి వరకు కొంత మేర సరఫరా చేసామని అన్నారు. రుణ మాఫీ,రైతు భరోసా,సన్న వడ్లకు బోనస్,ఉచిత కరెంట్,రైతు బీమా,ధాన్యం కొనుగోలు వంటి అనేక రైతు సంక్షేమ కార్యక్రమాలకు ప్రభుత్వం ఇప్పటివరకు లక్షా 13 వేల కోట్లు ఖర్చు చేసిందని,యూరియా కోసం రైతులు గంటల సమయం లైన్ లో నిలబడటం వల్ల కొంత అసంతృప్తి చెందుతున్నారని మంత్రి తెలిపారు. రాబోయే 45 రోజుల పాటు యూరియా సరఫరా పై కలెక్టర్లు ప్రత్యేక దృష్టి పెట్టాలని అన్నారు.మండల స్థాయిలో స్టాక్ వివరాలు మానిటరింగ్ చేయాలని,ఎక్కడ అవసరం ఉంటే అక్కడికి యూరియా తరలించాలని అన్నారు. ప్రస్తుతం ప్రైవేటు డీలర్ల వద్ద 35 వేల మెట్రిక్ టన్నుల యూరియా స్టాక్ అందుబాటులో ఉందని,అది సక్రమంగా విక్రయం జరగాలని అన్నారు.ప్రస్తుతం ఉన్న స్టాక్ పూర్తి స్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని,పరిశ్రమలకు యూరియా డైవర్ట్ కావడానికి వీలు లేదని, రైతులు అధికంగా స్టాక్ పెట్టుకోవద్దని, అవసరం మేరకే కొనుగోలు చేసేలా అవగాహన కల్పించాలని అన్నారు.జిల్లాలో ఎరువులు, యూరియా లభ్యత, సరఫరా పై రైతులకు స్పష్టమైన సమాచారం అందించాలని అన్నారు.జిల్లాలో యూరియా కోసం అనవసరంగా రైతులు లైన్ లో నిలబడకుండా ఎప్పుడు సరఫరా చేస్తామనే అంశం స్పష్టంగా తెలియజేయాలని అన్నారు.ఆదిలాబాద్, సూర్యాపేట,నిజామాబాద్, నారాయణ పేట వంటి సరిహద్దు జిల్లాలో ఇతర రాష్ట్రాల రైతులకు యూరియా అమ్మకుండా చూడాలని,మన స్టాక్ బ్లాక్ మార్కెట్ కాకుండా బోర్డర్ చెక్ పోస్ట్ ఏర్పాటు చేయాలని అన్నారు.ఈ సమావేశంలో.. డి.సి.పి.కరుణాకర్,జిల్లా వ్యవసాయ శాఖ అధికారి బి.శ్రీనివాస్,జిల్లా సహకార అధికారి శ్రీమాల,సంబంధిత అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

# ప్రాథమిక ఆరోగ్య కేంద్రంపై ఆకస్మిక తనిఖీ

**- విద్యార్థులకు ఆల్బెండజోల్ మాత్రల పంపిణీ**

నర్సంపేట నియోజకవర్గ ఇంచార్జి ఆగస్టు 18(నిజం న్యూస్)నర్సంపేట నియోజకవర్గ పరిధిలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని డి.ఎం.హెచ్.ఓ డా. ప్రకాష్ ఈరోజు ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఆయన మాట్లాడుతూ "సీజనల్ వ్యాధుల పట్ల జాగ్రత్తగా ఉండాలి. అన్ని జాతీయ ఆరోగ్య కార్యక్రమాలు, వ్యాధి నిరోధక టీకాలు, గర్భిణీ స్త్రీల నమోదు, ప్రభుత్వాసుపత్రుల్లో ప్రసవాలు తప్పనిసరిగా జరగేటట్లు చర్యలు తీసుకోవాలి" అని వైద్య సిబ్బందిని ఆదేశించారు.తర్వాత పజీనేపల్లి మహాత్మ జ్యోతిబా పూలే రెసిడెన్షియల్ స్కూల్లో జాతీయ నులి పురుగుల దినోత్సవం సందర్భంగా విద్యార్థులకు ఆల్బెండజోల్ మాత్రలు పంపిణీ చేశారు. "1 సంవత్సరం నుండి 19 సంవత్సరాల వయస్సు వరకు ఉన్న విద్యార్థులు తప్పనిసరిగా సంవత్సరానికి రెండు సార్లు ఆల్బెండజోల్ మాత్రలు మింగాలి. లేకపోతే కడుపునొప్పి, వాంతులు, రక్తహీనత, బలహీనత, బరువు తగ్గడం వంటి సమస్యలు వస్తాయి. ఇవి చదువులో ఆటంకం కలిగిస్తాయి" అని డా. ప్రకాష్ వివరించారుఅదే విధంగా విద్యార్థులకు పరిశుభ్రతపై అవగాహన కల్పిస్తూ శుభ్రమైన నీరు త్రాగాలితినే ముందు చేతులు కడుక్కోవాలిబాత్రూం తర్వాత తప్పనిసరిగా సబ్బుతో చేతులు శుభ్రం చేసుకోవాలని సూచించారు.కిషోర రక్ష ప్రోగ్రాం సమీక్ష గత



నాలుగు రోజులుగా స్కూల్లో జరుగుతున్న కిషోర రక్ష ప్రోగ్రాంను కూడా ఆయన సమీక్షించారు. విద్యార్థుల ఆరోగ్య సంరక్షణ, రక్తహీనత నివారణ, మెరుగైన ఉత్తీర్ణత లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ ప్రత్యేకంగా రూపొందించారని తెలిపారు. మూడు నెలల తర్వాత మళ్లీ వైద్యపరీక్షలు నిర్వహిస్తామని చెప్పారుకార్యక్రమంలో పాల్గొన్నవారుడాక్టర్ కల్పన, డాక్టర్ సునీత, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ రాజయ్య, ఆర్ బి ఎస్ కే ఫార్మసీ ఆఫీసర్ అన్నపూర్ణ, దివ్య, ల్యాబ్ టెక్నీషియన్ సతీష్, హెల్త్ అసిస్టెంట్లు గొడిశాల భాస్కర్, జ్యోతి, ఆశా జ్యోతి, స్కూల్ ప్రిన్సిపల్ జయశ్రీ, స్కూల్ ఫార్మసీ ఆఫీసర్ శిరీష తదితరులు పాల్గొన్నారు

# ములుగు జిల్లాలో భారీవర్షం

ములుగు జిల్లా ప్రతినిధి ఆగస్టు 18 (నిజం న్యూస్) ములుగు జిల్లాలో భారీ వర్షాలు ఏటూర్ నాగారం కన్నాయిగూడెం వాజేడు వెంకటాపురం మండల లో భారీ వర్షాలు దృష్ట్యా పాఠశాలలకు సెలవు ప్రకటించారు మంగపేట మండలంలో వర్షపాతం 190 మిల్లీ మీటర్లుగా నమోదైంది. 12 గంటలుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న కుంభవృష్టికి మండల కేంద్రంలోని రైతు వేదిక, తహశీల్దార్ కార్యాలయం, మండల విద్యాశాఖ కార్యాలయం, ప్రభుత్వ ఆసుపత్రి, వెటర్నరీ దవాఖాన, ఫారెస్ట్ రేంజ్ కార్యాలయం, గ్రామపంచాయతీ కార్యాలయాలు నీట మునిగాయి. గౌరారం వాగు గోదావరి పోటు ముంపు ప్రాంతాలైన పొదుర్రు, వద్దెర కాలనీలలోకి వరద నీరు ఇళ్లలోకి చొరబడి ప్రజలు నిరాశ్రయులయ్యారు. వరద సహాయక చర్యలు చేపట్టేందుకు సైతం వీలు లేకుండా కురుస్తున్న భారీ వర్షంతో అధికారులు చేతులుడిగి పోయారు.పరిస్థితిని మంత్రి సీతక్క, జిల్లా కలెక్టర్ దివాకరలకు వివరిస్తున్నట్లు తహశీల్దార్ తోట రవీందర్, ఎస్సై తిరుపతి వెంకటరంగ సూరి, ఎంపీడీవో భద్రులు తెలిపారు. ముంపు ప్రాంతాల ప్రజలకు సురక్షిత ప్రాంతాలకు తరలించేందుకు రిహాబిలిటేషన్ సెంటర్లను సిద్ధం చేసి పంచాయితీ కార్యదర్శులను అప్రమత్తం చేసినట్లు తెలిపారు. గోదావరి, గౌరారం వాగులు ఉధృతంగా ప్రవహిస్తుండడంతో





ముంపు ప్రాంతాలైన మంగపేట, చుంచుపల్లి, రమణక్కపేట, రాజుపేట, వాడగూడెం, అకినేపల్లి మల్లారంలోని ప్రజలను అప్రమత్తం చేసినట్లు తెలిపారు. అవసరమైతే ఎన్డీఆర్ఎఫ్ బృందాలను సైతం రంగంలోకి దింపేందుకు సిద్ధంగా ఉన్నామని, ప్రజలు అవసరమైతే తప్ప ఇళ్ల నుంచి బయటకు రావద్దని తహశీల్దార్ తోట రవీందర్, ఎస్సై తిరుపతి వెంకటరంగ సూరి, ఎంపీడీవో భద్రులు హెచ్చరించారు.

# గుంతలను పూడిపించిన చైర్మన్

జడ్చర్ల ఆగస్టు 18, (నిజం చెబుతాం) పోస్ట్ ఆఫీస్ ముందు వర్షాల కారణంగా గుంతలు ఎక్కువగా ఉండటంతో వర్షపు నీరు నిలువ ఉండటంతో అండర్ బ్రిడ్జి నుంచి వెళ్లే వాహనదారులు గుంతలో పడి గాయాలవడంతో అటు నుంచి వెళు



తున్న చైర్మన్ కోనేటి పుష్పలత నరసింహులు వెట్ మిక్స్ లారీ తెప్పించి గుంతలను పూడ్చడంతో అటు నుంచి వెళ్లే వాహన దారులు హర్షం వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో ఆనంద్ బాలు ఆఫీస్ సిబ్బంది బాసిత్ తదితరులు పాల్గొన్నారు

# ముఖ్యమంత్రి సహాయ నిధి - నిరుపేదలకు వరం



ంనర్సంపేట నియోజకవర్గ ఇంచార్జి ఆగష్టు 18(నిజం న్యూస్) చెన్నారావుపేట మండలంలోని బోడా మాణిక్యం తండాలో ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కుల పంపిణీ కార్యక్రమం జరిగింది. గ్రామ కాంగ్రెస్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో గ్రామ అధ్యక్షుడు నర్సు నాయక్, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు కలిసి బాధిత కుటుంబానికి చెక్కును అందజేశారు.మాణిక్యం తండాకు చెందిన బోడా ఈర్యా నాయక్ అనారోగ్యానికి గురై ప్రైవేట్ హాస్పిటల్‌లో చికిత్స పొందిన సందర్భంలో, ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి గారి సహకారంతో సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా రూ.10,000 చెక్కు మంజూరు చేయబడింది.ఈ కార్యక్రమంలో ఎస్టీ సెల్ మండల అధ్యక్షుడు వీరన్న నాయక్, సుమన్ నాయక్, నర్సింహ, రాజు నర్సింగ్, బొజ్జ, నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

# తొలి బహుజన రాజ్య స్థాపకుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్

**- బీసీ సమాజ్ రాష్ట్ర కార్యదర్శి మరియు ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా అధ్యక్షుడు మోడల శ్రీనివాస్ సాగర్**



జడ్చర్ల ఆగస్టు 18, (నిజం చెపుతాం)అందరూ ఏకమై పోరాడితేనే రాజ్యాధికారం సాధించవచ్చని నిరూపించిన సామాన్యుడు, గొప్ప బహుజన విప్లవకారుడు,ధీరుడు సర్వాయి పాపన్న గౌడ్ అని బీసీ సమాజ్ రాష్ట్ర కార్యదర్శి మోడల శ్రీనివాస్ సాగర్ అన్నారు.సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి సందర్భంగా మహబూబ్ నగర్ పట్టణంలోని పద్మావతి కాలనీ గ్రీన్ బెల్ట్ లో ఉన్న సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దాదాపు 350 ఏండ్ల కిందనే బహుజనుల కోసం కృషి చేసాడని, 17వ శతాబ్దంలోనే సొంత సైన్యంతో ముందుకెళ్లి సంక్షేమ బాధ్యత తీసుకొని తొలి బహుజన రాజ్య స్థాపన చేసిన గొప్ప వీరుడు అని ఆయన అన్నారుజమీందార్లు, జాగీర్దాల అరాచకాలను సహించలేక కడుపు మండి కత్తి పట్టిన వీరుడు పాపన్న గౌడ్ అని బహుజన కులాలను ఏకం చేసి గెరిల్లా సైన్యాన్ని తయారు చేసుకొని నిజాం పాలకులకు,భూస్వాములకు వ్యతిరేకంగా పోరాడి బహుజనుల అభ్యున్నతికి కోసం కృషి చేశారని శ్రీనివాస్ సాగర్ అన్నారు.ఈ కార్యక్రమంలో పద్మశాలి సంఘం రాష్ట్రఉపాధ్యక్షుడు సారంగి లక్ష్మీకాంత్, కుమ్మరి సంఘం జిల్లా అధ్యక్షుడు బుగ్గన్న, రజక సంఘం జిల్లా అధ్యక్షుడు పురుషోత్తం, నాయి బ్రాహ్మణ సంఘం పట్టణ అధ్యక్షుడు అశ్విని సత్యం, బిసి జర్నలిస్టు సంఘం ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు ఆశన్న ముదిరాజ్ పాల్గొన్నారు..

# ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం




జయశంకర్ భూపాలపల్లి (నిజం చెపుతాం) ఆగస్టు 18: జయయశంకర్ భూపాలపల్లి జిల్లా భూపాలపల్లి మండలం గొర్లవీడు గ్రామ ఉన్నత పాఠశాలలో 2004- 2005 సంవత్సరంలో పదవ తరగతి చదివిన పూర్వ విద్యార్థులు తేదీ 17-8-2025 ఆదివారం రోజున ఆత్మీయ సమ్మేళనం పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గురువులతో పాటు విద్యార్థులు అప్పటి తీపి జ్ఞాపకాలను నెమరు వేసుకొని ఆత్మీయంగా ఒకరినొకరు పలకరించుకున్నారు. ఈ సందర్భంగా అప్పటి హెడ్మాస్టర్ రాజయ్య మరియు ఉపాధ్యాయులు అనిల్ కుమార్, శేఖరయ్య, సతీష్ , రమేష్ బాబు, పిఈటి బాబు లను పూర్వ విద్యార్థులు శాలువలు, పూలమాలలతో సన్మానించి మెమెంటోలను అందజేశారు. ఈ కార్యక్రమంలో జడ్పీఎస్ఎస్ గొర్లవీడులో 2004 -2005 సంవత్సరంలో గొర్లవీడు గ్రామం మరియు చుట్టుపక్క గ్రామాలైన ఆన్ సాన్ పల్లి, నేరేడుపల్లి, వజీనపల్లి, గుడాడుపల్లి మరియు కొంపల్లి గ్రామాలకు చెందిన పదవ తరగతి పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రీ ప్రైమరీ, పీఎం శ్రీ విద్యను అంగన్వాడి కేంద్రాలకె అప్పగించాలి

**- ఐ సి డి ఎస్ ను బలోపేతం చేయాలి.**
**- సిఐటియు జిల్లా అధ్యక్షులు ఆకుల రాజు యూనియన్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు సంపూర్ణ స్నేహ బిందు డిమాండ్.**
**- కలెక్టర్ కార్యాలయం ముందు వర్షంలో అంగన్వాడీల భారీ ధర్నా.**



మహబూబాబాద్, టౌన్ రిపోర్టర్, ఆగస్టు,18 (నిజం న్యూస్)ప్రీ ప్రైమరీ, పీఎం శ్రీ విద్యను అంగన్వాడీ కేంద్రాలకే అప్పగించాలని, విద్యాబోధన బాధ్యతను అంగన్వాడీ టీచర్స్ హెల్పర్స్ కు ఇవ్వాలని, ఐసిడిఎస్ ను బలోపేతం చేయాలని సిఐటియు జిల్లా అధ్యక్షులు ఆకుల రాజు, తెలంగాణ అంగన్వాడి టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ సిఐటియు జిల్లా అధ్యక్ష కార్యదర్శులు బెస్త సంపూర్ణ, ధారా స్నేహ బిందు లు డిమాండ్ చేశారు. యూనియన్ రాష్ట్ర వ్యాప్త పిలుపులో భాగంగా సోమవారం స్థానిక కలెక్టర్ కార్యాలయం ముందు వర్షాన్ని సైతం లెక్కచేయకుండా భారీ ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కార్యాలయంలో సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ఐసిడిఎస్ను, విద్యారంగాన్ని నిర్వీర్యం చేయడం కోసం నూతన జాతీయ విద్యా విధానాన్ని తీసుకొచ్చిందని దీనివల్ల రాబోయే కాలంలో అంగన్వాడీ వ్యవస్థ క్రమేణ రద్దు అవుతుందని వారు తెలిపారు. ప్రీ ప్రైమరీ, పీఎం శ్రీ, ఇంగ్లీష్ మీడియం విద్య పేరుతో ఐదు సంవత్సరాల లోపు పిల్లలను విద్యాశాఖకు అప్పగించడం సబబు కాదని, విద్యాబోధన బాధ్యతను అంగన్వాడీలకు మాత్రమే ఇవ్వాలని వారు కోరారు. ఆరు సంవత్సరాల లోపు పిల్లలకు విద్య తోపాటు, పౌష్టికాహారాన్ని అందిస్తూ మానసిక, శారీరక అభివృద్ధికి గత 50 సంవత్సరాలుగా పాటుపడుతున్న అంగన్వాడి వ్యవస్థను నిర్వీర్యం చేయడం కోసం ప్రభుత్వం ప్రయత్నం చేస్తుందని ఈ విధానాన్ని తక్షణం మార్చుకొని అంగన్వాడీలకే అదనపు వేతనం చెల్లించి, పీఎం శ్రీ, ప్రైమరీ స్కూల్లో బాధ్యతను వారికి అప్పగించాలని కోరారు. అలాగే బిఎల్ఓ తదితర అదనపు పనులను అప్పగించడం మానివేసి విద్యాబోధన మాత్రమే వారికి కేటాయించాలని డిమాండ్ చేశారు. ఐసిడిఎస్ శాఖకు ప్రభుత్వ నిధులను పెంచి మౌలిక వసతులు కల్పించాలని కోరారు. తెలంగాణ రాష్ట్రంలో ఖాళీగా ఉన్న అంగన్వాడీ టీచర్స్, హెల్పర్స్ పోస్టులను వెంటనే భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు కుమ్మరి కుంట్ల నాగన్న, వాసం దుర్గారావు, అంగన్వాడీ యూనియన్ నాయకులు సులోచన, సంధ్య,నీల, లలిత, లీల, ఆండాలు, సరోజ, విజయ, పద్మ, సుజాత, మల్లికాంబ తదితరులు పాల్గొన్నారు.

# హైదరాబాద్ రవీంద్ర భారతి లో జరిగిన సర్దార్ సర్వాయి పాపన్న 375వ జయంతి వేడుకల్లో పాల్గొన్న డ్యాగల శ్రీనివాస్ ముదిరాజ్



నర్సంపేట నియోజకవర్గ ఇంచార్జి ఆగష్టు 18(నిజం న్యూస్) హైదరాబాద్ రవీంద్ర భారతి లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 375వ జయంతి కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనన్న సైన్యం బీసీ విధ్యార్థి సంఘం జాతీయ అధ్యక్షులు, బీసీ యువజన సంఘం జాతీయ అధ్యక్షులు కనకాల శ్యామ్ కురుమ, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కుల్కచర్ల శ్రీనివాస్ ముదిరాజ్ లతో కలిసి సర్వాయి పాపన్న చిత్రపటానికి పూలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో బీసీ విధ్యార్థి సంఘం జాతీయ అధ్యక్షులు తాటికొండ విక్రమ్ గౌడ్, గూడూరు భాస్కర్, శీరంశెట్టి రాజేందర్, బీసీ మహిళా నాకురాళ్లు కలకుంట్ల గౌతమి, స్వర్ణ గౌడ్, ఆకుల సంధ్యారాణి తదితరులు పాల్గొన్నారు.

# దేవాలయ ఆస్తులను పరిరక్షించాలి

**- అమ్మవారి అనుమానాస్పద మృతి పై పూర్తి స్థాయి విచారణ చేపట్టాలి**






ఆదోని ఆగస్టు 18 (హట్ వే న్యూస్ )పట్టణంలోని హనుమాన్ నగర్ లో వెలసిన శ్రీ రాజరాజేశ్వరి అమ్మవారి దేవాలయ స్థిర చర ఆస్తులను పరిరక్షించాలని భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు గోవిందరావు, అసెంబ్లీ నాగరాజు గౌడ్ లు డిమాండ్ చేశారు. సోమవారం స్థానిక సబ్ కలెక్టర్ కు శ్రీ రాజరాజేశ్వరి దేవాలయంకు సంబంధించిన ఆస్తులను మాజీ ఎమ్మెల్యే సాయి ప్రసాద్ రెడ్డి, వైసిపి నాయకులు కాజేసే ప్రయత్నం చేస్తున్నారని, దేవాలయ ఆస్తులను పరీక్షించేందుకు చర్యలు ప్రభుత్వం ద్వారా చేపట్టాలని వినతిపత్రం అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ రాజరాజేశ్వరి అమ్మవారు నలభై సంవత్సరాలుగా పట్టణంలోని హనుమాన్‌నగర్ ప్రాంతంలో నివాసముంటూ, ప్రజల్లో భక్తి విశ్వాసాలను పెంపొందించి, భక్తుల సహకారంతో శ్రీ రాజరాజేశ్వరి దేవాలయాన్ని నిర్మించి అభివృద్ధి చేసి భక్తులందరికీ ప్రేరణగా నిలిచారన్నారు. దేవాలయానికి, ట్రస్టుకు స్థిర, చర ఆస్తుల విలువ రూ.100 కోట్లకు పైగా ఉంటాయని భక్తులు తెలియజేస్తున్నారని అయితే 16-08-2025 తెల్లవారు జామున అమ్మవారు మృతి చెందడం పట్ల అనేక అనుమానాలను భక్తులు వ్యక్తం చేస్తున్నారని తెలిపారు. అయితే మూడేళ్ల క్రితం అమ్మవారు ఆరోగ్యం క్షీణించడంతో, స్థానిక %జూ% నాయకులు, మాజీ ఎమ్మెల్యే సాయి ప్రసాద్ రెడ్డి నాయకత్వంలో వారి అనుచరులు దేవాలయం మరియు ఆస్తులపై కన్నేసి వివిధరుపాలలో కాజేయాలనే ప్రయత్నం చేశారని ఆరోపించారు.అమ్మవారు మరణించే ముందు కోట్ల రూపాయల విలువైన బంగారు, వెండీ, వజ్రాల ఆభరణాలు ఉన్నాయని అందరికి తెలిసిందే. అవన్నీ రాత్రికి రాత్రే మాయమవడం పట్ల అనుమానాలు వ్యక్తం చేశారు. మూడు సంవత్సరాల క్రితం ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న సమయంలో వైసీపీ నాయకులు బలవంతంగా దేవాలయానికి సంబంధించిన ఆస్తులను రాయించుకునేందుకు ఒత్తిడి చేశారని బక్తులందరూ అనుకుంటున్న మాటలు వాస్తవం కాదా అని ప్రశ్నించారు.దేవాలయం ట్రస్ట్‌కు సంబంధించిన స్థలాలు, ఆస్తుల పత్రాలు కూడా రాత్రికి రాత్రే మాయం చేశారని భక్తులు ఆరోపిస్తున్నారాని అన్నారు.ప్రజలు భక్తి విశ్వాసంతో విరాళాలు ఇచ్చి నిర్మించిన దేవాలయం, దానికి సంబంధించిన ఆస్తులు, ఆభరణాలు ఎవరి వ్యక్తిగత ప్రయోజనాలకోసం దుర్వినియోగం కాకుండా ప్రభుత్వం పర్యవేక్షణ చేసిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు.డిమాండ్లురాజేశ్వరి అమ్మగారి మృతి పై పూర్తి స్థాయి న్యాయ విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు.దేవాలయం ట్రస్ట్ ఆభరణాలు, స్థలాలు, ఆస్తులపై పూర్తి వివరాలు సేకరించి, ప్రభుత్వ ఆధీనంలో ట్రస్ట్ ఏర్పరిచి, ప్రజలకు ఉపయోగ పడే కార్యక్రమాలు చేయాలని కోరారు.3. గతంలో అమ్మవారు ఇచ్చిన రాత పత్రాలు, రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్లు అన్నీ సేకరించి, వాటిని ప్రజలకు తెలియజేయాలని డిమాండ్ చేశారు.దేవాలయం నిర్వహణలో భక్తులకు నమ్మకం కలిగే విధంగా పారదర్శక వ్యవస్థ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.ఈ విషయములో జిల్లా అధికారులు, దేవాదాయ శాఖ, పోలీస్ శాఖలు సమన్వయంతో వెంటనే చర్యలు తీసుకొని భక్తుల విశ్వాసాన్ని కాపాడాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో నార్త్ మండల అధ్యక్షుడు మహదేవ, సెంట్రల్ మండలం నాగార్జున, సౌత్ మండల మా భాష, పెద్ద తుమ్మల మండల అధ్యక్షుడు గోపి, మహిళ నాయకురాలు వినిత గుప్తా, న్యాయవాది లోకేష్ కుమార్ రామకృష్ణ, కిరణ్, విశ్వనాథ్, ఉరుకుందు, ఈశ్వర్, తదితరులు పాల్గొన్నారు.

# లబ్ధిదారులకు(సీఎంఆర్ఎఫ్) చెక్కుల పంపిణీ


**- ఎం ఎల్ ఏ పంతం నానాజీ.**



కాకినాడ, ఆగస్టు 18 (నిజం ప్రతినిధి):కాకినాడ గుడారిగుంట లో గల కాకినాడ రూరల్ శాసనసభ్యులు పంతం నానాజీ కార్యాలయం వద్ద రూరల్ నియోజకవర్గం పరిధిలో గల 7 (ఏడుగురు) కి సుమారు 3లక్షల 86 వేల 948 (3,84,948/-) రూపాయలు ముఖ్య మంత్రి సహాయనిది ద్వారా మంజూరు అయిన చెక్కులను కాకినాడ రూరల్ శాసనసభ్యులు పంతం నానాజీ చేతుల మీదుగా లబ్ధిదారులు,దాసిరెడ్డి కుమారి, పిల్లి అంత్రయ్య, పసుపులేటి రామకృష్ణ, ఇంజరాపు చినలక్ష్మి, గరికిన సత్యవతి, గరికిన అమ్మోరియా,దెయ్యాల గీత ప్రకాష్ లకు అందజేశారు. ఈ సందర్భంగా పంతం నానాజీ గారు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత సంక్షేమ పథకాలు అభివృధికి పెద్ద పీట వేస్తూ, గత ప్రభుత్వ పనితీరు వల్ల ఆర్థిక భారంతో ఇబ్బందులు పడుతున్న కూడా ముఖ్య మంత్రి సహాయ నిధి ద్వారా సహాయం అందిస్తుందన్నారు.ఇప్పటి వరకు 1 కోటి 13 లక్షల రూపాయల విలువ చేసే చెక్కులు ( ఎల్ ఓ సి)లతో కలిపి 105 మందికి అందించడం జరిగింది అని తెలిపారు..ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, జన సైనికులు తదితరులు పాల్గొన్నారు.

# వర్షాలకు విద్యుత్ శాఖ హెచ్చరిక

**కాకినాడ, ఆగస్టు 18 (నిజం ప్రతినిధి): విద్యుత్ శాఖ వారీ హెచ్చరి**



వర్షాలకు సంబంధించి తీసుకోవలసిన జాగ్రత్తలు.వర్షపు వేళ విద్యుత్ స్తంభాలు, ట్రాన్స్‌ఫార్మర్లు, ఎలక్ట్రిక్ తీగలు, ఇతర పరికరాల దగ్గర గుమికూడకండి.తడి చేతులతో ఎలక్ట్రిక్ స్విచ్ ఆన్/ఆఫ్ చేయకండి.ఇళ్లలో తడి నేలపై ఎలక్ట్రిక్ తీగలు, పరికరాలు పడకుండా జాగ్రత్తపడండి.వర్షాకాలంలో ఇంటి వద్ద ఇనుప రాడ్లు, సిమెంట్ రాడ్లు, టిన్ షీట్లు వంటివి బహిరంగ ప్రదేశాల్లో ఉంచకండి.ఎక్కడైనా విద్యుత్ తీగలు తెగి పడివుంటే, వాటిని తాకవద్దు. వెంటనే 1912 నంబర్‌కి సమాచారం ఇవ్వండి.వర్షంలో తెగి పడిన తీగలు, చెట్లపై పడివున్నా, వాహనాలపై పడివున్నా దగ్గరగా వెళ్లవద్దు.తెగి పడిన తీగలు, పరికరాలు కనిపిస్తే 1912 నంబర్‌కి సమాచారం ఇవ్వండి.ఇళ్లలో ఎలక్ట్రిక్ పరికరాలు వాడిన తర్వాత స్విచ్ ఆఫ్ చేయడం అలవాటు చేసుకోండి.వర్షపు నీటితో నిండిన ప్రదేశాల్లో, పొలాల్లో, రోడ్లలో ఉన్న ఎలక్ట్రిక్ లైన్ల దగ్గర తిరగవద్దు.విద్యుత్ తీగలు, స్తంభాల దగ్గర గుడారాలు, షెడ్‌లు, టెంట్లు వేశాకూడదు. పిల్లలు ఎలక్ట్రిక్ స్తంభాలు, ట్రాన్స్‌ఫార్మర్ల దగ్గర ఆడకూడదు.వర్షాకాలంలో ఇంటి లోపలికి వచ్చే కరెంట్ షాక్‌లను నివారించేందుకు తగిన జాగ్రత్తలు తీసుకోండి.ఇంటిలో ఫ్యూజ్ లైన్లు సరిగ్గా ఉన్నాయో లేదో తనిఖీ చేసుకోండి.తడి బట్టలు, తడి చేతులతో విద్యుత్ తీగలు, స్విచ్‌లను తాకవద్దు.వర్షాకాలంలో మోటార్ వాడకం తగ్గించాలి.విద్యుత్ సమస్యల పరిష్కారం కోసం టోల్ ఫ్రీ 1912 నంబర్‌కి కాల్ చేయండి.

# సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ





కాకినాడ జిల్లా కాకినాడ రూరల్ నిజం బ్యూరో (రామరాజు ) ఆగస్టు 18 :-కాకినాడ గుడారిగుంట లో గల కాకినాడ రూరల్ శాసనసభ్యులు పంతం నానాజీ గారి కార్యాలయం వద్ద రూరల్ నియోజకవర్గం పరిధిలో గల 7 (ఏడుగురు) కి సుమారు 3లక్షల 86 వేల 948 (3,84,948/-) రూపాయలు ముఖ్య మంత్రి సహాయనిది ద్వారా మంజూరు అయిన చెక్కులను కాకినాడ రూరల్ శాసనసభ్యులు పంతం నానాజీ గారి చేతుల మీదుగా లబ్ధిదారులు (దాసిరెడ్డి కుమారి , పిల్లి అంత్రయ్య, పసుపులేటి రామకృష్ణ, ఇంజరాపు చినలక్ష్మి, గరికిన సత్యవతి, గరికిన అమ్మోరియా,దెయ్యాల గీత (ప్రకాష్) లకు అందజేశారు. ఈ సందర్భంగా పంతం నానాజీ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత సంక్షేమ పథకాలు అభివృధికి పెద్ద పీట వేస్తూ, గత ప్రభుత్వ పనితీరు వల్ల ఆర్థిక భారంతో ఇబ్బందులు పడుతున్న కూడా ముఖ్య మంత్రి సహాయ నిధి ద్వారా సహాయం అందిస్తుందన్నారు.ఇప్పటివరకు 1 కోటి 13 లక్షల రూపాయల విలువ చేసే చెక్కులు ( ఎల్ ఓ సి )లతో కలిపి 105 మందికి అందించడం జరిగింది అని తెలిపారు..ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, జన సైనికులు తదితరులు పాల్గొన్నారు.

# బాలాజీ ట్రస్ట్ సేవలు స్ఫూర్తిదాయకం

కాకినాడ జిల్లా కాకినాడ సిటీ నిజం బ్యూరో( రామరాజు) ఆగస్ట్ 18: -బాలాజీ ట్రస్ట్ ద్వారా చేస్తున్న సేవా కార్యక్రమాలు ప్రతిఒక్కరికీ స్ఫూర్తిదాయకమని కాకినాడ బార్ అసోసియేషన్ అధ్యక్షులు ఏలూరి సుబ్రహ్మణ్యం, అపోలో హాస్పిటల్ వైద్యులు డాక్టర్ మనోహర్ ప్రసాద్, జనావళి వృద్ధాశ్రమం అధినేత మందపల్లి శ్యామ్ పేర్కొన్నారు. సోమవారం బాలాజీ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో కాకినాడ విముక్తి కాలనీలో ఉన్న లెప్రసీ వ్యాధిగ్రస్తులకు ఆహారం పంపిణీ కార్యక్రమంను నిర్వహించారు. ట్రస్ట్ చైర్మన్ గునిపే బాలాజీ, ట్రస్టీ హేమలత ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి కాకినాడ బార్ అసోసియేషన్ అధ్యక్షులు ఏలూరి సుబ్రహ్మణ్యం, అపోలో హాస్పిటల్ వైద్యులు డాక్టర్ మనోహర్ ప్రసాద్, జనావళి వృద్ధాశ్రమం అధినేత మందపల్లి శ్యామ్ ముఖ్యఅతిధులుగా పాల్గొని వారి చేతులమీదుగా ఆహారం పంపిణీ చేశారు. ఈ సంధర్భంగా వారు మాట్లాడుతూ సమాజంలో పేదవారికి సహాయం చేయాలనే సత్సంకల్పంతో బాలాజీ చారిటబుల్ ట్రస్ట్ ఏర్పాటుచేసి సేవా కార్యక్రమాలు చేస్తున్న బాలాజీ కృషిని అభినందించారు. అనంతరం ట్రస్ట్ చైర్మన్




గునిపే బాలాజీ మాట్లాడుతూ సమాజంలో గౌరవప్రదమైన వృత్తిలో న్యాయబద్ధంగా పనిచేస్తున్న తాను సాటివారికి తనవంతు సహాయంగా సేవ చేయాలనే ఉద్దేశ్యంతో ఈ ట్రస్టు స్థాపించానని, భవిష్యత్లో మరిన్ని సేవా కార్యక్రమాలను తమ ట్రస్ట్ ద్వారా చేయనున్నామని తెలిపారు. తనకు సహకరించిన ప్రతిఒక్కరికీ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బాలాజీ చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు పాల్గొన్నారు.

# నీటి ముంపుకు వరిలో తీసుకోవలసిన మెళకువలపై వ్యవసాయ అధికారి మణిదీప్ సూచనలు

ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా (రామచంద్రపురం)చల్లా శ్రీనివాస్.. జిల్లా బ్యూరో.. ఆగష్టు 18..నిజం న్యూస్..ప్రస్తుత ఆగష్టు మాసంలో కురుస్తున్న అధిక వర్షాలకు పల్లపు ప్రాంతాలలో వరి పంట ఊడ్చిన దశ నుండి పిలకలు దశలో నీట ముంపుకు గురికావడం జరిగింది. ఎక్కువ విస్తీర్ణంలో సాగు చేసిన ఎం.టి.యు 1318, స్వర్ణ , సంపద స్వర్ణ, ఎం.టి.యు 1061 మరియు ఎం.టి.యు 1064 రకాలు ఐదు రోజుల వరకు ముంపును తట్టుకుంటాయి. పంట ఊడ్చిన వెంటనే నీట మునిగి మొక్కలు చనిపోయిన ఎడల మనేదలు వేసుకోవాలినారుమడి లేక ఎద పద్ధతిలో విత్తిన పొలం నీట మునిగితే: నారుమడిలో విత్తనం చల్లిన వెంటనే మూడు కన్నా ఎక్కువ నీట మునిగితే మొలక శాతం గణనీయంగా తగ్గుతుంది. వీలైనంత త్వరగా మడిలోనుండి నీరు బయటకు తీసి వేసి పొలం ఆరగట్టాలి. నారుమడి పూర్తిగా దెబ్బతిన్న ఎడల అందుబాటులో ఉన్న స్వల్పకాలిక రకాలతో మరలా తిరిగి విత్తుకోవాలి. విత్తిన 7 నుండి 30 రోజుల మధ్యలో నారు 5 రోజుల కన్నా ఎక్కువ మునిగితే నారు దెబ్బతినే అవకాశం ఉంది. కనుక నీట మునిగిన నారు మడి నుండి వీలైనంత తొందరగా నీటిని బయటకు తీసివేసి, తర్వాత 5 సెంట్ల నారుమడికి 1.0 కిలోల యూరియా ం 1.0 కిలో పొటాష్ వేసుకోవాలి. ఈ వాతావరణంలో ఆశించే తెగుళ్ళ నివారణకు లీటరు నీటికి 1.0 గ్రా. కార్బెన్డిజిమ్ లేదా 2.0 గ్రా కార్బెన్డిజిమ్ ం మాంకోజెబ్ కలిపి పిచికారీ చేసుకోవాలి. పిలకల



దశలో మునిగితే : పిలకల దశలో సాధారణ రకాలు 5 రోజుల వరకు ముంపును తట్టుకుంటాయి. అదే ముంపును తట్టుకునే ఎం.టి.యు 1064, పి.ఎల్.ఎ 1100 వంటి రకాలు వారం రోజుల వరకు మునక తట్టుకుంటాయి, అలాగే ఆకులు పైకి కనిపిస్తూ 30 %-% 40 సెంటీ మీటర్ల నీరు నిలబడే పల్లపు ప్రాంతల్లోని మధ్యస్థ ముంపుని కూడా తట్టుకుంటాయి. అదే ఎం.టి.యు 1232 రకం అయితే 10 %-% 12 రోజుల పాటు తాత్కాలిక ముంపును కూడా తట్టుకుంటుంది.పిలకలు కట్టే దశలో నీట మునిగిన వరి పొలం త్వరగా పుంజుకోవడానికి, వీలైనంత్త త్వరగా నీటిని తీసివేసి ఎకరానికి 20 కిలోల యూరియా మరియు 10 %-% 15 కిలోల పొటాష్ అదనంగా వేసుకోవాలి.

# భారతీయ జనతా పార్టీ. రాష్ట్ర అధ్యక్షులు. పివిఎన్ మాధవ్. పాడేరు పర్యటన. విజయవంతం చేయాలి

నిజం న్యూస్ గూడెం కొత్త వీధి మండలం అల్లూరి సీతారామరాజు జిల్లా ఆగస్టు18
భారతీయ జనతా పార్టీ రాష్ట్ర నూతన అధ్యక్షుడు పి.వి.ఎన్ మాధవ్.పాడేరు జిల్లా పర్యటన విజయవంతం చేయాలని బిజెపి జిల్లా అధ్యక్షురాలు మటం శాంత కుమారి, ఆదేశాల మేరకు. గూడెం కొత్త వీధి. బిజెపి మండల. ముఖ్య నాయకులతో సమావేశం నిర్వహించామని . బిజెపి మండల అధ్యక్షులు కాకురు శేఖర్. అన్నారు. మండల ఇన్చార్జి. పండ ఈశ్వరరావు. మాట్లాడుతూ ఈ సందర్భంగా మాట్లాడుతూ ఈనెల 21 గురువారం రాష్ట్ర అధ్యక్షుడు పివిఎన్ మాధవ్ పర్యటన సందర్భంగా జిల్లాలో బిజెపి శ్రేణులు అత్యధిక సంఖ్యలో హాజరుకావాలని ఆయన పిలుపునిచ్చారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ. ఆంధ్ర రాష్ట్రానికి అత్యధిక శాతం నిధులు . కేటాయిస్తున్నారని .నూతన అధ్యక్షుడుగా ప్రధానమంత్రి నరేంద్ర



మోడీ పి.వి.ఎన్. మాధవ్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారన్నారు .ఈ సందర్భంగా ఆయన మొదటిసారి అల్లూరి జిల్లా పర్యటనకు వస్తున్నారని ఆయనకు జిల్లాలో పార్టీ శ్రేణులు, పంచాయితీ. పోలింగ్. బూత్. అధ్యక్షులు. బూత్ కమిటీ నాయకులు హాజరుకావాలని కోరారు

# ఆత్మహత్యకు యత్నించిన మహిళను రక్షించిన ట్రాఫిక్ పోలీసులు

కాకినాడ జిల్లా సామర్లకోట నిజం బ్యూరో ( రామరాజు ) ఆగస్టు 18 :- సామర్లకోట రైల్వే ట్రాక్ వద్ద ఒక అరుదైన ఘటన సోమవారం చోటుచేసుకుంది.ఆత్మహత్య చేసుకునేందుకు ఒక మహిళ రైల్వే ట్రాక్ వైపు వెళుతున్న విషయాన్ని ట్రాఫిక్ పోలీసులు గుర్తించారు. ట్రాఫిక్ ఎస్ఐ.గరగారావు, ట్రాఫిక్ సిబ్బంది సన్యాసి రావు ఈశ్వరరావు,రంగరావులు వెంటనే స్పందించి ఆమహిళను రక్షించారు. బాధిత మహిళ పోలవరపు నుకారత్నంగా గుర్తించారు. స్వగ్రామం సామర్లకోట జగ్గమ్మగారి పేట కాగా,అత్త వారి ఇల్లు తుని అని తెలిపారు. అటు భర్త, ఇటు సవతి తల్లి నుండి ఆదరణ లేకపోవడంతో, ఆత్మహత్య చేసుకునేందుకు నిర్ణయించినట్లు బాధితురాలు నూకరత్నం తెలిపారు.మహిళకు ట్రాపిక్ ఎస్ఐ అడపా గరగరావు కౌన్సిలింగ్ ఇచ్చారు. ఆత్మహత్యకు యత్నించిన మహిళ ప్రాణాలను కాపాడడం పట్ల



ట్రాపిక్ ఎస్ఐ గరగరావును,సిబ్బందిని పలువురు అభినందించారు

# ఆర్ఎంపి పిఎంపి మండల అధ్యక్షునికి సన్మానం

ఇల్లంతకుంట ఆగస్టు 18(నిజం చెపుతాం) ఇల్లంతకుంట మండలం సోమారంపేట గ్రామానికి చెందిన దుద్దెడ రాజు ఆర్.ఎం.పి పిఎంపి మండల అధ్యక్షుడుగా ఎన్నికైన సందర్భంగా బిజెపి మండల అధ్యక్షులు భూమల్ల అనిల్ కుమార్ శాలువాతో సన్మానం చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో దేశెట్టి శ్రీనివాస్ బత్తిని సాయి గౌడ్ మాజీ మండల అధ్యక్షుడు నాగసముద్రాల సంతోష్ పినికాసి అనిల్ తదితరులు పాల్గొనడం జరిగింది.



# ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల నేపథ్యంలో నగరంలో సిపిఎం బృందం పర్యటన

కాకినాడ జిల్లా కాకినాడ సిటీ నిజం బ్యూరో ( రామరాజు) ఆగస్టు 18:-
గత రెండు రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల నేపథ్యంలో ముంపు పరిస్థితిని తెలుసుకోవడానికి సిపిఎం బృందం కాకినాడ నగరంలో సోమవారం వివిధ ప్రాంతాల్లో పర్యటించిందిఈ సందర్భంగా సిపిఎం నగర కన్వీనర్ పలివెల వీరబాబు, నగర కమిటీ సభ్యులు మలక వెంకట రమణలు మాట్లాడుతూ దుమ్ములపేటలో మెయిన్ డ్రైన్ పరిశీలించగా పెద్ద ఎత్తున చెత్త పేరుకుపోయి, విపరీతంగా పూడికతో డ్రైన్ నిండిపోయి ఉందన్నారు. ప్రవహించే మురికినీరు నుండి చెత్తను వేరు చేయడానికి ఆ ప్రాంతంలో నగర పాలక సంస్థ ఏర్పాటు చేసిన యంత్రం గత చాలా కాలంగా పనిచేయడం లేదని స్థానికులు సిపిఎం బృందం వద్ద వాపోయారని తెలిపారు. నగర పాలక సంస్థ అధికారులు నగరంలో శివారు ప్రాంతాల్లో కూడా శానిటేషన్ పర్యవేక్షించాలని మే, జూన్ మాసాలలో పూడికలు తీయించాలని సిపిఎం గతంలోనే కోరమన్నారు. పెరిగిన పనిభారానికి అనుగుణంగా సిబ్బందిని కూడా పెంచాల్సి ఉందన్నారు. గతం కంటే నగరంలో ముంపు సమస్య తగ్గడం అభినందనీయమన్నారు. అయితే మెయిన్ డ్రైన్స్ పూడికలు తీయించి,



ఎప్పటికప్పుడు చెత్త తొలగిస్తే నగరంలో ముంపు సమస్యను పూర్తి స్థాయిలో పరిష్కరించే అవకాశం ఉందన్నారు. ఆ విధంగా ప్రజల ఆరోగ్యాన్ని కూడా రక్షించ వచ్చని వీరబాబు, రమణ తెలిపారు. ఈ విషయమై నగర పాలక సంస్థ అధికారులకు సోషల్ మీడియా ద్వారా తెలియచేయగా వారు సానుకూలంగా స్పందించారని తెలిపారు. పలివెల వీరబాబు, మలక వెంకటరమణతో పాటు మేడిశెట్టి వెంకటరమణ కూడా బృందంలో ఉన్నారు.

# గుండె సంబంధిత వ్యాధులకు అత్యాధునికి చికిత్స మిత్ర హార్ట్ ఇన్స్టిట్యూట్...

**- డాక్టర్ ఓబుల్ రెడ్డి హాస్పిటల్అధినేత ఓబుల్ రెడ్డి**
**- సర్పవరం జంక్షన్ వద్ద నూతనంగా మిత్ర హార్ట్ ఇన్స్టిట్యూట్ ప్రారంభోత్సవం...**

కాకినాడ జిల్లా కాకినాడ రూరల్ నిజం బ్యూరో( రామరాజు) ఆగస్టు 18 :-డాక్టర్ ఓబుల్ రెడ్డి హార్ట్ కేర్ హాస్పిటల్ కి అనుబంధంగా సర్పవరం జంక్షన్ వద్ద నూతనంగా మిత్ర హార్ట్ ఇన్స్టిట్యూట్ అండ్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిధిగా ఆదిత్య విద్యాసంస్థల అధినేత నల్లమిల్లి శేషారెడ్డి విచ్చేసి రిబ్బన్ కట్ చేసి ప్రారంభం చేసినారు. రెండవ లేబ్ ను సుధా యూరాలజీ హాస్పిటల్ అధినేత వివిఎస్ రావు, చారిటెడ్ అకౌంటెంట్ బోడా ఆనంద్ కుమార్ ఆనంద్ కుమార్బోడా రామం అండ్ కో ప్రారంభించారు. విశిష్ట అతిథులుగా అనపర్తి ఎమ్మెల్యే



రామకృష్ణారెడ్డి, మాజీ ఎమ్మెల్యే సత్తి సూర్యనారాయణ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఆలయ అభివృద్ధే లక్ష్యంగా పని చేయాలి

**- శ్రీ ముత్యాల పోచమ్మతల్లి ఆలయ కమిటీ చైర్మన్ గా అంతగిరి సభ్యులుగా మరో ఆరుగురి ప్రమాణం**

ఇల్లంతకుంట ఆగస్టు 18(నిజం చెపుతాం)ఇల్లంతకుంట మండలం అంతగిరి గ్రామంలోని శ్రీ ముత్యాల పోచమ్మ ఆలయ అభివృద్ధే లక్ష్యంగా కొత్త పాలకవర్గం కృషి చేయాలని మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ కోరారు.అంతగిరి శ్రీ ముత్యాల పోచమ్మ ఆలయ నూతన చైర్మన్ గా కోలపురి అంతగిరి, సభ్యులుగా గొట్టపర్తి ముత్యం, చెన్ని పోచవ్వ, కుంబం ముత్తయ్య, మిరిదొడ్డి శంకరయ్య, ఎల్కపల్లి మల్లయ్య, పల్లె తిరుపతిరెడ్డిల ప్రమాణస్వీకారోత్సవానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ కొత్త పాలవర్గం ఆలయ అభివృద్ధి, భక్తులకు సౌకర్యాల కల్పనపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. ఎంతో మహిమగల ఈ ఆలయానికి చుట్టుపక్కల మండలాలను భక్తులు ఇక్కడి వస్తుంటారని, భక్తులు ఎలాంటి ఇబ్బందులు, అసౌకర్యానికి గురికాకుండా వసతులు కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. ఈ ఆలయం ఇప్పటికే అభివృద్ధి చెందాల్సి ఉండేదని, అయితే ఈ ప్రాంతం ముంపునకు గురికావడం, ఆలయానికి కమిటీ లేకపోవడం వంటి కారణాలతో అభివృద్ధికి నోచుకోలేదన్నారు. ఆలయ అభివృద్ధికి ఎవరేమీ చేయకున్నా ప్రభుత్వం మాత్రం అండగా ఉంటుందని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. పాలకవర్గ సభ్యులంతా సమస్యల పరిష్కారానికి కలిసికట్టుగా కృషి



చేయాలన్నారు. ఆలయ అభివృద్ధి, వసతుల కల్పనకు అవసరమైన నిధుల సమీకరణ కోసం రాష్ట్ర ముఖ్యమంత్రితో పాటు రాష్ట్ర దేవాదాయశాఖా మంత్రిని కలిసి నివేదిస్తామని, జిల్లాస్థాయిలో కలెక్టర్ సహాయాన్ని కోరతామని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వహణాధికారి మారుతీరావు, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కోమటిరెడ్డి భాస్కర్ రెడ్డి,పసుల వెంకటి,అల్లెపు ,ఐరెడ్డి మహేందర్ రెడ్డి, ఎలగందుల ప్రసాద్,అల్లెపు రజినీకాంత్,ఊట్కూరి వెంకట రమణారెడ్డి,గుడిసె అయిలయ్య యాదవ్అంతగిరి వినయ్ జమాల్, మామిండ్ల రమేష్ ,కాసుపాక రమేష్,జేరిపోతుల కుమార్ జువ్వాడి మన్మోహన్,ఆనంద్ రెడ్డి, జ్యోతి,విజయలక్ష్మి,తీగల పుష్పలత, పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల గడప పూజ కార్యక్రమంలో పాల్గొని చీరే-సారే అందజేసిన ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్

**- 21వ వార్డ్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కోయల్ కార్ మస్తాన్ - సుజాతపాల్గొన్న ఇందిరమ్మ కమిటీ సభ్యులు**

వేములవాడ,ఆగస్టు 18,(నిజం చెపుతాం) వేములవాడ పట్టణం 21 వ వార్డు ఉప్పుగడ్డ వీధిలోని పూదరి సుగుణ ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ భాగంలో గడప పెట్టుకొనె పూజ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న స్థానిక వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ సొంత తోబుట్టువుల వచ్చి గడప పూజా కార్యక్రమంలో పాల్గొని ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం లబ్ధిదారులకు తోబుట్టువుల



చీరే సారే అందజేశారు. ఇందిరమ్మ ఇండ్లు లబ్ధిదారులు పూదరి సుగుణ దంపతులు ఎమ్మెల్యే ఆది శ్రీనివాసును మంగళ హారతి తో సంతోషంతో గడప పూజ కార్యక్రమానికి స్వాగతం పలికి కృతజ్ఞతలు తెలిపారు.ఇట్టి గడప పూజా కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ రొండి రాజు ఇందిరమ్మ కమిటీ సభ్యులు కోయల్ కార్ మస్తాన్- సుజాత, వస్తాదు కృష్ణ, కూర దేవయ్య, సగ్గు పద్మ, సాగరం వెంకటస్వామి, తోటరాజు, తోట లహరి,పుల్కం రాజు,చిలుక రమేష్, కూరగాయల కొమరయ్య, కూరగాయల శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# చెరువులో చేప పిల్లలు పంపిణీ చేసేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టాలి

ఇల్లంతకుంట ఆగస్టు 18(నిజం చెపుతాం) చేప పిల్లలు పంపిణీ చేసేందుకు ప్రభుత్వం వెంటనే చర్యలు చేపట్టాలని మత్స్యకార సొసైటీ సభ్యులం తరఫున డిమాండ్ చేస్తున్నాము గత బిఆర్ఎస్ ప్రభుత్వం 2014 -2015 సంవత్సరంలో చేప పిల్లల పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించి కానీ ఇప్పుడున్న రేవంత్ రెడ్డి ప్రభుత్వం చెరువులు కుంటలు వర్షాలతో నిండి ఉన్న చేప పిల్లల ఉత్పత్తి పంపిణీ చేయడానికి అవకాశం ఉన్న ఈప్రభుత్వం చొరవ చూపడం లేదు



ఇప్పటికైనా మత్స్య కార్మికుల ఉపాధిని దృష్టిలో పెట్టుకోవాలని రాజన్న సిరిసిల్ల జిల్లా పరిధిలో 440 చెరువులకు 48 సొసైటీ సంఘాలు ఎగువ మానేరు, మధ్య మానేరు, అన్నపూర్ణ ప్రాజెక్టులు కలుపుకొని జలాశయాలలో పాటు అన్ని చెరువుల్లో చేప పిల్లల పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించాలని డిమాండ్ చేస్తున్నాము

# బహుజనుల ధీరుడు సర్వాయి పాపన్న గౌడ్





**- ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి**

ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో ఆగస్ట్ 18 (నిజం చెపుతాం)పీడితులు, బహుజనులు ఏకమై పోరాడితే రాజ్యాధికారం సాధించవచ్చని నిరూపించిన సామాన్యుడు, గొప్ప బహుజన విప్లవకారుడు, ధీరుడు సర్వాయి పాపన్న గౌడ్ అని మహబూబ్ నగర్ ఎమ్మెల్యే శ్రీ యెన్నం శ్రీనివాస్ రెడ్డి అన్నారు.సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి సందర్భంగా మహబూబ్ నగర్ నగరం పద్మావతి కాలనీ, గ్రీన్ బెల్ట్ లో ఉన్న సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ కుల, మత, జాతి వర్గ విభేదాలు లేని సమాజం కోసం దాదాపు 350 ఏండ్ల కిందనే కృషి చేసిన బహుజన పోరాట యోధుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ అని,17వ శతాబ్దంలోనే స్వీయ సైన్యంతో దక్కన్‌పై బహుజనుల సంక్షేమ బాధ్యత తీసుకొని తొలి బహున రాజ్య స్థాపన చేసిన గొప్ప వీరుడు తొలి బహుజన రాజు అని ఆయన చెప్పారు. మహాత్మా జ్యోతిరావు పూలే కంటే ముందే సామాజిక న్యాయం అమలు చేసిన గొప్ప సామాజిక విప్లవకారుడు. జమీందార్లు, జాగీర్దాల అరాచకాలను సహించలేక కడుపు మండి కత్తి పట్టిన వీరుడు పాపన్న గౌడ్ అని ఆయన చెప్పారు.దక్షిణాదిన భూస్వామ్య, దోపిడీ వ్యవస్థపై తిరుగుబాటు చేసి తెలంగాణ గడ్డపై దళిత, బహుజన, మైనార్టీలతో కలిసి ప్రజారాజ్యాన్ని నిర్మించారని,అందుకే మరాఠా వీరుడు ఛత్రపతి శివాజీ సమకాలికుడిగా పాపన్నను చెబుతారని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో మైనారిటీ ఫైనాన్స్ కార్పోరేషన్ చైర్మన్ ఓబేదుల్లా కొత్వాల్, జిల్లా కలెక్టర్ శ్రీమతి విజయేందిర బోయి, టి పిసిసి ప్రధాన కార్యదర్శి మిథున్ రెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లు నర్సింహ్మారెడ్డి, మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ బెక్కరి అనిత మధుసూదన్ రెడ్డి వైస్ చైర్మన్ పెద్ద విజయ్ కుమార్, మాజీ మున్సిపల్ చైర్మన్ ఆనంద్ గౌడ్ డిసిసి ఉపాధ్యక్షులు సత్తూరు చంద్రకుమార్ గౌడ్, ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రీ, నాయకులు సిజె బెనహార్, బిసి డెవలప్మెంట్ ఆఫీసర్ ఇందిర, మాజీ మున్సిపల్ కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ధ్వజస్తంభం ప్రతిష్టాపన





**- పూజలు నిర్వహిస్తున్న ధ్వజస్తంభదాత పందెం అలివేలు సుఖేందర్ రెడ్డి**

**- శ్రీ అభయాంజనేయ స్వామి ఆలయం నూతన ధ్వజస్తంభ ప్రతిష్ట**

ఏదుల మండలం రిపోర్టర్( నిజం చెప్పుతాం) ఆగస్టు 18 వనపర్తి జిల్లా ఏదుల మండలం గుండ్యా వాల్యానాయక్ తండాలో నూతనంగా నిర్మించిన శ్రీ అభయాంజనేయ స్వామి ఆలయం నూతన ధ్వజస్తంభ ప్రతిష్టాపన కార్యక్రమం సోమవారము ఘనంగా జరిగింది.ఉదయం నుంచి ఆలయంలో గణపతి యంత్ర ప్రతిష్టాపన,శ్రీ రామలక్ష్మణసీతా ఆంజనేయస్వామి నవగ్రహాలు,నాభిశిల ధ్వజస్తంభ యంత్ర ప్రతిష్టాపనలు మరియు విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమాలు జయాధిహోమం పూర్ణాహుతి పూజా కార్యక్రమాలు అర్చకులు పి. లక్ష్మీకాంత్ ఆచార్యుల ఆధ్వర్యంలో 11 మంది పండితుల వేద మంత్రోచ్ఛరణల నడుమ ధ్వజస్తంభాన్ని ఆలయ ఉత్సవ కమిటీ దిగ్విజయంగా ప్రతిష్టింపజేశారు. ధ్వజస్తంభ దాత, ఏదుల మండలం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు,ఎమ్మెల్యే మేఘారెడ్డి అనుచరులు పందెం అలివేలు సుఖేందర్ రెడ్డి,పందెం శ్రేష్ఠచందన్ రెడ్డి,పందెం శ్రీలక్ష్మీ జైపాల్ రెడ్డి, పందెం సుబ్బారెడ్డి కుటుంబీకులు ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు.అనంతరం ధ్వజస్తంభ కుటుంబీకులను ఆలయ కమిటీ చైర్మన్ వెంకటస్వామికర్లు,వైస్ చైర్మన్ తుకారం, తులసీరామ్ తోపాటు కమిటీ సభ్యులు తాండ ప్రజల ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో కుర్మారెడ్డి,శశికళ, దేవేందర్ రెడ్డి,యశోద, ప్రియాంక, ఎన్ ఎస్ యు ఐ ప్రెసిడెంట్ జానకిరామ్ యాదవ్, బి. రామ్ రెడ్డి, ఏ. రామచంద్ర రెడ్డి, కే. పరశురాం, ఆర్ఎంపీ డాక్టర్ శేఖర్,ఏదుల గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రమేష్ యాదవ్,గువ్వల హుస్సేన్,రాజాపూర్ కాటమొని రాము యాదవ్,మొగిలి రాజు, ఏ.బీచుపల్లి,జీవీన్ తాండ మాజీ ప్రజాప్రతినిధులు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని విగ్రహ ప్రతిష్ట కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# బహుజనుల హక్కులకై పోరాడిన మహా యోధుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్

**- అదనపు కలెక్టర్ రెవెన్యూ ఎన్. ఖీమ్యా నాయక్**



ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో ఆగస్ట్ 18 (నిజం చెపుతాం)సర్వాయి పాపన్న 375వ జయంతిని పురస్కరించుకొని సోమవారం ఉదయం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో బి.సి.సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ ఇన్చార్జ్ యాదయ్య, వనపర్తి మార్కెట్ కమిటి చైర్మన్ పి శ్రీనివాస్ గౌడ్ తో కలిసి ముఖ్య అతిథులుగా హాజరై సర్వాయి పాపన్న చిత్ర పటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ రెవెన్యూ మాట్లాడుతూ మొఘల్ రాజులను ఎదుర్కొని, అప్పుడు ఉన్న పరిస్థితులను ఎదుర్కొని బహుజనులకు జరిగిన అన్యాయాన్ని ఎదిరించి న్యాయం చేశారన్నారు. అందుకే ప్రభుత్వం ప్రతి సంవత్సరం సర్వాయి పాపన్న గౌడ్ జయంతినీ ప్రభుత్వం అధికారికంగా నిర్వహిస్తున్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు బహుజనులకు చేరడానికి ప్రభుత్వం కృషి చేస్తుందన్నారుసర్వాయి పాపన్న ఆశయాలను సాధించడానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు.అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ యాదయ్య మాట్లాడుతూ సర్వాయి పాపన్న గౌడ్ ను ఇండియన్ రాబిన్ హుడ్ గా అభివర్ణించారు. ధనవంతులను దోచి పేద అణగారిన వర్గాలకు పంచిపెట్టారని గుర్తుచేసారు.వనపర్తి మార్కెట్ కమిటి చైర్మన్ శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ ట్యాంక్ బండ్ పై నేడు సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహ ప్రతిష్టకు భూమి పూజ చేసుకున్నందుకు ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. వరంగల్ జిల్లాలో శిథిలావస్తలో ఉన్న సర్వాయి పాపన్న కోటను అభివృద్ధి చేసేందుకు రూ. 4.7 కోట్లు కేటాయించినందుకు ప్రభుత్వానికి ధన్యావాదాలు తెలిపారు. అదేవిధంగా జనగామ జిల్లా పేరు ను సర్వాయి పాపన్న పేరుగా మార్చారాలని ప్రభుత్వాన్ని కోరారు.వనపర్తి పట్టణంలో బి.సి వసతి గృహం అద్దె భవనాల్లో కొనసాగుతుందని, ప్రభుత్వం ద్వారా 1.5 ఎకరాల స్థలం కేటాయిస్తే మంచి వసతి గృహం నిర్మాణం చేసుకుంటామని జిల్లా కలెక్టర్ ను కోరారు.సర్దార్ సర్వాయి పాపన్న ఆశయాలను ఆచరణలో పెట్టడానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు. వనపర్తి గద్దర్ రాజారాం సర్వాయి పాపన్న గౌడ్ పై పాడిన పాట అందరిని ఆకర్షించింది.ఆర్డీఓ సుబ్రమణ్యం, బి.సి.సంక్షేమ శాఖ అధికారి పాండు, జిల్లా అధికారులు, సంఘ నాయకులు సైతం సర్వాయి పాపన్న చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.

# జిల్లాలో యూరియాకు ఎలాంటి కొరత లేదు



**- అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ యాదయ్య**



ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో ఆగస్ట్ 18 (నిజం చెపుతాం)సోమవారం రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామకృష్ణ రావు తో కలిసి ఆయా జిల్లాల్లో పంటల సాగు, యూరియా లభ్యత పై జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ ఈసారి ముందస్తు వర్షాలు పడటం ఆగస్టులో విస్తారంగా వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో రైతులకు అన్ని రకాల పంటలు సాగు చేసుకోవడానికి అవకాశం కలిగిందని ఈ నేపథ్యంలో రైతులకు అవసరమైన యూరియా ఇతర ఎరువులు అందుబాటులో ఉండే విధంగా జిల్లా కలెక్టర్లు చర్యలు తీసుకోవాలని సూచించారు.ముఖ్యంగా యూరియా విషయానికొస్తే భారతదేశానికి ఇతర దేశాల నుంచి రావాల్సిన యూరియా సకాలంలో రావడంలేదని అయినప్పటికిని తెలంగాణ రాష్ట్రంలో నిలువ ఉన్నటువంటి యూరియాను ఏ ఒక్క రైతుకు ఇబ్బందులు లేకుండా అందించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలియజేశారు. రైతులకు అవసరమైనటువంటి పంట పెట్టుబడి సహాయం రైతు భరోసా కింద సకాలంలో ఇవ్వడం జరిగిందని అదేవిధంగా రుణాలు అందించడం, విస్తారంగా వర్షాలు కురుస్తుండటం వంటి అనేక అంశాలు సానుకూలంగా ఉన్నాయని, యూరియా విషయంలో రైతులు ఇబ్బంది పడడానికి వీలులేదని తెలియజేశారు.జిల్లా కలెక్టర్లు ఎప్పటికప్పుడు క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ, ఎరువులు పక్కదారి పట్టకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటు ఏ మండలంలో రైతులకు యూరియా అవసరం ఉందో అట్టి మండలానికి వెంటనే యూరియా పంపించి సమస్యలు లేకుండా చూసుకోవాలని సూచించారు.రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామకృష్ణా రావు మాట్లాడుతూ యూరియా ఇండస్ట్రీలకు గాని ఇతర రాష్ట్రాలకు గానీ పక్కదారి పట్టకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.టాస్క్ ఫోర్స్ ఏర్పాటు చేసి డీలర్ల వద్ద ఉన్న యూరియా నిల్వలు, సొసైటీ వద్ద ఉన్న నిల్వలు తనిఖీ చేస్తూ ఉండాలని, వరుసగా అత్యధికంగా యూరియా కొనుగోలు చేసిన రైతుల వివరాలు తెలుసుకొని అనుమానం వస్తే సమగ్ర వివరాలు సేకరించాలని సూచించారు. సాధారణ యూరియా కు బదులుగా నానో యూరియా, నానో ఎరువుల వాడకం వల్ల కూడా రైతులకు అధిక దిగుబడి వస్తుందని అందువల్ల నానో యూరియా వాడకం పై రైతులకు అవగాహన కల్పించాలని సూచించారు.వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ యాదయ్య మాట్లాడుతూ గత సంవత్సరం ఖరీఫ్ పంటకు 16780 మెట్రిక్ టన్నుల యూరియా కేటాయించగా ఆగస్టు మాసం వరకు 10,209 మెట్రిక్ టన్నుల యూరియా వాడకం జరిగిందని తెలిపారు. ఈ సంవత్సరం వనపర్తి జిల్లాకు 19 మెట్రిక్ టన్నుల యూరియా కేటాయించడం జరిగిందని నేటి వరకు జిల్లాలో 12845 మెట్రిక్ టన్నుల యూరియా వాడకం జరిగిందని తెలిపారు.ప్రస్తుతం జిల్లాలో 2538 మెట్రిక్ టన్నుల యూరియా అందుబాటులో ఉందని, ఇందులో అత్యధికంగా డీలర్ల వద్ద 1526 మెట్రిక్ టన్నుల యూరియా అందుబాటులో ఉన్నట్లు తెలిపారు. యురియతో పాటు ఇతర క్యాంప్లెక్స్ ఎరువులు, డి. ఎ .పి తదితర ఎరువులు పుష్కలంగా ఉన్నాయని తెలిపారు. యూరియా తో పాటు ఫర్టిలైజర్ కొనాలని ఎవరైనా డీలర్లు రైతుకు వత్తిడి చేసినట్లు తెలిస్తే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. వనపర్తి జిల్లాలో యూరియా సమస్యలపై వెంటనే స్పందించేందుకు కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఎరువుల విషయంలో ఏమైనా సమస్యలు వస్తే 8977756114 మండల వ్యవసాయ అధికారి భాస్కర్ రెడ్డి నెంబర్ కు ఫిర్యాదు చేయాల్సిందిగా కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయడం జరిగింది. ఇప్పటి వరకు ఎలాంటి ఫిర్యాదులు కంట్రోల్ రూమ్ కి అందలేదని తెలిపారు.రానున్న మూడు నాలుగు రోజుల్లో జిల్లాకు మరో 1500 మెట్రిక్ టన్నుల యూరియా రాబోతుంది కాబట్టి జిల్లాలో ఎరువులకు ఎలాంటి ఇబ్బందులు లేవని తెలియజేశారువ్యవసాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ రఘునందన్ రావు, జిల్లా వ్యవసాయ అధికారి ఆంజనేయులు గౌడ్, ఎ.డి. ఎ లు, మార్కెటి శాఖ అధికారి, కో ఆపరేటివ్ అధికారి తదితరులు వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్నారు.

# ఘనంగా పాపన్న గౌడ్ 375వ జయంతి ఉత్సవాలు

**- వనపర్తి జిల్లా గౌడ సంఘం అధ్యక్షుడుపలుస శ్రీనివాస్ గౌడ్**




ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో ఆగస్ట్ 18 (నిజం చెపుతాం)సోమవారం రోజు రాజవ్ చౌరస్తా, మరియు కలెక్టర్ కార్యాలయంలో వనపర్తి జిల్లా గౌడ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా పాపన్న 375 జయంతి ఉత్సవాలు.సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 375వ జయంతి సందర్భంగా వనపర్తి జిల్లా గౌడ సంఘం అధ్యక్షుడుపలుస శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ బహుజన చక్రవర్తి సర్దార్ పాపన్న గౌడ్ విగ్రహం మే నెలలో భారీ ఎత్తున విగ్రహ ఆవిష్కరణ చేయబడును, పల్లెను కొడితే ఏమి పలం??? ఊరును కోడితే ఏమి ఫలము కొడితే గోల్కొండ కోటను కొట్టాలి అని దక్కన్ సామ్రాజ్యాన్ని స్థాపించిన తెలంగాణ బహుజన విప్లవ వీరుడు తొలి పోరాట యోధుడు తెలంగాణ ఆకాంక్షలు 375 ఏళ్ల క్రితమే ప్రపంచానికి చాటిచెప్పిన గొప్ప పోరాట యోధుడు స్ఫూర్తి ప్రదాత శ్రీ శ్రీ శ్రీ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ తల్లి పేరును ముందుగా పెట్టుకొని మీరు 20 కోటలను జయించి 30 ఏళ్లుగా పరిపాలించిన గొప్ప పోరాటం.శత్రుదుర్భేదమైన బలమైన సైన్యం కలిగిన మొఘల్ సామ్రాజ రాజు ఔరంగాజేబ్ హింసాత్మకమైన కఠినమైన చర్యలతో ప్రజలను బానిసలుగా చేసి పీడిస్తున్న మొగల సామ్రాజ్యంపై దండయాత్ర చేసి తెలంగాణ ప్రజలకు ఆనాడే స్వేచ్ఛ వాయువులు పిలిచే విధంగా పోరు విత్తనాలు జల్లి గోల్కొండ కోటని ఏలిన గొప్ప యోధుడుబహుజన చక్రవర్తి శ్రీశ్రీశ్రీ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ కొనియారూ.వనపర్తి జిల్లా గౌడ సంఘం అధ్యక్షుడుపలుస.శ్రీనివాస్ గౌడ్. మరియు. గౌరవ అధ్యక్షులు జడ్పీ వైస్ చైర్మన్ వామన్ గౌడ్ ,,,మాజీ మార్కెట్ చైర్మన్ రమేష్ గౌడ్, బి సి ఎఫ్ రాష్ట్ర

# ప్రజావాణి ఫిర్యాదుల పై ప్రత్యేక దృష్టి పెట్టండి..

**- అదనపు కలెక్టర్ రెవెన్యూ ఎన్. ఖీమ్యా నాయక్**



ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో ఆగస్ట్ 18 (నిజం చెపుతాం)ప్రజావాణిలో వచ్చే ఫిర్యాదులను నిర్లక్ష్యం చేయకుండా ఎప్పటికప్పుడు పరిష్కరించాలని అదనపు కలెక్టర్ అధికారులను ఆదేశించారు.సోమవారం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రెవెన్యూ ఖీమ్య నాయక్, అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు యాదయ్య, ఆర్డీఓ సుబ్రమణ్యంతో కలిసి ప్రజల నుండి అర్జీలు స్వీకరించారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణి సమస్యలపై ఎప్పటికప్పుడు స్పందిస్తూ, ఫిర్యాదుదారులకు తగిన సమాచారం అందించాల్సిన బాధ్యత అధికారులపై ఉందన్నారు. ముఖ్యమంత్రి ప్రజావాణి, మంత్రి ద్వారా ఈ జిల్లాకు సంబంధించిన ప్రజావాణి ఫిర్యాదులు, ప్రతి సోమవారం జిల్లా ప్రజావాణిలో వచ్చే ఫిర్యాదులను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ఈరోజు ప్రజావాణికి మొత్తం 22 ఫిర్యాదులు వచ్చాయి.ప్రజల ఫిర్యాదులు సాధ్యమైనంత త్వరగా పరిష్కరించేందుకు అధికారులు కృషి చేయాలని అధికారులను సూచించారు.ప్రజావాణి కార్యక్రమానికి అన్ని శాఖల జిల్లా అధికారులు, టి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మండల అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

# భాధితుల సమస్యలు త్వరగా పరిష్కరించాలి..

**- జిల్లా ఎస్పీ రావుల గిరిధర్**




ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో ఆగస్ట్ 18 (నిజం చెపుతాం)ప్రజావాణి”లో జిల్లా ఎస్పీ కి తమ సమస్యలను తెలుపుకున్న 16 మంది భాదితులు.ప్రజావాణికార్యక్రమంలో భాగంగా జిల్లా పోలీసు కార్యాలయానికి వివిధ రకాల సమస్యలతో వచ్చిన 16 మంది భాదితుల సమస్యలను జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ ఐపీఎస్ అడిగి తెలుసుకున్నారు. భాధితుల సమస్యల సత్వర పరిష్కారానికి సంబంధిత అధికారులు తక్షణమే విచారణ చేపట్టి బాధితులకు న్యాయం చేకూర్చాలని ఆదేశించారు. జిల్లాలోని పలు పోలీస్టేషన్లలో నమోదైన కేసుల విచారణలో జాప్యం జరగకుండా వీలైనంత త్వరగా పరిష్కరించి బాధితులకు న్యాయం చేకూర్చాలని అధికారులకు ఎస్పీ ఆదేశించారు.ప్రజావాణిలో మొత్తం 16 ఫిర్యాదులు 06,భూ ఫిర్యాదులు 06, పరస్పర గొడవలు04, భార్యాభర్తలకు సంబంధించిన ఫిర్యాదులు వున్నాయి.

# దెబ్బతిన్న పంటల పరిశీలన

తలమడుగు ఆగస్టు 18( నిజం చెపుతాం ప్రతినిధి ): ఇటీవల కురిసిన భారీ వర్షాల కారణం గా దెబ్బతిన్న పంటలను జిల్లా వ్యవసాయ అధికారి శ్రీధర్ స్వామి మండల వ్యవసాయ అధికారి ప్రమోద్ రెడ్డి తలమడుగు వ్యవసాయ విస్తరణ అధికారిని స్ఫూర్తి తో కలసి పరిశీలించారు తలమడుగు మండల కేంద్రం లో దెబ్బతిన్న పంటలను పరిశీలించి రైతులతో కలసి మాట్లాడడం జరిగింది పంటలలో నీరు ఎక్కువ గా నిలువ లేకుండా చూసుకోవాలని అవసరం అయితే చిన్నపాటి కాలువ లాగా చేసుకొని పంట పొలం నుండి నీరు బయటకి వెళ్లే విధంగా రైతులు చూసుకోవాలని అదే విధంగా అంతర సాగు చేపట్టాలని అధిక తేమ ఉంటే పత్తి పంటలో పారా విల్ట్ వ్యాధి వచ్చే అవకాశం ఉందని దీనికి గాను రైతులు కాపర్ ఆక్సీ క్లోరైడ్ తో పంట పొలాన్ని తడపాలని మల్టికే లేదా యూరియా ను తగిన మోతాదు లో పిచికారీ చేసుకోవాలని తెలిపారు



రైతులు అదైర్యాపడవద్దని వ్యవసాయ అధికారులు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటారని తెలిపారు వీరి వెంట రైతులు రామ్ రెడ్డి ఇంద్రసేన రెడ్డి ప్రేమేందర్ రెడ్డి భూమయ్య తదితరులు ఉన్నారుట

# తక్షణమే ప్రభుత్వం రైతులను ఆదుకోవాలి

**- రుయ్యాడిలో భారీ వర్షంతో నష్టపోయిన పంట పొలాలను పరిశీలించిన బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాధవ్**

తలమడుగు ఆగస్టు 17( నిజం చెపుతాం ప్రతినిధి ): భారీ వర్షాల వల్ల పంటలను నష్టపోయిన రైతులకు ప్రభుత్వం వెంటనే నష్ట పరిహారం అందించాలని ఎమ్మెల్యే అనిల్ జాధవ్ అన్నారు గత రెండు రోజుల నుండి కురుస్తున్న భారి వర్షాలకు నీట మునిగిన తలమడుగు మండలంలోని రుయ్యాడి గ్రామంలో సోమవారం బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాధవ్ పర్యటించి పంట పొలాలను పరిశీలించారు రైతులతో మాట్లాడి వారికి ప్రభుత్వం నుంచి నష్టపరిహారం అందేవరకు అండగా ఉంటామని ధైర్యంగా ఉండాలని ఎవ్వరు కూడా అధైర్య పడవద్దని అన్నారు బీఆర్ఎస్ పార్టీ తరపున కోట్లాడి ఎకరాకు రూ. 25 వేలు నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేస్తున్నామని అన్నారు త్వరగా రైతులకు నష్టపరిహారం అందేలా ప్రభుత్వాన్ని కోరుతామని తెలిపారు ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో రాజ్ మోహన్ ఎంపిడిఓ శంకర్ మండల వ్యవసాయ అధికారి ప్రమోద్ రెడ్డి ఏఈవో కీర్తి మండల నాయకులు మెట్టె కిరణ్ తోట వెంకటేష్ నీట్యాధి గంగాధర్ తిరుమల గౌడ్ సుదర్శన్ రెడ్డి సతీష్ రెడ్డి బొజ్జ ప్రవీణ్ నాయకులు కార్యకర్తలు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు



# కొత్తపేట గ్రామంలో ఘనంగా తీజ్ పండగ వేడుకలు

జన్నారం,ఆగస్టు 18,(నిజం చెపుతాం న్యూస్) జన్నారం మండలం కేంద్రంలోని కొత్తపేట గ్రామంలోని తండాలో తీజ్ పండుగ అంగరంగ వైభవంగా నిర్వహించారు.బంజారా,లంబాడీ సంస్కృతి సాంప్రదాయానికి చాటి చెప్పే పండుగలలో అతి ముఖ్యమైనది 'తీజ్ పండుగ'. తీజ్ అనగా గోదుమ మొలకలు అని అర్థం. ఈ పండుగను పెళ్ళి కాని అమ్మాయిలు శ్రావణమాసములో భక్తి శ్రద్ధలతో తొమ్మిది రోజులు అత్యంత వైభవంగా జరుపుకుంటారు.రాష్ట్ర వ్యాప్తంగా గిరిజన లంబాడీల ఆరిద్యదైవం సేవల మహారాజని తీజ్ పండుగ రోజున పూజించుకుంటారు. తీజ్ పండుగ రోజున సెలవు దినంగా ప్రకటించాలని గిరిజన లంబాడీల డిమాండ్ ప్రభుత్వానికి కోరనైనది.ఈ విషయంలో ప్రభుత్వం వెంటనే నిర్ణయించి గిరిజనులకు న్యాయం చేయాలని లంబాడీలు ప్రభుత్వం కోరనైనది.ఇది శివుడు మరియు పార్వతి దేవిల మధ్య ప్రేమ మరియు బంధాన్ని సూచిస్తుంది.తీజ్ పండుగలో,మహిళలు ఉపవాసం ఉండి,ప్రార్థనలు చేస్తారు.తమ భర్తల ఆరోగ్యం,దీర్ఘాయువు కోసం కోరుకుంటారు.ఈ పండుగను సాధారణంగా శ్రావణ మాసంలో జరుపుకుంటారు. తీజ్ పండుగ మహిళల మధ్య బంధాన్ని బలోపేతం చేస్తుంది.తీజ్ పండుగను చాలా ఉత్సాహంగా జరుపుకుంటారు.ఈ పండుగను సాధారణంగా నృత్యాలు, పాటలు, ఆటలు మరియు ఇతర



వినోద కార్యక్రమాలతో జరుపుకుంటారు.తీజ్ పండుగ అనేది కేవలం ఒక మతపరమైన పండుగ మాత్రమే కాదు, ఇది మహిళల బలం, భక్తి మరియు ప్రేమ యొక్క పండుగ కూడా.ఇది మహిళల మధ్య బంధాన్ని బలోపేతం చేస్తుంది మరియు వారి కుటుంబాలకు ఆనందాన్ని తెస్తుంది.ఈ కార్యక్రమంలో తీజ్ ఉత్సవ కార్యక్రమాలు చేసిన యువతులు,కొత్తపేట తాజా మాజీ సర్పంచ్ మాలోత్ ప్రేమ్ సింగ్,బిఆర్ఎస్ మండల యువ నాయకులు పవార్ దినేష్ నాయక్,రాథోడ్ జైవంత్ రావు, కాశీరాం,పవార్ తిరుపతి,జాదవ్ రాజేష్,రాథోడ్ గోపి,అనిల్,గోపాల్,నరేష్,తండా వాసులు పెద్దలు యువకులు,తదితరులు పాల్గొన్నారు...

# సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 375 వ జయంతి ఉత్సవాలు.

మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ ఆగస్టు 19 (నిజం చెపుతాం) సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 375వ జయంతి ఉత్సవాలను నెర్ధం భాస్కర్ గౌడ్ శ్రవణ్ గౌడ్, గజ్జెల సత్యరాజ్ గౌడ్ ,బూత్కురి నవీన్ గౌడ్ ఆధ్వర్యంలో సోమవారం నాడు చిలకనగర్,ఆదర్శ్ నగర్ లో పాపన్న విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించి, జయంతిని అంగరంగ వైభవంగా నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ నగరి గారి ప్రీతం స్థానిక కార్పొరేటర్ బనాల గీత ప్రవీణ్ ముదిరాజ్ ప్రముఖ గాయకుడు భిక్షు నాయక్ భూత్కూరి నవీన్ గౌడ్ , కొయ్యడ ప్రసాద్ గౌడ్, బజారు జగన్ గౌడ్, గోపు సదానంద్,తెలంగాణ జాగృతి అధికార ప్రతినిధి శ్రీకాంత్ గౌడ్, తెలంగాణ సంపత్, ముదిరాజ్ సంఘం అధ్యక్షులు కొంపల్లి రవీందర్ ముదిరాజ్, ఆనంద్ నగర్ కాలనీ అధ్యక్షులు అయిలి మధు గౌడ్, మాల సంఘం అధ్యక్షులు శేఖర్ మాస, మల్లికార్జున్ నగర్ అధ్యక్షులు అశోక్ చారి, ఎలుకట్టే ఆనంద్ గౌడ్, ఎర్ల పరమేష్, గంధ మల్ల జహంగీర్, బూడిద జహంగీర్ గౌడ్,పొన్నే బోయిన సుధాకర్,ఎక్కల దేవి నర్సింలు, సదానంద్ చారి, పరమేష్ వేముల, చిలుకూరి శ్రీకాంత్, ప్రశాంత్ గౌడ్, మల్లెం నరేష్ గౌడ్, పాతూరి శ్రీనివాస్



గౌడ్, కోలా సతీష్ గౌడ్, వంగ రాజు గౌడ్, కొక్కొండ జగన్, రామానుజం, కట్ట వీరారెడ్డి, నాగు సత్యనారాయణ, కొండల్ యాదవ్, నాగరాజు గౌడ్, రాజ్ కుమార్, బాల్ నరసింహ, సర్దార్ సర్వాయి పాపన్న సంఘం రాష్ట్ర అధ్యక్షులు పంజాల శ్రవణ్ కుమార్ గౌడ్ పిలుపు మేరకు చిలకనగర్ గౌడ సంఘము నాయకులు,,అన్ని పార్టీల నాయకులు,బడుగు బలహీన వర్గాలు,సబ్బండవర్గాల ప్రజలు పాల్గొని జయప్రదం చేయడం జరిగింది.పాపన్న ఆశయాలు కోసం అందరం కలిసి పని చెయ్యాలని నినాదించాడు

# తెలంగాణ బడుగు వర్గాల ఆరాధ్యుడు రాబిన్ హుడ్ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్

**- బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మేడ్చల్ నియోజకవర్గ కాంటెస్టెడ్ ఎమ్మెల్యే అభ్యర్థి ఏనుగు సుదర్శన్ రెడ్డీ**

మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ ఆగస్టు 19 (నిజం చెపుతాం)దేశ స్వాతంత్ర్యానికి పూర్వమే తెలంగాణ ప్రాంత ప్రజానీకానికి భూస్వాములు గడీలలోని దొరలు ముస్లిం పాలకులను ఎదిరించి ధిక్కార స్వరాన్ని నేర్పించిన మహనీయుడు సర్వాయి పాపన్న అని నేటి సమాజంలో పాలకుల తీరు పట్ల విసుగు చెందిన ప్రజలు మళ్ళీ సర్వాయి పాపన్న గౌడ్ స్ఫూర్తితో పోరాట పంథాను ఎంచుకోవాలని పిలుపునిచ్చిన సుదర్శన్ రెడ్డి సోమవారం ఘట్కేసర్ మున్సిపాలిటీ లోని పాపన్న చౌరస్తాలో సర్వాయి పాపన్న గౌడ్ 375 వ జయంతిని పురస్కరించుకొని వారి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు....



# తెలంగాణ భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యాలయంలో ఘనంగా సర్దార్ సర్వాయి పాపన్న జయంతి వేడుకలు

**- ముఖ్యఅతిథిగా తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు నారపరాజు రామచంద్రరావు,**

మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ ఆగస్టు 19 (నిజం చెపుతాం)తెలంగాణ భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యాలయంలో సర్దార్ సర్వాయి పాపన్న 375వ జయంతి ని ఘనంగా జరిపారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తెలంగాణ భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షులు నారపరాజు రామచంద్ర రావు సర్దార్ సర్వాయి పాపన్న చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు అనంతరం బిజెపి ఓబీసీ మోర్చా అధ్యక్షుడు గంధమల్ల ఆనంద గౌడ్ మాజీ ఎంపీ బూర నర్సయ్య గౌడ్ బీజేపీ సీనియర్ నాయకులు మురలీధర్ గౌడ్ తాడూరి శ్రీనివాస్ వీరేందర్ గౌడ్ సర్దార్ సర్వాయి పాపన్న సంఘం రాష్ట్ర అధ్యక్షులు పంజాల శ్రవణ్ కుమార్ గౌడ్ గీత సెల్ రాష్ట్ర కన్వీనర్ పటేల్ వెంకటేష్ గౌడ్ తీగల రామన్న గౌడ్ సర్దార్ సర్వాయి పాపన్న సంఘం రాష్ట్ర కార్యదర్శి గీత సెల్ కు కన్వీనర్ కిరణ్ గౌడ్ కృష్ణ గౌడ్ మీరయ్య గౌడ్ వెంకటేష్ బొంగు రఘుగౌడ్ బుర్ర మర్సూర్ గౌడ్ సినీ నటులు వెంకటేష్ అనుదీప్ రెడ్డి గోపగౌని నాని గౌడ్ నితీష్ బాబు తదితరులు పాల్గొన్నారు





# పోతంగల్ - సిర్పూర్ కు రాకపోకలు నిలిచిపోయాయి

ఆగస్టు 18 కోటగిరి (నిజం చెపుతాం) పోతంగల్ – సిర్పూర్ వెళ్లే రహదారిలో వంతెన పైనుండి నీటి ప్రవాహం ఎక్కువగా ఉండడంతో బ్రిడ్జి పైనుండి నీరు పొంగిపొర్లుతున్ననందున బ్రిడ్జి మునిగిపోవడంతో ప్రజలకు పోతంగల్ మండల కేంద్రానికి రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. ఎగువన ఉన్న నిజం సాగర్ ప్రాజెక్టు 13 గేట్లు ఎత్తేసి క్యూసెక్కుల నీరు వదలడం వలన దిగువన ఉన్న పలు గ్రామ శివారులు జలమయమయ్యాయి. ఆరుకాలం పండించిన పంట నీట మునగడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు



# ఉప్పల్ డివిజన్ సమస్యలపై డిప్యూటీ కమిషనర్ తో చర్చించిన బిజెపి డివిజన్ అధ్యక్షుడు మార్నేని ఫణిందర్

మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ ఆగస్టు 19 (నిజం చెపుతాం) ఉప్పల్ బిజెపి అధ్యక్షుడు ఫణిందర్ ఆధ్వర్యంలో జిహెచ్ఎంసి ప్రజావాణిలో ఉప్పల్ సర్కిల్ డిసి రాజు ను కలిసి డివిజన్లోని పలు సమస్యలపై రిప్రజెంటేషన్ ఇవ్వడం జరిగింది, ఈ సందర్భంగా ఫణీంద్ర డిసి రాజు తోటి మాట్లాడుతూ ఉప్పల్ డివిజన్లోని పలు కాలనీలలో రోడ్ల పరిస్థితి అధ్వానంగా ఉంది ఎక్కడపడితే అక్కడ గుంతలు తోవ్వున్నాయని డి సి కి వివరిస్తూ రానున్నది వినాయక చవితి పండుగ సందర్భంగా మండపాలకి వినాయకుని ప్రతిమలు తీసుకురావాలంటే చాలా ఇబ్బందికరంగా మారాయని కొన్నిచోట్ల రోడ్లు రిపేర్ చేసేటప్పుడు ఆల్టర్నేట్ రోడ్డు కూడా దుర్వినియోగంగా ఉందని ఎక్కడబడితే అక్కడ దుర్గంధం వాసన వస్తుందని శానిటేషన్ వర్క్స్ కూడా సరిగ్గా చేపట్టలేదని అన్నారు ఈ కార్యక్రమంలో డివిజన్ ప్రధాన కార్యదర్శి తీగ విఠల్ రావు



ముదిరాజ్ సీనియర్ నాయకులు శ్రీధర్ గుప్తా కార్యవర్గ సభ్యులు నవీన్ , ఉదయ్, కార్తీక్, భాస్కర్ గౌడ్,దయాకర్, వెంకటేష్ గౌడ్, శ్రీనివాస్,భాస్కర్ బండారి, గణేష్, సుధాకర్, కుమార్, నరేష్, తదితరులు పాల్గొన్నారు.ా

# (ఎస్సీ )దళిత కాలనీలో సిసి రోడ్లు మురికి కాలువ నిర్మాణాలు చేపట్టాలి: సిపిఎం

వంగూర్ ఆగస్టు 18(నిజం చెపుతాం)
మండల కేంద్రమైన వంగూరు (ఎస్సీ) దళిత కాలనీలో సిసి రోడ్లు మురికి కాల్వ నిర్మాణాలు చేపట్టాలని సిపిఎం హైదరాబాద్ సౌత్ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సిపిఎం మండల నాయకులు బి శివరాములు బి బాలస్వామి డిమాండ్ చేశారు సోమవారం వంగూరు మండల కేంద్రంలోని ఎస్సీ కాలనీలో సిపిఎం చేపట్టిన స్థానిక సమస్యల సర్వే సందర్భంగా వారు మాట్లాడారు స్థానిక సమస్యల సర్వేకు ముఖ్య అతిథులుగా హైదరాబాద్ సౌత్ జిల్లా కార్యదర్శి మీసాల శ్రావణ్ కుమార్ పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా దళిత కాలనీలో సిపిఎం నాయకులు పర్యటించి ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను కాలనీవాసులను అడిగి తెలుసుకున్నారు ప్రజలు అనేక సమస్యలను సిపిఎం బృందానికి తెలియజేశారు అనంతరం కాలనీ వాసులతో కలిసి రోడ్లపై నిలిచిన మురికి నీరు వర్షపు నీటిలో వినూత్నంగా వరి నాట్లు వేసి తమ నిరసన ను తెలియజేశారు .ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎస్సీ కాలనీ ఏర్పడి 28 నుండి 46 సంవత్సరాలు అవుతున్న సిసి రోడ్లు మురుగు కాలువలు లేక రోడ్లపై నీరు నిలిచి చెరువులను కుంటలను తలపించే విధంగా ఉన్నదని వారు ఆవేదన వ్యక్తం చేశారు అధికార దృష్టికి తీసుకొని పోయిన పట్టించుకోలేదని అన్నారు. ఇటీవల కురిసిన వర్షానికి రోడ్లపై నీరు నిలిచి ఇంట్లో నుండి బయటికి వెళ్లడానికి వీలు లేకుండా ఉంటున్న పరిస్థితి ఏర్పడిందని అన్నారు దోమలకు నిలయాలుగా మారి విష జ్వరాలు సోకి అనారోగ్యానికి గురి అవుతున్నారని అన్నారు .కాలనీలో మట్టి రోడ్లకు ఇరువైపులా చెట్లు పెరిగి పాములతో తేళ్లతో దిన గండంగా బతక వలసిన పరిస్థితి ఏర్పడిందని అన్నారు మండల కేంద్రంలోని దళితవాడలో సమస్యల సుడిగుండంలో కొట్టుమిట్టాడుతుంటే గ్రామాలలో సమస్యలు ఏరకంగా ఉంటాయో అర్థం చేసుకోవచ్చని ఆందోళన వ్యక్తం చేశారు. సంవత్సరాల తరబడి ప్రజా ప్రతినిధులకు అధికారులకు విన్నవించిన పట్టించుకోలేదని కాలనీవాసులు తమ దృష్టికి తీసుకువచ్చారు పోస్ట్ ఆఫీస్ నుండి సర్వారెడ్డిపల్లికి వెళ్లే ప్రధాన రహదారి ఇండ్ల మధ్యలో ఎప్పుడు అధికారులు నాయకులు కార్లు ద్విచక్ర వాహన చోదకులు పాదా చారులు రద్దీగా ఉండే రోడ్డుపై నీటిగుంటలా మారిన అధికారులు చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారని అన్నారు. ఇప్పటికైనా ప్రజా ప్రతినిధులు అధికారులు స్పందించి సమస్యలను వెంటనే పరిష్కరించాలని లేనిపక్షంలో కాలనీ వాసులను కదిలించి ఎంపీడీవో కార్యాలయాన్ని ముట్టడిస్తామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కాలనీవాసులు రామస్వామి చంద్రయ్య ఎట్టయ్య శ్రీనివాసులు చంద్రయ్య రమేష్ పద్మమ్మ గెలవమ్మా మాదుగుల పద్మమ్మ రాములమ్మ పద్మ తదితరులు పాల్గొన్నారు.



# తొమ్మిది రేకుల గ్రామంలో ఉందమ్మా బోనాల ఉత్సవాలు

కేశంపేట ఆగస్టు 18(నిజం చెపుతాం)కేశంపేట మండల పరిధిలోని తొమ్మిది రేకుల గ్రామంలోఅంగరంగ వైభవంగా తొమ్మిదిరేకుల గ్రామ ఈదమ్మ బోనాల ఉత్సవాలు గత 8 సంవత్సరాలుగా గ్రామం లో ఈదమ్మ బోనాల పండుగ రజకుల ఆధ్వర్యంలో వైభవంగా అమ్మా వారి బోనాల జరుపుతున్నారు. ఈ కార్యక్రమంలో తొమ్మిది రేకుల గ్రామా రజకాభివృద్ధి సంఘం తరపున కార్యక్రమం నిర్వహించారు.



## నేతాజీ నగర్ కాలనీలో నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి.



శేరిలింగంపల్లి, ఆగస్టు 18 నిజం చెపుతాం ( శ్రీకాంత్ ) : – తెలంగాణ రాష్ట్ర బీసీ ఐక్యవేదిక అధ్యక్షులు బేరి రామచంద్ర యాదవ్ ఆధ్వర్యంలో శేరిలింగంపల్లి నియోజక వర్గం గచ్చిబౌలి డివిజన్ నేతాజీ నగర్ లో నేతా జీ సుభాష్ చంద్రబోస్ జయంతి ఘనంగా జరుపుకున్నారు. నేతాజీ నగర్ లో నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతిని తెలంగాణ రాష్ట్ర బిసి ఐక్యవేదిక అధ్యక్షులు వీరి రామచంద్ర యాదవ్ ఆధ్వర్యంలో సుభాష్ చంద్రబోస్ జయంతి వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో ప్రొఫెసర్ ఖాసిం సార్ గుల్మోహర్ పార్క్ అధ్యక్షులు, నేతాజీ నగర్ కాలనీ అధ్యక్షులు బేరి రామచంద్ర యాదవ్, బీసీ ఫెడరేషన్ అధ్యక్షులు ఆర్కే సాయన్న ముదిరాజ్, నేతాజీ నగర్ ఉపాధ్యక్షులు నరసింహ యాదవ్, రాయుడు యువజన సంఘం కార్యవర్గం కార్యకర్తలు మహిళా మణులు కాలనీ పెద్దలు అందరూ పాల్గొని సుభాష్ చంద్రబోస్ చిత్రపటానికి పూలతో పూల మాలలతో సత్కరించి కొబ్బరికాయలు కొట్టి ఘనంగా నివాళులర్పించడం జరిగింది. బేరి రామచంద్ర యాదవ్ తన సందేశంలో సుభాష్ చంద్రబోస్ స్వాతంత్ర సమరయోధులు గాంధీజీకి అండగా ఉంటూ అనేక కార్యక్రమాలలో పాల్గొని స్వాతంత్రం సంపాదించడం జరిగింది భారతదేశంలో మొట్టమొదట భారతీయ స్వాతంత్ర జండా ఎగరేసింది సుభాష్ చంద్రబోస్ గారి ఒకప్పుడు గాంధీ గారితో పోటీపడి కాంగ్రెస్ అధ్యక్ష పదవికి జరిగిన ఎన్నికల్లో పట్టాభి సీతారామ రావు గారిని ఓడించి కాంగ్రెస్ అధ్యక్ష పదవి చేపట్టడం జరిగింది కొన్ని కారణాలవల్ల నెహ్రూ మహాత్మా గాంధీ తో విభేదాలు ఏర్పడడంతో రాజీనామా చేసి ప్రత్యక్షంగా యుద్ధంలో పాల్గొన్న ముఖ్యమని జర్మనీ జపాన్ విదేశాలను సందర్శించి ఆ క్రమంలో హిట్లర్ గారి నుండి కూడా స్వాతంత్ర సమరానికి మద్దతు పలకాలని యుద్ధ ఖైదీలుగా ఉన్న జపాన్లో జర్మనీలు భారతీయ సైనికులు నియకం చేసి ఆజాద్ హింద్ జై హింద్ అనే నినాదంతో మణిపూర్ లో జపాన్ సాయంతో భారతీయ స్వాతంత్ర జెండా ఎగరవేయడం కూడా జరిగింది. సుభాష్ చంద్రబోస్ యొక్క సేవలను ఆయనే త్యాగం పోరాటం చేసుకుంటూ ఒకవేళ బ్రతికి ఉండి భారతదేశానికి వస్తే ప్రధానమంత్రి అయ్యేవారు. అందరు జ్ఞాపక తెచ్చుకుంటూ ఘనంగా నివాళు లర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మహిళలు యువత కాలనీ పెద్దలు ముఖ్యంగా గుల్ మోర్ పార్క్ కాలనీ అధ్యక్షులు షేక్ కాసిం, భేరి రామచంద్ర యాదవ్, కె నరసింహా యాదవ్, ఆర్కే సాయన్న ముదిరాజ్, కాలనీ ఉపాధ్యక్షుడు రాయుడు, బాలరాజ్ సాగర్, డీజే భువన్, లవణాచారి, బేరి చంద్రశేఖర్ యాదవ్, మహిళా సోదరీమణులు మనీ మేఘాల,, కానీ పెద్దలు యువజన నాయకులు తదితరులు పాల్గొని ఘనంగా నివాళులర్పించడం జరిగింది.

## హుజూర్ నగర్ ఏరియా హాస్పిటల్ లో పలుఅభివృద్ధి కార్యక్రమాలు

# ప్రారంభించిన మంత్రి ఉత్తమ కుమార్ రెడ్డి





హుజూర్ నగర్ ఆగస్టు 18 నిజం చెపుతాం న్యూస్ హుజూర్నగర్ ప్రాంతీయ ఆసుపత్రిలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు ప్రారంభోత్సవాలు చేశారు మూడు కోట్ల 60 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించనున్న ఓపి బ్లాక్ నూతన విభాగం, ధోబిఘాట్, పార్కింగ్ షెడ్లకు శంకుస్థాపన చేశారు. కోటి 25 లక్షల రూపాయల వ్యయంతో ఆస్పత్రిలో నిర్మించిన డయాలసిస్ రక్త నిధి కేంద్రాలను ప్రారంభించారు. అంతేకాక మూడు కోట్ల రూపాయల వ్యయంతో ఆసుపత్రిలో ఏర్పాటు చేసిన సిటీ స్కాన్ మిషన్ ను మంత్రి ప్రారంభించారుఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ హుజూర్నగర్ నియోజకవర్గ లోని నిరుపేద ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ, బీసీ వర్గాల ప్రజలకు విలువైన వైద్య సౌకర్యాలను ప్రభుత్వం ద్వారా అందించేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు. ధనవంతుడు ప్రైవేట్ ఆస్పత్రికి వెళ్లి చికిత్స చేయించుకుంటాడని, నిరుపేదలకు ప్రభుత్వం ద్వారా మెరుగైన వైద్య సేవలు అందించడం తమ బాధ్యతని తెలిపారు. హుజూర్నగర్ ఆసుపత్రి అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానని చెప్పారు.గతంలో హుజూర్నగర్లో కేవలం చిన్న ఆసుపత్రి మాత్రమే ఉండిందని, తాను శాసనసభ్యునిగా ఉన్న సమయంలోనే మాజీ ముఖ్యమంత్రి రోశయ్యతో మాట్లాడి 100 పడకల ఆసుపత్రిని మంజూరు చేయించిన విషయాన్ని మంత్రి గుర్తు చేశారు. హుజూర్నగర్ నియోజకవర్గంలో , వైద్య సదుపాయాల మెరుగునకు తాను తపస్సులా యజ్ఞం చేస్తున్నానని చెప్పారు. అంతేకాక నియోజకవర్గంలో విద్య ,వైద్యం, తాగునీరు, సాగునీరు, విద్యుత్, రహదారుల లో ప్రగతి సాధిస్తున్నామని ఈ విషయాన్ని ప్రజలు గమనించాలని కోరారు. ఏడున్నర కోట్ల రూపాయలతో జూనియర్ కళాశాల భవనాన్ని ,నాలుగున్నర కోట్లతో డిగ్రీ కళాశాల భవనాలు మంజూరు కాగా నిర్మాణంలో ఉన్నాయని తెలిపారు. గుట్ట వద్ద 2160 సింగిల్ బెడ్ రూమ్ ఇండ్లను నిర్మించామని, నియోజకవర్గంలో నూతన రహదారులను మంజూరు చేయించామని, కృష్ణ, మూసి నదులపై కొత్త లిఫ్టులను మంజూరు తో పాటు, పాత వాటిని పటిష్టం చేస్తున్నామని ఈ పనులన్నీ కొనసాగుతున్నాయని తెలిపారు. మెరుగైన విద్యుత్ కోసం కొత్త సబ్ స్టేషన్ ల మంజూరుతో పాటు, పాత వాటిని పటిష్టం చేస్తున్నామని చెప్పారు. నియోజకవర్గానికి ఐటీఐ తోపాటు, అడ్వాన్సుడ్ టెక్నాలజీ కేంద్రాన్ని మంజూరు చేయించామని, నాలుగు కోట్ల రూపాయలతో కొత్త బస్టాండును మంజూరు చేయించానని తెలిపారు. గరిడేపల్లిలో 250 కోట్ల రూపాయలతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలను మంజూరు చేయించామని, మిట్టపల్లి, జాన్ పహాడ్ పుణ్యక్షేత్రాలకు పెద్ద ఎత్తున నిధులు తీసుకొచ్చి అభివృద్ధి చేస్తున్నామని చెప్పారు. 50 లక్షల రూపాయలతో గుట్ట వద్ద క్రిస్టియన్ బరియల్ గ్రౌండ్ మంజూరు చేయడం జరిగిందని, అలాగే గరిడేపల్లిలో సైతం మంజూరు చేయించామని, గుట్ట వద్దకు రహదారి నిర్మాణానికి 10 కోట్ల రూపాయలు మంజూరు చేశామన్నారు. హుజూర్నగర్ నియోజకవర్గాన్ని రాష్ట్రంలోనే నంబర్ వన్ గా నిల్పానాలన్నది తన తపనని చెప్పారు. నియోజకవర్గ ప్రజల జీవితాలలో వెలుగులను నింపి వారి జీవన ప్రమాణాలు మెరుగుపరిచేందుకు కృషి చేస్తున్నట్లు చెప్పారు మంత్రి వెంట జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ చంద్రశేఖర్, డి సి హెచ్ ఎస్ డాక్టర్ వెంకటేశ్వర్లు, డిప్యూటీ డిఎంహెచ్ ఓ జయ మనోహరి, ప్రాంతీయ ఆసుపత్రి సూపరింటిండెంట్ డాక్టర్ ప్రవీణ్ , గైనకాలజిస్ట్ వనజ ఆస్పత్రి వైద్యులు ,సిబ్బంది ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు

## కట్ట మైసమ్మ అమ్మవారికి గంగమ్మ అమ్మవారికి పూజా కార్యక్రమాలు నిర్వహించిన పల్లె ఆనంద్ కుమార్



కేశంపేట ఆగస్టు 18(నిజం చెపుతాం)కేశంపేట్ మండల్ కొండారెడ్డి పల్లి గ్రామంలోని పెద్ద చెరువు నిండి అలుగు పారుతుండడంతో కట్ట మైసమ్మ అమ్మవారికి, గంగమ్మ అమ్మవారికి గ్రామ ప్రజలతో కలిసి ఆనంద్ కుమార్ పూజా కార్యక్రమాలు నిర్వహించి మొక్కుబడులు చెల్లించడం జరిగింది పల్లె బ్రదర్ ఆధ్వర్యంలో వరుసగా నాలుగు సార్లు చెరువు నిండి అలుగు పారుతుండడంతో గ్రామస్తుల ఆనందాలకు అవధులు లేవు ప్రతి సంవత్సరం ఇదే విధంగా సమృద్ధిగా వర్షాలు కురిసి చెరువు నిండి పాడిపంటలతో సుఖ సంతోషాలతో గ్రామ ప్రజలు జీవనం కొనసాగించే విధంగా చూడాలని దేవతలను పల్లె ఆనంద్ కుమార్ ప్రార్థించడం జరిగింది ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు పామ్ శేఖర్ రెడ్డి మాజీ సర్పంచ్ రాజు మాజీ డిప్యూటీ సర్పంచులు సూరం శ్రీనివాస్ పెబ్బే శివకుమార్ కుమ్మరి సత్యనారాయణ గోవర్ధన్ రెడ్డి శ్యాం కుమార్ ఏర్పుల లింగం ఇటమోని బాలరాజ్ మంద వెంకటయ్య రామోజీ సూరం శేఖర్ బుర్రి మల్లేష్ గౌడ్ కుమ్మరి కరుణాకర్ ఎ శీను వట్టెల శ్రీశైలం పల్లె యాదయ్య ఏర్పుల లింగం శంకరయ్య అంజయ్య జంగయ్య వరుణ్ గౌడ్ డీజే మల్లేష్ మల్లయ్య రామస్వామి శ్రీశైలం గ్రామస్తులు గ్రామ యువకులు అధిక సంఖ్యలో పాల్గొని పూజా కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది

## నాగారం మండల రేషన్ డీలర్ మండల అధ్యక్షుడిగా కన్నబోయిన లింగయ్య యాదవ్



నాగారం ఆగస్టు 18. నిజం చెపుతాం నాగారం మండల రేషన్ డీలర్ల సంక్షేమ సంఘం నూతన అధ్యక్షుడిగా నాగారం గ్రామానికి చెందిన కన్నెబోయిన లింగయ్య అధ్యక్షుడిగా,ఉపాధ్యక్షులు ఎర్ర పుష్పాంజలి ,కార్యదర్శి గుండగాని వినిత ను సోమవారం ఏకగ్రీవంగాఎన్నుకున్నారు . మండల పరిధిలోని ఆయా16 గ్రామాల రేషన్ డీలర్ల సంక్షేమ సంఘం నూతన కమిటి తహసిల్దార్ కిషోర్ శర్మకు కమిటీ పత్రం అందజేశారు. ఈ సందర్భంగా లింగయ్య మాట్లాడుతూ నాపై నమ్మకంతో నా అధ్యక్ష ఎన్నికకుసహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు. రేషన్ డీలర్ల సంఘం యొక్క సమస్యల పరిష్కారం కోసం తన వంతు కృషిచేస్తాఅన్నారు.కార్యవర్గ సభ్యులు శైలజ , మాధవి, నాగమల్లయ్య, నరేష్, సూరయ్య, సత్యనారాయణ , రజిత , దేవకమ్మ, లక్ష్మి మట్టమ్మ , లింగారెడ్డి , ఏకలక్ష్మి తదితరులు ఉన్నారు

## త్రాగు నీటి సమస్యను పరిష్కరించాలని గ్రామ కార్యదర్శికి వినతి




నాగారం ఆగస్టు 18. నిజం చెపుతాం త్రాగునీటి సమస్యను పరిష్కరించాలని నాగారం మండలం నర్సింహుల గూడెం గ్రామానికి చెందిన గ్రామస్తులు సోమవారం నాడు గ్రామ కార్యదర్శికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ తమ గ్రామానికి వచ్చే త్రాగునీటి బోరు చెరువు ఆవరణలో ఉండడం వలన ఇటీవలే కురిసిన వర్షానికి చెరువు నిండి చెరువు ఆవరణలో ఉన్నటువంటి బోరులోకి మురికి నీరు వస్తుండడంతో నీరంతా మురికి మయం అయ్యాయని, గ్రామస్తులు తాగడానికి నీరు లేక అవస్థలు పడుతున్నారని మురికి నీరు ఎలా తాగాలని అన్నారు.ప్రస్తుతం వ్యవసాయ మోటార్ల వద్ద తాగునీరు తెచ్చుకుంటూ కాలం గడుపుతున్నామని కానీ ఇటీవలే కురుస్తున్న వర్షాలకు తాగునీరు కోసం వచ్చిన వారు ఎక్కడ విద్యుత్ షాక్ కు గురవుతారో అనిరైతులు మోటార్ లను బంద్ చేశారని అన్నారు.ప్రతి సంవత్సరం చెరువు నిండితే ఇదే పరిస్థితి ఎదురవుతుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.మురికి నీటి వాడకం వలన చర్మ వ్యాధులు వచ్చే అవకాశం ఉందని అన్నారు.ఉన్నతాధికారులు ప్రత్యేక చొరవ తీసుకొని నీటి సమస్యను శాశ్వతంగా పరిష్కరించాలని గ్రామస్తులు కోరారు.ఈ కార్యక్రమంలో గ్రామస్తులు పొర్ల పెద్దిరాజు,పొర్ల మల్లేష్,చెన్నబోయిన సైదులు,చారి,రవీందర్,వెంకన్న తదితరులు పాగొన్నారు

## అంబేద్కర్ యువజన సంఘం నూతన అధ్యక్షుడిగా వంగూరి సందీప్ ఎన్నిక



నాగారం ఆగస్టు 18. నిజం చెపుతాం నాగారం మండల పరిధిలోని ఈటూరు గ్రామ పంచాయతీలో అంబేద్కర్ యువజన సంఘం సమావేశం సోమవారం నాడు జరిగింది. సంఘం నూతన అధ్యక్షుడిగా వంగూరి సందీప్ ఏకిగ్రీవంగా ఎన్నికయ్యారు.ఆయనతో పాటు గౌరవ అధ్యక్షులుగా రిటైర్డ్ బ్యాంకు మేనేజర్ పేరాల సోమయ్య, ఉపాధ్యక్షులుగా పోలేపాక అంజి, ప్రధాన కార్యదర్శిగా పేరాల వెంకటేష్,కోశాధికారిగా వంగూరి శశి కుమార్,సాంస్కృతిక కార్యదర్శిగా పేరాల గౌతమ్,క్రిడలా కార్యదర్శిగా బోడ లోకేష్, కార్యవర్గ సభ్యుడిగా వంగూరి శివ లు మొత్తం 8 మందితో నూతన కమిటీ ఎన్నికోవటం జరిగింది.ఈ సందర్భంగా అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు గా ఎన్నికైన వంగూరి సందీప్ మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాత బాబా సాహెబ్ అంబేద్కర్ పోరాట స్ఫూర్తితో 30 యేండ్ల క్రితం ఈటూరు గ్రామంలో అంబేద్కర్ యువజన సంఘం ఏర్పాటు చేశామని అలాంటి సంఘానికి అధ్యక్షులు గా ఎన్నికైనందుకు గర్వాంగా ఉందని అన్నారు. భారత రాజ్యాంగా స్పూర్తితో అంబేద్కర్ పోరాట స్ఫూర్తితో అంబేద్కర్ యువజనం సంఘం ఆధ్వర్యంలో లో గ్రామాల్లో అంటరాని తనానికి కుల, మత వివక్షలకి వ్యతిరేకంగా దోపిడీ లేని సమాజాన్ని నిర్మించటం కోసం జరిగే పోరాటల్లో మరియు ఆత్మ గౌరవ పోరాటల్లో భాగం భాగం అయితామని తెలియజేశారు. గ్రామాల్లో మూఢ నమ్మకాలకి వ్యతిరేకంగా ప్రజల్లో చైతన్యం తీసుకురావటానికి కృషి చేస్తామని అన్నారు.తన ఎన్నికకు సహకరించిన ప్రతి ఒక్కరికి పేరు పేరున ధన్యవాదాలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘం సీనియర్ సభ్యులు పేరాల కృష్ణ కుమార్, పేరాల వెంకటేష్, నాగిళ్ల కాశిమ్, వంగూరి అనిల్, ఎల్లి సైదులు, బోడ నరేష్, ఎల్లి అనిల్, యల బిక్షం, బోడ రాకేష్, మహంకాళి గణేష్, పేరాల గోపి తదితరులు పాల్గొన్నారు

## తొగర్రాయి గ్రామంలో ఘనంగా దహి హండి ఉట్టి కొట్టే ఉత్సవ సంబరాలు



కోదాడ రూరల్,ఆగస్టు 18( నిజం చెపుతాం) కృష్ణాష్టమి పండుగ సందర్భంగా కోదాడ మండలం తొగర్రాయి గ్రామంలో కొలువై ఉన్న శ్రీ వేణుగోపాల స్వామి ఆలయ చైర్మన్ అమర నాయిని వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో గ్రామ బొడ్రాయి సెంటర్ నందు దహి ఉట్టి కొట్టే కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. స్వామివారి పల్లకి సేవ ఊరేగింపు కార్యక్రమం అనంతరం స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి ఉట్టి కొట్టే కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా యువకులు, పిల్లలు, పెద్దలు వయస్సు తో సంబంధం లేకుండా ఉత్సాహంగా పాల్గొని కృష్ణుని లీలలు గుర్తు చేసుకుంటూ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వెంకటేశ్వరరావు మాట్లాడుతూ. శ్రావణ మాసంలో వచ్చే కృష్ణాష్టమి పండుగకు చాలా ప్రాధాన్యత ఉంటుంది. ముఖ్యంగా కృష్ణాష్టమి పండుగ రోజు చాలా ప్రాంతాలలో ఉట్లు ఏర్పాటు చేసి వాటిని కొడుతుంటారు. అసలు కృష్ణాష్టమికి ఓట్లు ఎందుకు కొడతారో చాలామందికి తెలియదు. ఇదో ధర్మ సందేహంగా ఉంటుంది. సాధారణంగా శ్రీకృష్ణుడు చిన్నతనంలో ఉండగా పలువురి ఇళ్లలోకి ప్రవేశించి పాలు, పెరుగు ఉట్టిలో పెట్టి అందకుండా పైన కట్టే వాళ్ళు అయితే కృష్ణుడు చాలా చిలిపిగా తన స్నేహితులను ఒంగోపెట్టి వాళ్ళ పైకి ఎక్కి ఉట్టిలోని పాలు పెరుగు దొంగతనం చేసి తినేవాడు. ఇప్పటి బాలలకు కృష్ణుడి అల్లరి గురించి తెలియజేసేందుకు ఉట్టి కొట్టే కార్యక్రమాన్ని నిర్వహిస్తుంటామన్నారు. ఈ కార్యక్రమంలో అమరబోయిన శ్రీను, అమరబోయిన నాగరాజు, అమరబోయిన మల్లికార్జున్, కన్నెబోయిన సింగరయ్య, కన్నెబోయిన వీరయ్య, శ్రీ వేణుగోపాల స్వామి ఆలయ అర్చకులు లక్ష్మణాచార్యులు, యాదవుల కుల పెద్ద అమరబోయిన కుల పెద్దలు, పిల్లలు యువకులు మరియు గ్రామస్తులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## సమస్యలను పరిష్కరించాలంటూ మంత్రి ఉత్తమ్ కు వినతిపత్రం అందజేత

కోదాడ, ఆగస్టు 18 ( నిజం చెపుతాం ) తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ కోదాడ విశ్రాంత ఉద్యోగులు రాష్ట్ర ఉపాధ్యక్షులు రావెళ్ల సీతారామయ్య ఆధ్వర్యంలో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డిని కలిసి వినతి పత్రాన్ని అందజేశారు. ప్రధానంగా ఉద్యోగ, ఉపాధ్యాయ, పెన్షనర్లు, పాత్రికేయులకు ఉచిత వైద్య పథకం అమలు చేయాలని, రిటైర్ అయ్యి చాలా కాలమవుతున్న నేటి వరకు బెనిఫిట్స్ అందక విశ్రాంత ఉద్యోగులు చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తక్షణమే ప్రధానమైనటువంటి సమస్యలను పరిష్కరించాలని వారిని కోరారు. ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ వీలైనంత త్వరలో తమ సమస్యలన్నింటినీ ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. వినతిపత్రం ఇచ్చిన వారిలో జిల్లా అధ్యక్షులు సుదర్శన్ రెడ్డి, వేనేపల్లి శ్రీనివాసరావు, బొల్లు రాంబాబు, పొట్ట జగన్మోహన్ రావు, విద్యాసాగర్, రఘువర ప్రసాద్, ఖలీల్ అహ్మద్, గడ్డం నరసయ్య, హరిబాబు, పిచ్చిరెడ్డి, ప్రభాకర్, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.



# దాతల సహకారాన్ని సద్వినియోగం చేసుకుని ఉన్నత శిఖరాలకు చేరుకోవాలి

**- ప్రభుత్వ పాఠశాలలో చదువుకునే పేద విద్యార్థులకు ఇంగ్లీష్ డిక్షనరీలు అందజేత....**

కోదాడ, ఆగస్టు 18 ( నిజం చెపుతాం )ప్రభుత్వ పాఠశాలలో చదువుకునే పేద విద్యార్థులు దాతలు అందించే సహకారాన్ని సద్వినియోగం చేసుకొని జీవితంలో ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని విశ్రాంత ఉద్యోగుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు రావెళ్ల సీతారామయ్య అన్నారు. సోమవారం కోదాడ పట్టణంలోని తమ్మర ప్రభుత్వ పాఠశాలలో ఆ సంఘం సూర్యాపేట జిల్లా అధ్యక్షులు సుదర్శన్ రెడ్డి మనవడి జన్మదినం సందర్భంగా పేద విద్యార్థులకు ఇంగ్లీష్ డిక్షనరీలు అందజేసి మాట్లాడారు. ప్రభుత్వ పాఠశాలలో చదువుకున్న వారు చాలామంది నేడు గొప్ప ప్రయోజకులు అయ్యారని విద్యార్థులు కష్టపడి చదివి తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు మంచి పేరు, ప్రఖ్యాతలు తీసుకురావాలన్నారు. విశ్రాంత ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో కూడా సామాజిక సేవలో భాగంగా అనేక స్వచ్ఛంద సేవా కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా



అధ్యక్షులు సుదర్శన్ రెడ్డి, కోదాడ యూనిట్ అధ్యక్షులు వేనేపల్లి శ్రీనివాసరావు, ప్రధాన కార్యదర్శి బోల్లు రాంబాబు, కార్యదర్శి కే విద్యాసాగర్ రావు, స్టేట్ కౌన్సిలర్ జగన్ మోహన్ రావు, రఘువర ప్రసాద్, గడ్డం నరసయ్య, హరిబాబు, ఖలీల్ అహ్మద్, శ్యాంసుందర్ రెడ్డి పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాజు ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# టిఆర్ఎస్(డి) పార్టీలో మహమ్మద్ గౌస్ ఖాద్రి చేరిక

**- 2009 లో కాంగ్రెస్ బహుదూర్పురా ఎమ్మెల్యే అభ్యర్థిగా చేయడం జరిగింది**

భద్రాచలం ఆగస్టు 18 (నిజం చెపుతాం న్యూస్) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:మహమ్మద్ గౌస్ ఖాద్రి 2009లో కాంగ్రెస్ ఎమ్మెల్యేగా బహదూర్పురా నియోజకవర్గము నుండి పోటీ చేశారు. వారు పాతబస్తీకి చెందినవారు. మహమ్మద్ గౌస్ ఖాద్రి పార్టీలో చేరడం ద్వారా జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలలో పార్టీకి బలం చేకూరడమే కాదు, హైదరాబాదులో మైనార్టీ కి చెందిన ఒక బలమైన లీడర్ పార్టీలోకి రావడం చాలా సంతోషదాయకం. 2009లో కాంగ్రెస్ పార్టీ ఆయన సేవలను గుర్తించి ఎమ్మెల్యే టికెట్ ను ఇవ్వడం జరిగింది. మహమ్మద్ గౌస్ ఖాద్రీ పాతబస్తీకి చెందిన మైనార్టీలో బలమైన లీడర్ మరియు మంచి క్యాడర్ కలిగిన నాయకుడు. హైదరాబాదులో టిఆర్ఎస్ (డి) పార్టీలోబలమైన లీడర్ చేరడం మామూలు విషయం కాదు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల నేపథ్యంలో పార్టీకి బలాన్ని చేకూర్చుతుంది. మహమ్మద్ గౌస్ ఖాద్రి గారితో సోమవారం ఉదయం నుండి పలుదాపాలుగా చర్చలు జరిపి వారిని పార్టీలో చేర్చుకోవడం జరిగినది. భవిష్యత్తులో వారికి ఉన్నత పదవులు



ఇస్తామని హామీ ఇవ్వడం జరిగినదిమహ్మద్ గౌస్ ఖాద్రి 2009లో కాంగ్రెస్ నుంచి పోటీ చేసి బలమైన లీడర్ గా గుర్తింపు పొందారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలలో ముస్లిం ఓట్స్ 1,50,000 ఉన్నాయని , మహ్మద్ గౌస్ ఖాదిరి పార్టీలో చేరడం ద్వారా జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలలో పార్టీ బలోపేతం అవుతుందని రాష్ట్ర అధ్యక్షులు నరాల సత్యనారాయణ తెలియజేశారు.

# బహుజన ధీరుడు సర్వాయి పాపన్న గౌడ్

**- ఘన నివాళులు అర్పించిన బహుజన నాయకులు బీసీ హక్కుల సాధన సమితి ధనుంజయ నాయుడు**

గరిడేపల్లి ఆగస్టు 18 (నిజం చెపుతాం)బహుజన దీరుడు గోల్కొండ ఖిల్లాను పాలించిన సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 375 జయంతి కార్యక్రమం సూర్యాపేట జిల్లా గరిడేపల్లి మండలం పొనుగోడు గ్రామంలో నిర్వహించారు. సోమవారం రోజు జరిగిన కార్యక్రమానికి హాజరైన బీసీ హక్కుల సాధన సమితి తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధూళిపాళ ధనుంజయ నాయుడు మాట్లాడుతూ తెలంగాణ తొలి రాజు, బహుజన రాజ్యాధికార పోరాట యోధుడు దొరల అరాచకాలు మొగలాయిల దౌర్జన్యాలను ఎదిరించి తెలంగాణ ప్రాంతాన్ని కాపాడిన సర్వారాయ్ పాపన్న గౌడ్ చరిత్ర పురుషుడని ఆయన అన్నారు. సర్వాయి పాపన్న గౌడ్ ను స్ఫూర్తిగా తీసుకొని సమాజం ముందుకు వెళ్లాలని కేవలం పిడికెడు మంది సైన్యంను సమీకరించి గోల్కొండ కోట రాజధానిగా బహుజన రాజ్యాన్ని స్థాపించిన ధీరుడు సర్వాయి పాపన్న అని ఆయన అన్నారు. అదేవిధంగా బిఆర్ఎస్ నియోజకవర్గ నాయకులు రాపోలు నవీన్ కుమార్ మాట్లాడుతూ సర్వాయి పాపన్న గౌడ్ తొలి బహుజన చక్రవర్తి అని స్వాతంత్ర సమరయోధులు బహుజనులు అందరిని ఐక్యం చేసి రాజ్యాధికారం కోసం పోరాడిన మొట్టమొదటి వ్యక్తి అని ఆయన



ఆశయ సాధన కోసం బీసీ ఎస్సీ ఎస్టీ మైనారిటీ వర్గాల ప్రజలు రాజ్యాధికారం కోసం పోరాడాలని ఆయన పిలుపునిచ్చారు సర్వాయి పాపన్న గౌడ్ నిరుపేద కుటుంబంలో పుట్టి నప్పటికీ గోల్కొండ కోట రాజుగా పరిపాలించడం ఎంతో గర్వించదగ్గ విషయమని బహుజన రాజ్యం కోసం సర్వాయి పాపన్న గౌడ్ పోరాటం చేయడం జరిగిందని, సర్వాయి పాపన్న గౌడ్ కన్న కలలను ఆయన ఆశయ సాధన కోసం బహుజనులంతా ఏకం కావాలని బహుజన రాజ్యం కావాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో బీసీ హక్కుల సాధన సమితి జిల్లా సహాయ కార్యదర్శి కొమ్రాజు వెంకట్, కొప్పు రామకృష్ణ, సామాజిక కార్యకర్త తక్కెళ్ళ నాగార్జున, కరుణాకర్, పరికె భరత్ తదితరులు పాల్గొన్నారు.

# సర్దార్ సర్వాయి పాపన్న 375 వ జయంతి వేడుకలు

**- గ్రామంలో పండుగ వాతావరణం సంఘ చైర్మన్ గంధసరి ఉపేందర్**

తిరుమలాయపాలెం, ఆగస్టు 18 నిజం చెబుతాం న్యూస్,, తిరుమలాయపాలెం,తెలుగునాటి చరిత్రలో ఓ వెలుగునక్షత్రంలా ప్రకాశించిన వీరశూరుడు, మొఘల్ సామ్రాజ్యాన్ని సవాల్ చేసిన మహావీరుడు, బహుజన బంధువు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ మహరాజ్ 375వ జయంతి వేడుకలు ఖమ్మం జిల్లా తిరుమలాయపాలెం మండలంలోని సుబ్లేడు గ్రామంలో వైభవంగా జరిగాయి.గ్రామ ప్రజల సమిష్టి కృషితో తొలిసారిగా నిర్వహించిన ఈ వేడుకలు సుబ్లేడు గ్రామంలో పండుగ వాతావరణాన్ని సృష్టించాయి. ఉదయం నుంచే మహిళలు, యువకులు, విద్యార్థులు, పెద్దలు పెద్ద ఎత్తున పాల్గొని డప్పు చప్పుళ్లు, డీజే పాటల, ఊరేగింపుతో గ్రామమంతా సందడి చేశారు. అనంతరం సర్దార్ సర్వాయి పాపన్న చిత్రపటానికి పూలదండలు సమర్పించి ఘనంగా జయంతి వేడుకలు నిర్వహించారు.ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ,సర్దార్ సర్వాయి పాపన్న మహరాజ్ పోరాటం, త్యాగం, పరాక్రమం సమాజానికి శాశ్వత స్ఫూర్తి అని పేర్కొన్నారు. ఆయన కేవలం గౌడ సమాజానికే కాకుండా అన్ని వర్గాల ప్రజలకు ఆత్మగౌరవం, సమానత్వం నేర్పిన మహనీయుడు అని కీర్తించారు. ఆయన కిలాషాపూర్, రఘునాథపురంలో 18 ఆగస్టు 1650 సంవత్సరంలో జన్మించాడు. ఖిలసపూర్ నుంచి గోల్కొండ కోటను జయించి, కరీంనగర్ ఎలగందుల కోట, ధూల్మిట్ట బౌద్ధ విద్యాలయం, నల్లగొండ, వరంగల్ మొదలైన ప్రదేశాలలో బౌద్ధమందిరాలు, ఎల్లమ్మతల్లి దేవాలయాలను నిర్మించిన తొలి బహుజన వేగుచుక్క ఆయన అని గుర్తుచేశారు.ఈ సందర్భంగా బీరోలు సొసైటీ చైర్మన్ జిల్లా కాంగ్రెస్ నాయకుడు రామ



సహాయం నరేష్ రెడ్డిని గ్రామంలో శాశ్వత సర్దార్ సర్వాయి పాపన్న విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని గ్రామ గౌడ సంఘం కోరగా, ఆయన సానుకూలంగా స్పందించారు.ప్రముఖుల సందడిజయంతి వేదికపై గ్రామ పెద్దలు కీసర సంకీర్తన రెడ్డి శుభాకాంక్షలు తెలియజేసి, సమాజం ఐక్యంగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారుఈ కార్యక్రమంలో గౌడ సంఘం చైర్మన్ గంధసి ఉపేందర్, వైస్ చైర్మన్ పుల్లూరి బిక్షం, డైరెక్టర్లు బొల్లెపల్లి పుల్లయ్య, తాళ్ల మల్లయ్య, గంధసిరి సత్యనారాయణ, పంచాయతీ గ్రామ సెక్రటరీ రాజకుమార్, మాజీ సర్పంచ్ భూక్య వీరన్న, వనవాసం నరసింహారెడ్డి తదితరులు పాల్గొని జయంతి శుభాకాంక్షలు తెలిపారు.

# సీజనల్ వ్యాధులు ప్రబలకుండా అధికారులు చర్యలు తీసుకోవాలి...

**- బిఆర్ఎస్ మండల కన్వీనర్ ఆకోజు సునీల్ కుమార్ కో కన్వీనర్ రేపాక పూర్ణచంద్రరావు**

భద్రాచలం ఆగస్టు 18 (నిజం చెపుతాం న్యూస్) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:గత కొన్ని రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల కారణంగా భద్రాచలం పట్టణం మొత్తం వర్షపు నీరు కారణంగా, డ్రైనేజీ వ్యవస్థ పొంగి పొర్లటం ద్వారా, సీజనల్ వ్యాధులు ప్రబలకుండా





అధికారులు చర్యలు చేపట్టాలని.. ప్రతి కాలనీలో జ్వర పీడితులు ఉన్నారనిపట్టణంలోని అన్ని వార్డులలో ప్రజల ఆరోగ్యం దృష్ట్యా హెల్త్ క్యాంపులు నిర్వహించి ప్రజారోగ్యం బాగు చేయాలని, వర్షాల కారణంగా అన్ని వార్డులలో ఎక్కడ చెత్త అక్కడ పేరుకుపోయిందని కాలవులలో వ్యర్థాలు పేరుకుపోయిన కారణంగా మురుగునీరు పోవడం లేదని అన్ని వార్డులలో విస్తృతంగా పారిశుధ్యం పనులు నిర్వహించాలని బిఆర్ఎస్ మండల పార్టీ కన్వీనర్ ఆకోజు సునిల్ కుమార్, కో కన్వీనర్ రేపాక పూర్ణచంద్రరావు ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు,

# అజ్మీర తండాలో ప్రత్యేక వైద్య శిబిరం

**- సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తం చేస్తున్న వైద్యాధికారులు.**

తిరుమలాయపాలెం ఆగస్టు 18 నిజం చెబుతాం న్యూస్,,తిరుమలయపాలెం మండలం అజ్మీర తండా, రాకాసి తండాలలో ముందస్తు చర్యలలో భాగంగా సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలను అప్రమత్తత చేస్తూ ఎప్పటికప్పుడు మెరుగైన సేవలు అందిస్తున్న పల్లె దవాఖాన వైద్యాధికారులు ఏఎన్ఎంలు ఆశా కార్యకర్తలు జిల్లాలో కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో ప్రస్తుతము ఉన్న పరిస్థితుల రీత్యా వర్షాకాలం సీజనల్ వ్యాధుల పట్ల అవగాహన కల్పిస్తూ శుభ్రత పరిశుభ్రత పై అవగాహన కల్పిస్తుంది డెంగ్యూ,మలేరియా, విష జ్వరాల లాంటివి ప్రబలకుండా తండాలలో తిరుగుతూ ప్రజలను అప్రమత్తం చేస్తున్నారు. నిత్యం ప్రజల చెంతనే ఉంటూ వైద్య పరంగా ఇల్లు ఇల్లు తిరుగుతూ ఎక్కడ కూడా దోమలు నిల్వ ఉండకుండా ఉన్న ప్రదేశాలను గుర్తించి వాటిని తొలగిస్తూ ప్రజలకు మెరుగైన సేవలు అందిస్తున్న పల్లెదవన సిబ్బంది గత సంవత్సరాన్ని దృష్టిలో పెట్టుకొని ఈ ఏరియాలో డెంగ్యూ మలేరియా ప్రబలకుండా ముందస్తు చర్యలు చేస్తున్నారు. గ్రామాలలో వీధులు వీరితోపాటు గ్రామపంచాయతీ సెక్రటరీ కూడా ప్రత్యేక శ్రద్ధ పెట్టి గ్రామపంచాయతీలో బ్లీచింగ్, ఫాగింగ్ లాంటి ప్రత్యేకమైన కార్యక్రమాలు చేపిస్తూ ఎలాంటి విష జ్వరాలు





ప్రబలకుండా ముందస్తు చర్యలు చేస్తున్నారు ఎప్పటికప్పుడు ఏ మాత్రం చిన్న జ్వరం ఉన్నా డెంగ్యూ ఫీట్ల ద్వారా పరీక్షలు నిర్వహించి వారికి కావలసిన ఔషధాలు సమకూరుస్తూ గ్రామాలలో సేవలు చేస్తున్నారు. అవసరమైతే తప్ప బయటకు రావద్దని సూచనలు చేస్తున్నారు ఏదైనా చిన్నపాటి ఇబ్బంది కలిగినా కానీ ప్రభుత్వ వైద్య సిబ్బందిని సంప్రదించాలని సూచనలు ఇస్తున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్యదర్శి అబ్దుల్ రహమాన్, హెచ్ ఈ ఓ రామయ్య, ఏఎన్ఎం నాగవేణి, సీత, అనిత, ఎం ఎల్ హెచ్ పి, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

# బహుజన రాజ్యాధికార స్వాప్నికుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్

**- జయంతి ఉత్సవ కార్యక్రమం**

పాలేరు, ఆగస్టు 18 ( నిజం చెపుతాం న్యూస్ )ఖమ్మం జిల్లా పాలేరు నియోజకవర్గం నేలకొండపల్లి మండల కేంద్రంలో నేలకొండపల్లి పీఎస్ఆర్ సెంటర్ నందు మహాజన రాజ్యాధికార స్వాప్నికుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ యొక్క 375వ, జయంతి ని పురస్కరించుకొని, బీసీ, ఎస్సీ, ఎస్టీ, ముస్లిం, మైనార్టీల సంఘాల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమమునకు ముఖ్య అతిథులుగా,మాదాసు వెంకన్న మాదిగ ఎమ్మార్పీఎస్ నేలకొండపల్లి మండల అధ్యక్షులు పాల్గొని వారి ఆధ్వర్యంలో ముందుగా సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ యొక్క చిత్రపటానికి నేలకొండపల్లి మాజీ సర్పంచ్ మామిడి వెంకన్న, మరియు తెలంగాణ ఉద్యమకారుడు కాసాని నాగేశ్వరరావు గౌడ్ పూల మాలలు వేసి నివాళులు అర్పించినారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ,సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ ఆనాడు గ్రామ పెత్తందారులుగా ఉన్న జమీందారులు, జాగీదారులు, దొరలు బహుజన కులాలపై చేస్తున్న అగత్యాలకు, అక్రమాలకు, అన్యాయాలకు వ్యతిరేకంగా బహుజన కులాలను సమీకరించి ఒక సైన్యముగా ఏర్పాటు చేసుకొని వారి చేత సాయుధ పోరాటం నిర్వహించి జనగాం ప్రాంతంలోని ఖిలసపూర్ లో ఒక కోటను నిర్మించుకొని ఆ కోట ద్వారా దాదాపుగా తెలంగాణ ప్రాంతంలో 16 కోటలను నిర్మించి అంతిమముగా గోల్కొండ కోటను పరిపాలించినాడని తెలిపినారు.ఈవిధముగా సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ బహుజనులకు రాజ్యాధికారం తీసుకో వచ్చిన విధానమును చూసి ఓర్చుకోలేని ఆయా ప్రాంతంలోని జమీందారులు జాగిదారులు దొరలు నైజాం నవాబుతో కొమ్మక్కై కుట్రలు చేసి సర్దార్ సర్వాయి పాపన్న



అంతం చేసినారని తెలిపినారు, అట్లాగే త్వరలో నిర్వహించబోతున్న స్థానిక సంస్థ ఎన్నికలలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ సౌకర్యం కల్పించాలని ఆయా పార్టీలను డిమాండ్ చేసినారు. బహుజనల యొక్క సమస్యలకు పరిష్కారం అంతిమంగా రాజ్యాధికారమే అని వారు తెలిపినారు.ఈ కార్యక్రమంలో విహెచ్పిఎస్. మాజీ జిల్లా అధ్యక్షులు కటకోల వెంకటేశ్వర్లు గౌడ్, పగిడికత్తుల ఈదయ్య మాదిగ (ఎమ్మార్పీఎస్), కాంగ్రెస్ నాయకులు కడియాల నరేష్,పల్లపు ఆదినారాయణ, సుదల యేసు,కొండ ఉపేందర్ యాదవ్,బండి రాజుపగిడి కత్తుల నాగరాజు,ప్రసాదు,మాటూరి సుబ్బారావు,పగిడి కత్తుల జస్వంత్, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ఉత్తమ అవార్డు అందుకున్న నెలకొండపల్లి ఎంపీడీవో ఎర్రయ్యను ఘనంగా సన్మానించిన రాజకీయ ప్రముఖులు

పాలేరు, ఆగస్టు 18 ( నిజం చెపుతాం న్యూస్ ) ఖమ్మం జిల్లా పాలేరు నియోజకవర్గం నెలకొండపల్లి మండల కేంద్రంలో ఎంపీడీవో గా పనిచేస్తున్న ఎర్రయ్య కి మన తెలంగాణ రాష్ట్రం ప్రజా పాలనలో కష్టపడి పని చేసే వారికి తప్పకుండా గుర్తింపు ఉంటుందని, మన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మరోసారి రుజువు చేసింది. వారు మండల పరిధిలో ఉన్న గ్రామాలలో ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి పనులను నిష్పక్షపాతంగా ప్రతి ఒక్కరికి లబ్ధిని చేకూర్చే విధంగా అధ్యయనం చేసి అర్హులైన అందరికీ ప్రభుత్వం అందిస్తున్న అభివృద్ధి పథకాలను అందించే విధానంలో ఎంతో నైపుణ్యంతో ఆలోచించి మండల పరిధిలో ఏ రాజకీయ నాయకులకు కూడా తలవంచకుండా గ్రామస్థాయి నుండి మండల స్థాయి వరకు ప్రభుత్వం అందిస్తున్న ప్రతి పథకాన్ని ప్రజలకు అందించేలా కృషి చేసి నిరంతరము మండల అభివృద్ధి కార్యక్రమంలో నిమగ్నం అవుతూ ప్రభుత్వం తనకు అప్పజెప్పిన పనిని సంపూర్తిగా ఆచరణలో పెట్టి ఉత్తమ సేవలు అందిస్తున్న కార్యక్రమంలో భాగంగా మన భారత దేశ 79 వ స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా మన ప్రభుత్వం వారు ఉత్తమ అవార్డు గ్రహీతను ఎంపిక చేసి మన ఖమ్మం జిల్లా కలెక్టర్ చేతులు మీదుగా ఉత్తమ ఎంపిడిఓగా అవార్డ్ అందుకున్న మన నేలకొండపల్లి మండల ఎంపిడిఓ యర్రయ్యా ని అభినందిస్తూ మోటాపురం గ్రామ శాఖ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బెల్లం శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా ముతాపురం కాంగ్రెస్ పార్టీ నాయకులు, వివిధ హొదాలలో ఉన్న మాజీ ప్రజా ప్రతినిధులు, పెద్దలు మాట్లాడుతూ, నేలకొండపల్లి మండలం ఎంపీడీవో గా పనిచేస్తూ, ప్రభుత్వ వారిచే ఉత్తమ అవార్డు అందుకున్న ఎర్రయ్యని ప్రత్యేకంగా అభినందిస్తూ వారు ఇంకా భవిష్యత్తులో ఉన్నతమైన పదవులు, ఇంకా ఎన్నో అవార్డులు అందుకోవాలని, ఇలాంటి వారి సేవలను ప్రజలు ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని, వారికి, వారి కుటుంబానికి భగవంతుని యొక్క ఆశీస్సులు, దీవెనలు ఎల్లప్పుడూ ఉంటాయని వారు అన్నారు.ఈ కార్యక్రమంలో మోటాపురం గ్రామ శాఖ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బెల్లం శ్రీనివాసరావు, మండల కాంగ్రెస్ నాయకులు రావెళ్ళ కృష్ణారావు, లిఫ్ట్ ఛైర్మన్ చావా కృష్ణమూర్తి, కాంగ్రెస్ నాయకులు బెల్లం కృష్ణమూర్తి, భాగం ప్రభాకరరావు, భాగం హనుమంతరావు, గూగులోత్ చంటి భూక్యా లక్ష్మణ్, టీడీపీ భాగం మురళీ, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# తాలిపేరుకు చేరిన...వరదనీరు

**- 17.707.క్యూసెక్కుల.. నీరు విడుదల**

చర్ల ఆగస్టు 18( నిజం చెపుతాం) బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడన ధ్రుని కారణంగా గత మూడు రోజుల నుండి కురుస్తున్న వర్షాలకు చతీష్ గడ్ లోని చింత వాగు. రోటింతవాగు. చీకటి వాగు ల నుండి వచ్చే వరద



నీరు పెద్ద నీరుకు పెదమెడిసిలే రు మధ్యతరహా ప్రాజెక్టుకు భారీగా వరద నీరు చేరుకుంది. దీంతో ప్రాజెక్ట్ అధికారులు అప్రమత్తమై ప్రాజెక్టు ఎడుగేట్లు మూడు ఫీట్లు. ఎత్తి 17.7 07 క్యూసెక్కుల నీరు దిగువ ప్రాంతానికి విడుదల చేసినట్లు జేఈ సంపత్ బాబు తెలిపారు. ప్రాజెక్టుకు ఎగువ ప్రాంత నుండి ఇంకా వరద నీరు చేరుకునే అవకాశం ఉందని తెలిపారు దీంతో తేగడ లో లెవెల్ వంతెన మునిగి పోయింది.